ముఖ్యమంత్రికి జ్ఞాపికను అందజేస్తున్న నేవీ అధికారులు

PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 154 | విజయవాడ, ఆదివారం 5 జనవరి 2025 | 8 + 8 పేజీలు + స్నేహ వెల : 7.00

Vol No | Vijayawada, Sunday 5 January 2025 | Rs

ప్రమాదంలో చిక్కుకున్న వారిని కాపాడటం ఇలా...

నేవీ విన్యాసాలు.. అదరహో..

- విశాఖ తీరం.. జన సంద్రం ● 'ఆపరేషనల్ డెమో-2025' సందడి
- హాజరైన సిఎం చంద్రబాబు, హైకోర్టు చీఫ్ జస్టిస్ ఠాగూర్

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖ ఆర్‌కె బీచ్‌లో శనివారం సాయంత్రం భారత నావికాదళం ప్రదర్శించిన విన్యాసాలు చూపరులను అబ్బురపరిచాయి. ఏటా నేవీ డే డిసెంబర్ నాలుగు సందర్భంగా జరిగే నౌకాదళ విన్యాసాలు 2024లో ఒడిశాలో జరగ్గా వాటికి కొనసాగింపుగా 'ఆపరేషనల్ డెమో-2025' పేరిట శనివారం చేపట్టిన విన్యాసాలు అదరహో అనిపించాయి. తూర్పు నౌకాదళ శక్తి సామర్థ్యాలకు నిలువుటద్దంగా ఈ విన్యాసాలు నిలుస్తూ వీక్షకులందరినీ ఆద్యంతం అలరించాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హైకోర్టు చీఫ్ జస్టిస్ ఠాగూర్ ఈ వేడుకలను తిలకించారు. తూర్పు నౌకాదళానికి చెందిన యుద్ధ నౌకలు, హెలికాప్టర్లు, సీ హారియర్స్, సబ్ మెరైన్‌లు తీరంలో సందడి చేశాయి. మొత్తంగా యుద్ధ సన్నద్ధతలను ఈ విన్యాసాలు చాటి చెప్పాయి. సముద్రంలో చిక్కుకున్న దేశ రక్షణ దళాలను రక్షించే మెరైన్ కమాండోల సాహసాలు ఒళ్లు గగుర్పాటుకు గురి చేశాయి. శత్రు మూకలపై నావికుల మెరుపు దాడులు, ఎగురుతున్న హెలికాప్టర్ల నుంచి తాడు ద్వారా సముద్ర ఉపరితలంపైకి దిగుతూ బోట్లపై ఉండే నావికులను రక్షించడం వంటి ప్రదర్శనలు ఆద్యంతం చూపరులను ఆశ్చర్యచకితుల్ని చేశాయి. మెరైన్ కమాండర్లు బహుముఖంగా సముద్రం, భూమి పైనుంచి విన్యాసాలను ప్రదర్శించడంతో అక్కడకు హాజరైన జనం ఊపిరి బిగబట్టి తిలకించారు. విన్యాసాల చివర్లో లేజర్, డ్రోన్ షోలు అలరించాయి. సముద్రంపై టెర్రరిజాన్ని నివారించే చర్యల్లో భాగంగా సీకింగ్ 42 యుద్ధ విమానాల్లో మెరైన్ కమాండోలు చేసిన సాహసోపేతమైన ప్రదర్శనకు చప్పట్ల వర్షం కురిసింది. ధైర్యం, నైపుణ్యాలతో మెరైన్ కమాండోలు ఓడల నుంచి హెలికాప్టర్లకు మారడం, సముద్ర జలాల్లోకి వస్తూ శత్రు మూకలను ఎదుర్కోవడం వంటి కార్యకలాపాలు ఉబ్బురపర్చాయి సూర్యాస్తమయం అవుతున్న సమయంలో సాయంత్రం విశాఖ తీరంలో సుమారు పది నౌకలు విద్యుత్ కాంతులతో చూపరులందరినీ అలరిస్తూ విన్యాసాలకు ముగింపు పలికాయి. నేవీ విన్యాసాలకు చంద్రబాబు సతీమణి భువనేశ్వరి, మనవడు దేవాన్ష్ హాజరయ్యారు.

ఐక్య పోరుకు సిద్ధం కండి

- కిసాన్ మహా పంచాయత్ పిలుపు
- దల్లేవాల్ ప్రాణాలు కాపాడేందుకు ప్రధాని జోక్యం చేసుకోవాలి : ఎస్‌కెఎం

తోహానాలో జరిగిన మహా పంచాయత్‌లో ప్రసంగిస్తున్న ఎఐకెఎస్ నాయకులు పి.కృష్ణప్రసాద్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల, రైతు వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటానికి సిద్ధం కావాలని కిసాన్ మహా పంచాయత్ పిలుపునిచ్చింది. దేశంలో రైతులు పండించే అన్ని పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) చట్టపరమైన హామీ కోసం రైతులు చాలా కాలంగా ఆందోళన చేస్తున్నప్పటికీ దున్నపోతు మీద వర్షం కురిసినట్లుగా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తున్నది. ప్రజాస్వామ్యాన్ని గౌరవించి, అన్ని రైతు సంఘాలతో మోడీ ప్రభుత్వం చర్చలు జరపాలని ఎస్‌కెఎం నేతలు డిమాండ్ చేశారు. 40 రోజులుగా నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ ప్రాణాలను కాపాడేందుకు ప్రధాని నరేంద్ర మోడీ తక్షణమే జోక్యం చేసుకోవాలని వారు కోరారు. కొన్ని రోజులుగా పోరాడుతున్న రైతులు శనివారం తోహానా (హర్యానా), ఖనౌరి (పంజాబ్)లో భారీ కిసాన్ మహా పంచాయత్‌లు నిర్వహించారు. శంభు, ఖనౌరి సరిహద్దుల్లో రైతుల ఆందోళనకు మహా పంచాయత్ సంఘీభావం తెలిపింది. ఉష్ణోగ్రతలు తీవ్రంగా పడిపోవడంతోపాటు ప్రతికూల వాతావరణం, దట్టమైన పొగమంచు ఉన్నప్పటికీ

మిగతా 7లో

నిర్వాసితులకు పాతప్యాకేజి

పోలవరం పరిహారం పై సిపిఎం తీవ్ర అభ్యంతరం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పోలవరం ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కింద ఎప్పుడో నిర్ణయించిన పాత రేట్లను కొన్ని ప్రాంతాల్లో నిర్వాసితులకు ప్రభుత్వం ఇస్తోంది. నిర్వాసితుల అభిప్రాయం తీసుకోకుండా, వారి ఇష్టాయిష్టాలతో నిమిత్తం లేకుండా బ్యాంకుల్లో ఆ మొత్తాన్ని జమచేస్తోంది. ప్రభుత్వ చర్య పట్ల సిపిఎం రాష్ట్ర కమిటీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ' బ్యాంకు ఖాతాల్లో పాత రేట్లను జమ చేసి ప్రభుత్వం చేతులు దులుపుకుంటోంది'అని వ్యాఖ్యానించింది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. 2015లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం రూ.6.86లక్షలుగా ప్యాకేజిని ప్రకటించిందని ఆయన తెలిపారు. 2022లో సిపిఎం , ప్రజల ఆందోళనతో జగన్ ప్రభుత్వం ప్యాకేజీని రూ.10లక్షలకు పెంచిందన్నారు. కానీ గత, ప్రస్తుత ప్రభుత్వాలు పెంచిన దాన్ని అమలు చేయకుండా అన్యాయం చేశాయని పేర్కొన్నారు. అలాగే 41.75 మీటర్ల వద్ద అశాస్త్రీయంగా నిర్ణయించిన కాంటూరు లెక్కల ప్రకారం కొద్ది గ్రామాలకే పరిహారం ఇవ్వడాన్ని కూడా సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. 2021-22 వరదల ప్రాతిపదికగా కాంటూరు లెక్కలను తాజాగా లెక్కలు వేసి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి 2013 భూసేకరణ చట్టం, ఆదివాసీ హక్కులచట్టాల ప్రకారం , పెరిగిన ధరలకు అనుగుణంగా పరిహారం చెల్లించడంతో పాటు పునరావాసం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆ తర్వాతే డ్యామ్ పనులు చేపట్టాలని, ఆ లోగా ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగించాలని సిపిఎం కోరతున్నట్లు ఆయన తెలిపారు.

సొంత గనులపై మోడీ స్పష్టతనివ్వాలి : సిపిఎం 3

తెలంగాణపై పోలవరం ప్రభావమెంత?

- ఐఐటి బృందంతో అధ్యయనం
- నీటిపారుదల శాఖకు సిఎం రేవంత్ ఆదేశం
- గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్రానికి లేఖ రాయాలని సూచన

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో తెలంగాణపై పడే ప్రభావాన్ని ఐఐటి హైదరాబాద్ బృందంతో అధ్యయనం చేయించాలని రాష్ట్ర తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు నెల రోజుల్లో ఇందుకు సంబంధించిన సమగ్ర నివేదికను తనకు అందజేయాలని సూచించారు. శనివారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన తెలంగాణ నీటిపారుదల శాఖ ఉన్నతాధికారుల సమావేశం జరిగింది. దీనికి నీటి పారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ నీటి పారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్‌దాస్ హాజరయ్యారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఐఐటి హైదరాబాద్ బృందానికి సమన్వయం కోసం ప్రత్యేక అధికారిని నియమించాలని సూచించారు. పోలవరం నిర్మాణంతో భద్రాచలం దేవాలయానికి ఏర్పడే ముప్పుపై కూడా సమగ్ర అధ్యయనం చేయాలని ఆదేశించారు. 2022లో 27 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చినప్పుడు భద్రాచలం ముంపునకు గురైనట్లు ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తగా చేపట్టిన గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు అంశాన్నీ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చిన అధికారులు, ఈ ప్రాజెక్ట్‌పై ఇటీవల ఎపి ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిందని గుర్తు చేశారు. వరద జలాల ఆధారంగా నిర్మిస్తున్న ఆ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులూ లేవని వివరించారు. ఎపి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి తెలంగాణ అభ్యంతరాలను తెలియజేయాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం అవసరమైతే గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (జిఆర్‌ఎంబి)తోపాటు కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖకు లేఖలు రాయాలని ఆదేశించారు.

ఇఏపిసెట్ ఫార్మసీ సీట్ల భర్తీకి అనుమతి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఇఏపిసెట్ (బైపిసి) ఫార్మసీ కళాశాలల్లో మిగిలిన 2024-25 విద్యాసంవత్సరానికి ఎన్‌ఆర్‌ఐ, స్పాట్, మేనేజ్‌మెంట్ సీట్ల విభాగంలో భర్తీ చేసుకునేందుకు ఎపి ఉన్నత విద్యామండలి షెడ్యూల్ విడుదల చేసింది. ఈ మేరకు మండలి కార్యదర్శి టివి కృష్ణమూర్తి శనివారం ఒక ప్రకటన చేశారు. ఈ నెల 9 వరకు ఎన్‌ఆర్‌ఐ కోటా సీట్లను భర్తీ చేసుకోవచ్చునని, స్పాట్ కోటాలో ఈ నెల 9 నుంచి 19వ తేదీ వరకు భర్తీ చేసుకోవచ్చునని పేర్కొన్నారు. మేనేజ్‌మెంట్ (కేటగిరి-బి) సీట్లను ఈ నెల 9 నుంచి 19వ తేదీ వరకు భర్తీ చేసుకునే అవకాశం కల్పించారు. మరిన్ని వివరాల కోసం విద్యార్థులు, వారి తల్లిదండ్రులు వెబ్‌సైట్‌ను సందర్శించాలని వెల్లడించారు.

నేల విడిచి సాము

- ఆర్థికం @ 2047 2

విద్యా వ్యవస్థ అభివృద్ధికి సంస్కరణలు

- కెజి నుంచి పిజి వరకు పాఠ్యప్రణాళిక పునరుద్ధరణ
- డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభోత్సవంలో మంత్రి నారా లోకేశ్

డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభోత్సవం అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న మంత్రి లోకేష్

ప్రజాశక్తి- విజయవాడ

రాష్ట్రంలో విద్యా వ్యవస్థ అభివృద్ధికి సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరముందని, విద్యా విభాగంలో ఇబ్బందులకు అధిగమించేందుకు మార్పులు తప్పనిసరని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఇంటర్ మీడియట్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని విజయవాడ రూరల్ మండలంలోని పాయకాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఆయన ప్రారంభించారు. విద్యార్థుల కలిసి భోజనం చేశారు. లోకేష్ మాట్లాడుతూ రాజకీయాలను ప్రభుత్వ విద్యకు దూరంగా పెట్టాలని నిర్ణయించి అమలు చేస్తున్నట్లు తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వ కార్యక్రమం జరిగినా విద్యార్థులను తీసుకెళ్లేవారని, ఇప్పుడు ఇలాంటి పరిస్థితికి ముగింపు పలికామన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో జాబ్ మేళాలు మినహా ఎలాంటి కార్యక్రమాలూ నిర్వహించకూడదని నిర్ణయించుకున్నామని తెలిపారు ఉపాధ్యాయులపై యాప్‌ల భారాన్ని తగ్గించాలని నిర్ణయించామన్నారు. కెజి నుంచి పిజి వరకు కరిక్యులం మార్పు కార్యక్రమాన్ని ప్రారంభించామని వివరించారు. చట్టాలు ఎన్ని ఉన్నప్పటికీ సమాజంలో మహిళలను గౌరవించే పరిస్థితి ఉన్నప్పుడే వారికి రక్షణ ఉంటుందన్నారు. జీవితంలో ఇంటర్మీడియెట్ దశ చాలా ముఖ్యమైందని, సప్లిమెంటేషన్, మెటీరియల్, క్వశ్చన్ బ్యాంకు అందజేసి ఏ ఒక్క విద్యార్థీ ఫెయిల్ కాకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేశామని, వచ్చే ఏడాది నుంచి బలమైన గైడ్స్, టీచర్ ట్రైనింగ్ మెటీరియల్ తదితరాలను అందిస్తామన్నారు. కెజి నుంచి పిజి వరకు ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ విద్యా వ్యవస్థ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున పెట్టుబడులను తీసుకొచ్చి 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం వచ్చాక 'డ్రగ్స్ వద్దు బ్రో' అంటూ ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించామని, ప్రత్యేక ఈగల్ టాస్క్‌ఫోర్స్ పెట్టామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టిఆర్ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్, విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, ఇంటర్మీడియట్ విద్య డైరెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ ముస్తాబు

- నేటి నుంచి యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభ
- ప్రారంభించనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- 4 రోజుల పాటు నిర్వహణ

యుటిఎఫ్ జెండాలను సిద్ధం చేస్తున్న కార్యకర్తలు, ఇన్‌సెట్‌లో ముస్తాబవుతున్న సభా ప్రాంగణం

ప్రజాశక్తి- కాకినాడ ప్రతినిధి

యుటిఎఫ్ 17వ రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక మహాసభ (స్వర్ణోత్సవ మహాసభ) ఆదివారం నుంచి కాకినాడలో నాలుగు రోజులపాటు జరగనుంది. పిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో జరగనున్న ఈ మహాసభను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించనున్నారు. పౌర విమానయాన శాఖ కేంద్ర మంత్రి కె.రామ్మోహన్ నాయుడు విశిష్ట అతిథిగా హాజరు కానున్నారు. యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగే సభలో ముఖ్యఅతిథులుగా డిప్యూటీ సిఎం కె.పవన్ కల్యాణ్, మంత్రులు నిమ్మల రామానాయుడు, కందుల దుర్గేష్, వాసంశెట్టి సుభాష్, కాకినాడ ఎంపి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎంఎల్‌ఎలు వనమాడి వెంకటేశ్వరరావు, పంతం నానాజీ హాజరు కానున్నారు. శాసనమండలిలో పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ కెఎస్.లక్ష్మణరావు, ఎంఎల్‌సిలు ఐ.వెంకటేశ్వరరావు, బి.గోపి మూర్తి, మాజీ ఎంఎల్‌సి కెవివి.సత్యనారాయణరాజు, ఎపి జెఎసి చైర్మన్ కెవి.శివారెడ్డి, యుటిఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.జంగయ్య, సిహెచ్.రవి, ఎపిటిఎఫ్ (1938) రాష్ట్ర అధ్యక్షులు జి.హృదయరాజు, ఎపిటిఎఫ్ (257) రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్.మంజుల, ఎస్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘునాథ రెడ్డి తదితరులు ప్రసంగిస్తారు.

వివిధ సదస్సులు

తొలి రోజు మధ్యాహ్నం యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్‌ఎస్. ప్రసాద్ అధ్యక్షతన జరగనున్న 'ప్రజా చైతన్య సదస్సు'ను ప్రముఖ రాజకీయ విశ్లేషకులు కె.నాగేశ్వర్ ప్రారంభిస్తారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిల ప్రసంగిస్తారు. సాయంత్రం ఉద్యమ సదస్సు జరగనుంది. రెండో రోజు ఉదయం 'సాహిత్య సదస్సు'ను ప్రముఖ సాహితీ విశ్లేషకులు తెలకపల్లి రవి ప్రారంభిస్తారు. మధ్యాహ్నం

మిగతా 7లో

ఎస్‌బిఐ నుంచి రెండు కొత్త డిపాజిట్ పథకాలు

న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద విత్త సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) కొత్త రెండు డిపాజిట్ పథకాలను ఆవిష్కరించింది. బ్యాంకింగ్ వ్యవస్థలో తగ్గుతున్న డిపాజిట్లకు ఊపునిచ్చేందుకు వీటిని అందుబాటులోకి తెచ్చినట్లు అధికారులు తెలిపారు. హర్ ఘర్ లాఖ్‌పతి, ఎస్‌బిఐ ప్యాట్రన్స్ పేరుతో కొత్త డిపాజిట్ పథకాలను ఆవిష్కరించామని ఎస్‌బిఐ ఛైర్మన్ సిఎస్ శెట్టి తెలిపారు. బ్యాంక్ ఖాతాదారులు పొదుపు చేసిన డబ్బులు వృద్ధి చెందడంతో పాటు, ఆర్థికంగా వారికి వెసులుబాటు ఉండేలా ఈ పథకాలను రూపొందించామన్నారు. హర్ ఘర్ లఖ్‌పతి రికరింగ్ ప్లాన్‌లో రూ.1లక్షతో పాటు తదుపరి లక్ష హెచ్చింపుల్లో చేసే ప్రీకాలిక్యులేటెడ్ రికరింగ్ డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. రికరింగ్ డిపాజిట్లకు కనీస కాలావధి 12 నెలలు కాగా, గరిష్ఠ వ్యవధి 120 నెలలుగా ఎస్‌బిఐ నిర్ణయించింది. ఎస్‌బిఐ ప్యాట్రన్స్ ప్రత్యేక టర్మ్ డిపాజిట్ పథకం. వయో వృద్ధులకు ఉపయోగ పడేలా ఈ పథకాన్ని రూపొందించారు. వీటిపై కనీస వడ్డీ రేటు 6.5 శాతంగా ఉంది.

బాణాసంచా ఫ్యాక్టరీలో పేలుడు

- ఆరుగురు మృతి, పలువురికి గాయాలు

చెన్నై : తమిళనాడులోని విరుధ్‌నగర్‌లో బాణా సంచా తయారీ ఫ్యాక్టరీలో శనివారం ఉదయం పేలుడు సంభవించడంతో ఆరు గురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. పలువురు గాయపడ్డారు. రసాయనాలు కలుపుతుండగా పేలుడు సంభవించినట్లు అనుమానిస్తున్నారు. దీనికి విద్యుత్ షార్ట్ సర్క్యూటే కారణమన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ పేలుడు ధాటికి నాలుగు గదులు నేలమట్టమయ్యాయి. సమాచారమందగానే అగ్నిమాపక సిబ్బంది, సహాయక కార్యకర్తలు రంగంలోకి దిగారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా వుండడంతో మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం వుందని పోలీసులు తెలిపారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఈ ఘటన పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధితుల కుటుంబాలకు రూ.4 లక్షలు చొప్పున నష్టపరిహారం ప్రకటించారు. ఈ ప్రమాదానికి బాధ్యులైన బాలాజీ, శశిపాలన్, మేనేజర్ దాస్, ప్రకాష్‌లపై పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. రసాయన పదార్థాలను కలపడం వల్లే ప్రమాదం జరిగిందని, విచారణ అనంతరం పూర్తి సమాచారం వెల్లడిస్తామని విరుద్‌నగర్ జిల్లా కలెక్టర్ జయశీలన్ తెలిపారు.

గతేడాది విరుధ్‌నగర్‌లో బాణాసంచా ఫ్యాక్టరీలో 17 ప్రమాదాలు చోటుచేసుకోగా మొత్తంగా 54మంది మరణించారు. ఈ ప్రాంతంలో బాణాసంచా ఫ్యాక్టరీలు చాలా ఎక్కువ. విరుధ్‌నగర్ అంతటా 1150 ఫ్యాక్టరీలు వున్నాయి. వీటిలో దాదాపు నాలుగు లక్షల మంది కార్మికులు పనిచేస్తున్నారు. దేశంలో మొత్తం బాణాసంచా ఉత్పత్తిలో 70శాతం శివకాశిలోనే జరుగుతోంది.

మతోన్మాదం పట్ల అప్రమత్తంగా ఉండాలి

సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా మహాసభలో వై.వెంకటేశ్వరరావు పిలుపు

ప్రజాశక్తి- తిరువూరు (ఎన్‌టిఆర్ జిల్లా)

రాష్ట్రంలో అత్యంత వేగంగా మతోన్మాదం విస్తరిస్తోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు హెచ్చరించారు. దీంతో, లౌకికవాదానికి తీవ్ర ప్రమాదం రాబోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా 25వ మహాసభలో భాగంగా శనివారం సీతారాం ఏచూరి నగర్ (సంకా నరసింహారావు ఫంక్షన్ హాలు)లో ప్రతినిధుల సభ ప్రారంభమైంది. ఈ సభలో వై.వెంకటేశ్వరరావు ప్రారంభోపన్యాసం చేశారు. రాష్ట్రంలో పెరుగుతున్న మతోన్మాద ప్రమాదంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. 'ఇంట్లోనే కులం... గడపదాటితే హిందువులం' అంటూ ప్రజల మధ్య చీలికలకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నినాదం సమాజంలో కులవివక్ష ఇంకా సాగేందుకు అవకాశం ఇవ్వడమే అవుతుందన్నారు. రకరకాల పేర్లతో మత విద్వేషాలు రగిలించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో లౌకికవాదులు ప్రజాతంత్రవాదులు, ప్రధానంగా కమ్యూనిస్టులు ప్రజాపక్షంగా ఐక్య పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం మరింత వేగంగా ప్రైవేటీకరణ విధానాలను అవలంభిస్తోందన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని, ప్రజలపై భారాలు పెరిగిపోతున్నాయని తెలిపారు. వికసిత్ భారత్ పేరుతో మోడీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక చట్టాలను తీసుకొస్తూ నిర్భంధాలను మరింత మరింత తీవ్రతరం చేస్తోందన్నారు.

ఎన్‌టిఆర్ జిల్లా మహాసభలో మాట్లాడుతున్న వై.వెంకటేశ్వరరావు

సామాజిక న్యాయం నానాటికీ కరువుతోందని తెలిపారు. హిందుత్వ అజెండా అమలే లక్ష్యంగా కేంద్రం పాలన సాగుతోందని వివరించారు. సిపిఎం కృష్ణా జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు సౌహార్ద సందేశం ఇచ్చారు. ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ కార్యదర్శి నివేదిక ప్రవేశ పెట్టారు. అనంతరం ప్రనిధులు ఈ నివేదికపై చర్చలు జరిపారు. ముందుగా సిపిఎం సీనియర్ నాయకులు జి.వెంకటరత్నం అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అమరవీరుల స్తూపం వద్ద పార్టీ నేతలు, కార్యకర్తలు నివాళు లర్పించారు. ఏచూరి చిత్రపటానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. సిపిఎం సీనియర్ నాయకులు, ఆహ్వాన కమిటీ అధ్యక్షులు ఎస్ నాగేశ్వర్‌రెడ్డి స్వాగతోపన్యాసం చేశారు. తిరువూరు విశిష్టతను వివరించారు. సభలో సంతాప తీర్మానాన్ని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్‌సిహెచ్.శ్రీనివాస్ ప్రవేశపెట్టారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పి.మురళీకృష్ణ, సీనియర్ నాయకులు బిఆర్.తులసీరావు తదితరులు హాజరయ్యారు.

చంద్రగిరి జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో

ఫుడ్ పాయిజన్

- **27 మంది అస్వస్థత**

ప్రజాశక్తి - చంద్రగిరి (తిరుపతి)

తిరుపతి జిల్లా చంద్రగిరి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం ఫుడ్‌పాయిజన్ కావడంతో పలు విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. స్థానికుల సమాచారం మేరకు.. చంద్రగిరి జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని వండకుండా, పక్కనే ఉన్న ప్రభుత్వ బాలికల పాఠశాలలో వంట చేశారు. అయితే పాఠశాల విద్యార్థులకు అన్నం చాలకపోవడంతో హడావిడిగా మరలా వంట చేశారు. దీంతో ఉడికీ ఉడకని అన్నం తిన్న 27 విద్యార్థినులకు విరోచనాలయ్యాయి. వెంటనే వీరిని చంద్రగిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఫుడ్ పాయిజన్‌కు కారణమైన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు అక్బర్, ఉపాధ్యక్షులు తేజ, ప్రధాన కార్యదర్శి భగత్‌రవి డిమాండ్ చేశారు. ఈ విషయమై ఎమ్మెల్యే పులివర్తి నాని స్పందిస్తూ.. ఉడికీ ఉడకని అన్నం తినడం వల్ల 27 మంది విద్యార్థులు అజీర్ణానికి గురయ్యారన్నారు. భవిష్యత్‌లో ఇలా జరగకుండా అధికారులే బాధ్యత వహించాలన్నారు.

చంద్రగిరి ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులు

మంత్రి సవిత ఆరా

విద్యార్థినుల అస్వస్థతపై మంత్రి సవిత ఆరా తీశారు. విద్యార్ధునులకు మెరుగైన వైద్యమందించాలని తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్‌ను ఆదేశించారు. ఈ వసతి గృహంలో 27 మంది విద్యార్థినులు వాంతులతో అస్వస్థతకు గురైనట్లు శనివారం విడుదల చేసిన ప్రటకనలో ఆమె పేర్కొన్నారు. వీరిలో 18 మంది బిసి విద్యార్థినులున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థినుల ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. అస్వస్థతకు గురైన విద్యార్థినులను వైద్యుల పర్యవేక్షణలోనే ఉంచాలని అధికారులకు మంత్రి సూచించారు.

ఐఎఎస్, ఐపిఎస్‌లకు ప్రమోషన్లు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా ఇద్దరు సీనియర్ ఐఎఎస్, మరో ఇద్దరు ఐపిఎస్ అధికారులకు ప్రభుత్వం ప్రమోషన్లు కల్పించింది. ఈ మేరకు శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. సిసిఎల్ఎ కమిషనరుగా ఉన్న జయలక్ష్మిని అదే పదవిలో కొనసాగిస్తూ సూపర్ టైమ్ స్కేల్ ఇస్తూ ప్రమోషన్ కల్పించింది. ప్రిన్సిపల్ సెక్రటరీ వాణీ ప్రసాద్‌ను అదే పదవిలో కొనసాగిస్తూ సూపర్ టైమ్ స్కేల్ కల్పిస్తూ ప్రభుత్వం ప్రమోషన్ కల్పించింది. హోంశాఖ సెక్రటరీగా కొనసాగుతున్న కుమార్ విశ్వజిత్, సిఐడి చీఫ్‌గా కొనసాగుతున్న రవిశంకర్ అయ్యన్నార్‌కు సూపర్ టైమ్ స్కేల్ ర్యాంకు ఇస్తూ డిజిపిలుగా పదోన్నతి కల్పించారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.
అభిప్రాయాలు పంపదలిస్తే..

**స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501**కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

వేతన బకాయిలపై ఉక్కు కార్మికుల ధర్నాలు

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

విశాఖ ఉక్కు కార్మికులకు తక్షణమే వేతన బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన స్టీల్‌ప్లాంట్‌లోని అన్ని హెచ్‌ఒడి కార్యాలయాల ఎదుట శనివారం ధర్నాలు నిర్వహించారు. అనంతరం విభాగాధిపతులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పోరాట కమిటీ నాయకులు మాట్లాడుతూ.. స్టీల్ యాజమాన్యం వద్ద కార్మికులకు చెల్లించాల్సిన వేతనాలకు సరిపడా ధనం ఉన్నప్పటికీ ప్రభుత్వ ఆదేశాలతో కార్మికులకు చెల్లించాల్సిన జీతాలు ఇవ్వకుండా కక్షపూరితంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్‌ను తన తాబేదారులకు కట్టబెట్టడం కోసమే ఇటువంటి చర్యలకు దిగిందని విమర్శించారు. పూర్తిస్థాయి ఉత్పత్తి చేయడం కోసం అహర్నిశలూ శ్రమిస్తున్న కార్మిక వర్గాన్ని కించపరిచే విధంగా యాజమాన్యం వ్యవహరిస్తోందని తెలిపారు. ప్రభుత్వం ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించకుండా అనేక అడ్డంకులను సృష్టిస్తోందన్నారు. ఉక్కు రక్షణకు ఆదివారం అన్ని నిర్వాసిత గ్రామాల్లోనూ, ఉక్కు నగరంలోనూ పాదయాత్రలు నిర్వహించి ప్రజా చైతన్యంతో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఈ నెల 6న చలో కలెక్టరేట్ నిర్వహించనున్నామని, 7న స్టీల్ ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయాలన్న ప్రధాన డిమాండ్‌తో 36 గంటల దీక్ష చేపట్టనున్నామని తెలిపారు. వీటిని జయప్రదం చేయాలని కోరారు. ఆయా చోట్ల జరిగిన ధర్నాల్లో పోరాట కమిటీ నాయకులు జె.అయోధ్యరామ్, కెఎస్ఎన్.రావు, రమణమూర్తి, టివికె.రాజు, వి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నేల విడిచి సాము

- **ఆర్థికం @ 2047**

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా ప్రకటించిన స్వర్ణాంధ్ర విజన్ 2047లో పేర్కొన్న వివిధ ఆర్థిక అంచనాలపై అధికారుల్లో విస్మయం వ్యక్తమౌతోంది. ప్రస్తుతం ఉద్యోగులకు జీతాలు ఇవ్వడమే కష్టంగా ఉంటే భారీ అంచనాలతో రాష్ట్ర ప్రభుత్వం నేల విడిచి సాముచేస్తోందన్న అభిప్రాయం వీరిలో వ్యక్తమవుతోంది. 14.39 లక్షల కోట్ల రూపాయలుగా ఉన్న జిఎస్‌డిపి 2047 నాటికి ఏకంగా 2.05 కోట్ల కోట్లకు చేరుతుందని ఈ పత్రంలో పేర్కొన్నారు. 2027 నాటికి 42 లక్షల కోట్లకు, ఆ తరువాత 20 ఏళ్లలో ఏకంగా రెండు కోట్ల కోట్ల రూపాయలకు చేరుతుందని వ్యూహ పత్రంలో పేర్కొనడం అతిశయోక్తి అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. తలసరి ఆదాయంపైనా అధికారులు ఇదే రకమైన అంచనాలు రూపొందించారు. ప్రస్తుతం తలసరి ఆదాయం 2.19 లక్షల రూపాయలుగా చెబుతున్నారు. ఈ అంచనాపైనే విమర్శలు వుఆన్నయి. 2047 నాటికి ఈ మొత్తం 36 లక్షలకు చేరుకుంటుందని అంచనా వేశారు. జిఎస్‌డిపిగానీ, తలసరిని కానీ లెక్కించడంలో అనుసరించిన విధానాలు అశాస్త్రీయంగా ఉన్నాయన్న అభిప్రాయాన్ని పలువరు అధికారులు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడున్న అంకెలకు ఏటా 15 శాతాన్ని గణించి 2047 లెక్కలు తయారుచేసారన్న భావన కూడా ఉంది. వచ్చే ఏడాది ఎలా ఉంటుందో కూడా చెప్పలేని పరిస్థితి ప్రస్తుతం నెలకొందని, ఈ నేపథ్యంలో సుదీర్ఘకాలన్నికి లెక్కలు వేయడం సరికాదని వీరంటున్నారు.

2047కు సర్కారు అంచనాలు ఇలా...

ప్రస్తుత జిఎస్‌డిపి	**రూ. 14.39 లక్షల కోట్లు**
2029 నాటికి	రూ. 29.29 లక్షల కోట్లు
2047 నాటికి	రూ. 2.05 కోట్ల కోట్లు
ప్రస్తుత తలసరి	రూ. 2.19 లక్షలు
2047కి తలసరి	రూ. 36 లక్షలు

బకాయిలు చెల్లించకుంటే వైద్య సేవలు నిలిపివేస్తాం

- **ఎపి స్పెషాలిటీ హాస్పిటల్ అసోసియేషన్ హెచ్చరిక**

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ (విజయవాడ)

బకాయిలు చెల్లించకుంటే ఎన్‌టిఆర్ వైద్య సేవకు సంబంధించి ఇన్ పేషెంట్ సేవలు నిలిపివేస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి ఎపి స్పెషాలిటీ హాస్పిటల్ అసోసియేషన్ ప్రతినిధులు హెచ్చరించారు. విజయవాడలోని గుణదల హయత్ హోటల్‌లో ఎపి స్పెషాలిటీ హాస్పిటల్ అసోసియేషన్ (ఆశా) ప్రతినిధుల సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలపై చర్చించారు. ఆశా అధ్యక్షులు డాక్టర్ విజయ్‌కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం వచ్చే నాటికి రూ.2250 కోట్లు బకాయిలు ఉన్నాయిని తెలిపారు. బకాయిలు చెల్లించాలని ప్రభుత్వ పెద్దలను, అధికారులను కలిసి విన్నవించినా పట్టించుకోవడం లేదని తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ నెల 6వ తేదీ నుంచి క్యాష్‌లెస్ సేవలు నిలిపివేస్తున్నట్లు వైద్యారోగ్య శాఖ మంత్రికి నోటీసులు అందజేసినట్లు తెలిపారు. అయితే, ప్రభుత్వం సోమవారం చర్చలకు ఆహ్వానించడంతో అవుట్ పెషెంట్ సేవలు మాత్రమే కొనసాగిస్తామని చెప్పారు. ఇహెచ్ఎస్ సేవలు మాత్రం పూర్తిగా ఆపేయాలని నిర్ణయించినట్లు ప్రకటించారు.

ప్రజలతో కలిసి ఆందోళన నిర్వహిస్తున్న లోకనాథం తదితరులు

బల్క్‌డ్రగ్ పార్క్ వద్దు

- **8న నల్ల రిబ్బన్లతో నిరసన**
- **సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు లోకనాథం**

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

నక్కపల్లిలో బల్క్‌డ్రగ్ పార్క్ ఏర్పాటు చేసి ప్రజల జీవితాలను నాశనం చేయొద్దని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం డిమాండ్ చేశారు. బల్క్‌డ్రగ్ పార్కు ఏర్పాటులో ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయాల వల్ల రైతులు, మత్స్యకారులు, చేతివృత్తిదారులు, ప్రజల బతుకులు దెబ్బతినేలా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లిలోని నిర్వాసిత గ్రామాలైన పాటిమీద, తమ్మయ్యపేట, బుచ్చిరాజుపేట కొత్తూరు, రాజయ్యపేట గ్రామాల్లో ఆయన పార్టీ నాయకులతో కలిసి శనివారం పర్యటించారు. పాటిమీదలో బల్క్‌డ్రగ్ పార్కును వ్యతిరేకిస్తూ స్థానికులతో కలిసి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా లోకనాథం మాట్లాడుతూ ప్రజలకు సమాచారం ఇవ్వకుండా బల్క్‌డ్రగ్ పార్క్ ఏర్పాటు చేయడం అప్రజాస్వామికమని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే బల్క్‌డ్రగ్ పార్కు ఏర్పాటును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల భూములకు పరిహారం చెల్లించకుండా భూమిని స్వాధీనం చేసుకొని చెట్లను కొట్టడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ నియంతృత్వ చర్యలను నిర్వాసిత ప్రజలు వ్యతిరేకించాలని కోరారు. ప్రధాని మోడీ బల్క్‌డ్రగ్ పార్క్‌కు ఈ నెల 8న శంకుస్థాపన చేస్తున్న నేపథ్యంలో ఆ రోజు అందరూ నల్ల రిబ్బన్లు పెట్టుకొని, ప్లేట్లుకొట్టి నిరసన తెలియజేయాలని పిలుపునిచ్చారు.

విసిఐసి భూ సేకరణలో భూములు కోల్పోయిన నిర్వాసిత కుటుంబాల్లోని మేజర్లకు రూ.25 లక్షల చొప్పున ప్యాకేజీని ప్రభుత్వం చెల్లించాలని, గ్రామాలను తొలగించిన తేదీని కటాఫ్ తేదీగా గుర్తించి ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పిడిఎఫ్ గ్రామాల ప్రజలకు ఆర్ కార్డు, మేజర్లకు రూ.25 లక్షల ప్యాకేజీ, ఉపాధి నిమిత్తం 20 ఏళ్లపాటు పెన్షన్ చెల్లించాలన్నారు. పరిహారం, పునరావాసంపై ప్రభుత్వం స్పష్టతనిచ్చి, న్యాయం చేసే వరకూ భూమి, ఇళ్లు వదిలిపెట్టవద్దని డిమాండ్ చేశారు. పార్టీ జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ జీవనోపాధి దెబ్బతినకుండా నిర్వాసితులు తమ హక్కులను పోరాటాలతో సాధించుకోవాలని అన్నారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.అప్పలరాజు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ప్రజలంతా సమస్యల పరిష్కారానికి ఒక వేదికపైకి రావాలని కోరారు.

రాష్ట్ర విద్యుత్ ప్రణాళికకు ఆమోదం

- **కర్నూలులో రాష్ట్ర సమన్వయ ఫోరం సమావేశం**
- **హాజరైన సిఎస్ విజయానంద్**

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

ఈ ఆర్థిక సంవత్సరం నుంచి 2028-29 కాలానికి సంబంధించిన విద్యుత్ ప్రణాళికకు రాష్ట్ర సమన్వయ ఫోరం ఆమోదం తెలిపింది. కర్నూలు నగర శివార్లలోని ఎపిఇఆర్‌సి కార్యాలయంలో ఎపిఇఆర్‌సి చైర్మన్ ఠాకూర్ రామసింగ్ అధ్యక్షతన రాష్ట్ర విద్యుత్ సమన్వయ ఫోరం సమావేశం శనివారం జరిగింది. ట్రాన్స్‌కో సిఎండి హోదాలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ హాజరయ్యారు. విద్యుత్ లోడ్ అంచనా, వనరుల ప్రణాళిక గురించి చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా జారీ చేసిన ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీని రాష్ట్ర విద్యుత్ ప్రణాళికలో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు విద్యుత్ ప్రణాళికలో అవసరమైన మార్పులకు సమావేశం ఆమోదం తెలిపింది. ఇదివరకే కమిషన్ ఉత్తర్వులిచ్చినా వనరుల ప్రణాళికలో ఇప్పటికే పరిగణించిన లోడుకు అదనంగా 10800 మెగావాట్ల మేరకు లోడు పెరుగుతుందని అంచనా వేశారు. చర్చ అనంతరం రాష్ట్ర విద్యుత్ ప్రణాళికను ప్రచురించేందుకు సమావేశం ఆమోదం తెలిపింది. ఎపిఇఆర్‌సి చైర్మన్ ఠాకూర్ రామసింగ్ మాట్లాడుతూ.. రాబోయే రబీ, వేసవి సీజన్‌లో రాష్ట్రంలోని వినియోగదారులకు నిరంతరాయంగా విద్యుత్‌ను సరఫరా చేయడానికి విద్యుత్ పంపిణీ సంస్థల్లో పెండింగ్‌లో ఉన్న సబ్ స్టేషన్, లైన్ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. సక్రమమైన విద్యుత్ పంపిణీతోపాటు భద్రతా చర్యలను పెంచి పంపిణీ వ్యవస్థను పునరుద్ధరించాల్సిన అవసరముందని తెలిపారు. విద్యుత్ ప్రమాద కేసులు తగ్గుముఖం పట్టేలా చూడాలని, మరణించిన వ్యక్తులందరికీ నిబంధనల ప్రకారం పరిహారం అందేలా చూడాలని విద్యుత్ సంస్థలను ఆదేశించారు. సమావేశంలో ఎపిసిపిడిసిఎల్ సిఎండి రవిపట్టాన్‌శెట్టి, ఎపిఇపిడిసిఎల్ సిఎండి పృథ్వి తేజ్, ఎపిఎస్‌పిడిసిఎల్ సిఎండి సంతోషరావు, ఎపి ట్రాన్స్‌కో జెఎండి కీర్తి చేకూరి, ట్రాన్స్‌కో గ్రిడ్ డైరెక్టర్ ఎకెవి భాస్కర్, ఎన్‌టిపిసి జనరల్ మేనేజర్ రోహిత్ చబ్రా, జెన్‌కో చీఫ్ ఇంజనీర్ అశోక్ కుమార్ రెడ్డి, కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్‌పి బిందు మాధవ్ పాల్గొన్నారు.

రాష్ట్ర విద్యుత్ సమన్వయ ఫోరం సమావేశంలో మాట్లాడుతున్న సిఎండి విజయానంద్

రాష్ట్రం గర్వించేలా ప్రతిభ చూపించాలి
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

రాష్ట్రం దేశం గర్వించదగ్గ పౌరులుగా, మేధావులుగా అన్ని రంగాల్లోనూ విద్యార్థులు ప్రతిభ చూపించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆకాంక్షించారు. కర్నూలులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం' కార్యక్రమాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న 1,48,149 మంది విద్యార్థులకు 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం' అమలు చేస్తూ చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.28 కోట్లను, వచ్చే విద్యా సంవత్సరం నుండి రూ.86 కోట్లను ఈ పథకం అమలు కోసం ప్రభుత్వం ఖర్చు చేయనుందని తెలిపారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కల్యాణి పాల్గొన్నారు.

'గేమ్ ఛేంజర్' టికెట్ ధరల పెంపు

- **ఉత్తర్వులు విడుదల**

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

శంకర్ దర్శకత్వంలో రామ్‌చరణ్ నటించిన గేమ్ ఛేంజర్ సినిమాకు రాష్ట్రంలో బెనిఫిట్ షోలతోపాటు, టికెట్ ధరలు పెంచుకునేందుకు, రెండు వారాలపాటు రోజుకు ఐదు షోలు ప్రదర్శించేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను హోంశాఖ ముఖ్యకార్యదర్శి కుమార్ విశ్వజిత్ శనివారం జారీ చేశారు.

పదో తేదీ రాత్రి 1 గంటకు, ఉదయం 4 గంటలకు బెనిఫిట్ షో ప్రదర్శనకు అనుమతినిచ్చింది. బెనిఫిట్ షోలకు టికెట్ ధర జిఎస్‌టితో కలిపి రూ.600 వసూలు చేసుకునే అవకాశం కల్పించింది. మల్టీప్లెక్స్‌లలో ప్రదర్శించే 4 గంటల బెనిఫిట్‌షోకు అదనంగా రూ.175, సింగిల్ స్క్రీన్లకు రూ.135 వసూలు చేసుకోవచ్చు. ఈ నెల 11 నుంచి 23వ తేదీ వరకు రోజుకు ఐదు షోలు ప్రదర్శించేందుకు అనుమతినిచ్చింది.

అప్పుల బాధతో కాంట్రాక్టర్ ఆత్మహత్య

ప్రజాశక్తి - అనంతపురం

అప్పుల బాధతో కాంట్రాక్టర్ ఆత్మహత్య చేసుకున్న ఘటన అనంతపురం నగరంలో శనివారం చోటు చేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల మేరకు.. నగరంలోని రామచంద్రనగర్‌కు చెందిన జెబిఆర్ కన్‌స్ట్రక్షన్‌కు చెందిన జనార్ధన్‌రెడ్డి (48) ఆర్‌డబ్ల్యుఎస్, ఎపిఐఐసిలో పలు పనులు చేశారు. సుమారు రూ. ఆరు కోట్ల వరకు బిల్లులు గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్నాయి. సకాలంలో బిల్లులు రాకపోవడంతో బ్యాంకులో తీసుకున్న రుణాలకు ఓడీలు పెరిగిపోయాయి. ఇటీవలే కొన్ని బిల్లులు మంజురవ్వగా బ్యాంకు అధికారులు తమ పాత బకాయిల కోసం హోల్డ్‌లో ఉంచినట్టు తెలుస్తోంది. ఇదే సమయంలో అప్పుల వాళ్ల ఒత్తిడి పెరగడంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భౌతికకాయానికి అనంతపురం సర్వజన ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్లు పెద్దఎత్తున ఆస్పత్రికి చేరుకుని వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేశారు. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నారు.

పింఛన్ల తనిఖీ

- **వికలాంగులు, మెడికల్ కోటాపై దృష్టి**
- **ఉత్తర్వులు జారీ**

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ , వికలాంగుల పింఛన్ల తనిఖీలు, పునర్విచారణ కోసం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 8,18,900మంది మెడిక్, వికలాంగుల పింఛన్లు తీసుకుంటున్న వారు ఉండగా, వీరందరిని ఫిజికల్‌గా వెరిఫికేషన్ చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా టీమ్‌లను నియమించింది. పెన్షన్ వెరిఫికేషన్‌లో బోగస్ లేదా ఫేక్ సర్టిఫికెట్‌తో అర్హత లేకుండా పెన్షన్ పొందుతున్న వారిని గుర్తించి వారిని పింఛన్ జాబితాలోనుంచి తొలగించనున్నారు. మెడికల్ పింఛన్లు తీసుకునే వారి జాబితాలో చక్రాల కుర్చీ లేదా మంచానికి పరిమితం చేసే పక్షపాతం, తీవ్రమైన కండరాల బలహీనత కేసులు, ప్రమాద బాధితులు వీల్ చైర్‌కే పరిమితమైనవారు ఈ కేటగిరిలోకి వస్తారు. వీరితో పాటు మల్టిడిపార్మిటి లెప్రసీ వారిని కూడా వెరిఫికేషన్ చేస్తారు. మెడికల్ ఫింఛన్ దారులను వారి ఇంటివద్ద మెడికల్ టీమ్ తనిఖీలు చేస్తుంది. వీరితో పాటు వికలాంగుల పింఛన్లు తీసుకునే వారిలో లోకోమోటార్/ఆర్థోఫెడిక్ హ్యాండిక్యాప్డ్, దృష్టిలోపం, వినికిడి లోపం, మెంటల్ రిటార్డేషన్, మానసిక అనారోగ్యం, బహుళ వైకల్యం ఉన్న వారు ఈ కేటగిరిలోకి వస్తారు. ఇంటింటింకి వచ్చిన వెరిఫికేషన్ టీమ్ పింఛన్‌దారులను సమీపంలోని ఆసుపత్రికి తీసుకెళ్లి పరీక్షలు చేయించనున్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా ఆసుపత్రులు, డిస్ట్రిక్ ఆసుపత్రులు, గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రులు, మెడికల్ కాలేజీలు వీటిలో ఏది దగ్గర్లో ఉంటే అందులో వెరిఫికేషన్ చేయిస్తారు. మెడికల్ పింఛన్ దారులను తనిఖీ చేసే టీమ్‌లో ఆర్థోపెడీషియన్, జనరల్ పిజీషియన్, పిహెచ్‌సి మెడికల్ ఆఫీసరు, డిజిటల్ అసిస్టెంట్ ఉంటారు. వినికిడి లోపం ఉన్న పెన్షన్ దారులను ఇఎన్‌టి స్పెషలిస్ట్, సీనియర్ మెడిక్ ఆఫీసరు పాయింట్ ఆఫ్ వెరిఫికేషన్, పాయింట్ ఆఫ్ వెరిఫికేషన్ మెడికల్ సూపరింటెండెంట్, డిజిటల్ అసిస్టెంట్ ఉంటారు. దృష్టిలోపం ఉన్న వారిని ఇఎన్‌టి, సీనియర్‌మెడికల్ ఆఫీసరు, పాయింట్ ఆఫ్ వెరి మెడికల్ సూపరింటెండెంట్, డిజిటల్ అసిస్టెంట్లు పరీక్షస్తారు. బహుళ వైకల్యం ఉన్న పింఛన్ దారులను ఆర్థోపెడీసియన్, ఇఎన్‌టి స్పెషలిస్ట్, మానసిక వైద్యుడు, కంటి వైద్య నిపుణుడు, సీనియర్ మెడికల్ ఆఫీసరు, పాయింట్ వెరిఫికేషన్ మెడికల్ సూపరింటెండెంట్ , డిజిటల్ అసిస్టెంట్ సభ్యులుగా ఉంటారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు టీమ్‌లను ఏర్పాటు చేస్తారు. తనిఖీల సమయంలో 18 ప్రశ్నలకు పించన్ దారునినుంచి సమాధానాలు రాబట్టాల్సి ఉంటుంది.

ఎస్‌సి ఉపకులాల పూర్తి సమాచారం అందజేయాలి

- **ఏకసభ కమిషన్ చైర్మన్**

ప్రజాశక్తి-నెల్లూరు

ఎస్‌సి ఉప కులాలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని అందించాలని ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా అధికారులకు సూచించారు. శనివారం నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా స్థాయి అధికారులతో ఏకసభ్య కమిషన్ చైర్మన్ సమావేశమయ్యారు. రంజన్ మిశ్రా మాట్లాడుతూ... ఉపకులాల వారీగా విద్య, ఉద్యోగ, ఆర్థిక, సాంఘిక, రాజకీయంగా ఎస్‌సిల స్థితిగతులను అందజేయాలని కోరారు. షెడ్యూల్డ్ కులాల రిజర్వేషన్ ఫలాలు ఉప కులాల వారందరికీ సమానస్థాయిలో అందాలనేది ప్రభుత్వ ఉద్దేశమని, కమిషన్ జిల్లాలో పర్యటించి ప్రభుత్వానికి నివేదిక ఇస్తుందన్నారు. తొలుత ఏకసభ్య కమిషన్ చైర్మన్ కు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లాలోని షెడ్యూల్డ్ కులాల సమగ్ర వివరాలతో కూడిన నివేదికను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కమిషన్‌కు కలెక్టర్ వివరించారు. .ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా షెడ్యూల్డ్ కులాలలో 59 ఉప కులాల వారున్నారని, ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 45 కు పైగా ఉప కులాల వారున్నారని తెలిపారు. ఉమ్మడి జిల్లా సరిహద్దుగా తమిళనాడు రాష్ట్రం ఉండడంతో ఆ ప్రాంతం నుంచి అరవ మాలల పేరుతో కొందరు మన రాష్ట్రంలో స్థిరపడిపోయారన్నారు.

కూటమి మేనిఫెస్టోకు విలువ లేదు

- **వైసిపి అధినేత వైఎస్ జగన్**

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మేనిఫెస్టో అంటే కూటమి ప్రభుత్వం విలువ లేకుండా ప్రవర్తిస్తోందని వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విమర్శించారు. లక్షలాది మంది తల్లులకు, పిల్లలకు, రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా వారికి ద్రోహం తలపెట్టారని శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అధికారంలోకి వస్తే 'తల్లికి వందనం' అంటూ నమ్మించి ఈ ఏడాది ఇవ్వలేమని కేబినెట్‌లో తేల్చి చెప్పేశారని, ఇంతకంటే మోసం ఇంకేముందన్నారు. మేనిఫెస్టోను చెత్తబుట్టలో వేయడం, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కడం చంద్రబాబుకు అలవాటుగా మారిందన్నారు. ఈ ఏడాది ఖరీఫ్, రబీ రెండు సీజన్లు అయిపోతున్నా రైతులకు పెట్టుబడి సాయం కింద ఒక్క పైసా ఇవ్వలేదన్నారు. కనీస మద్దతు ధర అందడం లేదని, ఉన్న పంటల బీమాను రద్దు చేశారని చెప్పారు. ఆర్‌బికెలను నిర్వీర్యం చేయడం, రైతులు ఆత్మహత్య చేసుకుంటే కనీసం ఆ కుంటుంబాలకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లికి వందనంలో, రైతులకు పెట్టుబడి సాయంలో, 18 ఏళ్లు నిండిన మహిళలకు ఇచ్చే సాయంలో, నిరుద్యోగ భృతిలో, 50 ఏళ్లు నిండిన మహిళల విషయంలో అన్నింటిలో కూటమి ప్రభుత్వం మోసం చేసిందని పేర్కొన్నారు. ఇంటింటికీ సేవలు అందించిన వలంటీర్లను కూడా మోసం చేశారన్నారు. దీనికి తోడు ప్రజలపై వివిధ రకాల ఛార్జీల భారం మోపుతున్నారని చెప్పారు. ఇసుక, మద్యం అన్నింటిలో స్కాంలే నెలకొన్నాయని ఆరోపించారు.

రాష్ట్రానికి మతోన్మాద ముప్పు

- పశ్చిమగోదావరి జిల్లా మహాసభలో వి.ఉమామహేశ్వరరావు

జిల్లా మహాసభలో మాట్లాడుతున్న వి.ఉమామహేశ్వరరావు, వేదికపై నాయకులు

ప్రజాశక్తి - భీమవరం

గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రానికి మతోన్మాద ముప్పు పొంచి ఉందని, దానిని తిప్పికొట్టాలని, రాష్ట్రంలో మత సామరస్యాన్ని కాపాడాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు అన్నారు. భీమవరంలో అమరజీవి రుద్రరాజు సత్యనారాయణరాజు (ఆర్ఎస్) నగర్ (ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనం)లో వలవల శ్రీరామ్మూర్తి ప్రాంగణంలో సిపిఎం పశ్చిమగోదావరి జిల్లా 26వ మహాసభలో ప్రతినిధుల సభను వి.ఉమామహేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో నడుస్తోన్న ఎన్‌డిఎ పాలన రాజకీయాలను కార్పొరేట్ శక్తులు శాసిస్తున్నాయన్నారు. నరేంద్ర మోడీ పాలనలో దేశంలో 37 కోట్ల మంది రెండు పూటలా తిండి తినే స్థితి లేదని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయని, ఇది దేశంలోని అసమానతలను సూచిస్తోందని తెలిపారు. అంబాని, అదాని వంటి కార్పొరేట్ శక్తులు మోడీకి భజనపరులుగా మారి విపరీతమైన ప్రయోజనాలు పొందుతున్నారని విమర్శించారు. కార్పొరేట్ శక్తుల ప్రభావాన్ని గ్రహించినందునే పలు ఆరోపణలు ఎదుర్కొంటున్న అదాని లాంటి వారిని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏమీ అనలేక పోతున్నారన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్.అంబేద్కర్‌పై అవాకులు చెవాకులు పేలుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జమిలి ఎన్నికల వల్ల దేశంలో ప్రజాస్వామ్యం, లౌకికవాదం మనుగడ సాగించలేవని స్పష్టం చేశారు. 2025 నాటికి దేశంలో హిందూరాజ్య స్థాపన జరపాలనేది హిందుత్వ సంస్థ ఆర్‌ఎస్‌ఎస్ రూపొందించిన ప్రణాళిక అని, అందువల్లే జమిలి ఎన్నికలు జరపాలని చూస్తున్నారని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతాలను తన భాగస్వామ్యులైన తెలుగుదేశం, జనసేన పార్టీలతో బిజెపి ప్రచారం చేయిస్తోందన్నారు. రాష్ట్రంలో కులాలవారీగా విభజన రాజకీయాలు నడుపుతున్నారని, మతం అనేది వ్యక్తిగతమని, దేశంలో అన్ని మతాలకు చెందిన వారు జీవిస్తున్నందున అందరూ మత సామరస్యం కోసం కృషి చేయాలని కోరారు. మహాసభ ప్రారంభ సూచకంగా అరుణ పతాకాన్ని ఆ పార్టీ సీనియర్ నాయకులు కేతా సూర్యారావు ఆవిష్కరించారు. ఈ మహాసభకు జెఎన్‌వి.గోపాలన్, చింతకాయల బాబూరావు, బురిడి వాసుదేవరావు, కేతా గోపాలన్, దూసి కల్యాణి అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. రాజకీయ నిర్మాణ నివేదికను జిల్లా కార్యదర్శి బి.బలరాం ప్రవేశ పెట్టారు. అంతకుముందు అమరవీరులకు, సంఘ సంస్కర్తలకు, ఇతరులకు సంతాపం తెలుపుతూ నివాళులర్పించారు. సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

సొంత గనులపై మోడీ స్పష్టతనివ్వాలి

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ సిహెచ్ నర్సింగరావు

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న నర్సింగరావు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

ఈ నెల 8న ప్రధాని మోడీ విశాఖకు వస్తున్న సందర్భంగా విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు సమకూర్చడంపై స్పష్టతనివ్వాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ సిహెచ్.నర్సింగరావు డిమాండ్ చేశారు. విశాఖలోని సిఐటియు కార్యాలయంలో సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్‌తో కలిసి ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. దేశంలోని అన్ని భారీ స్టీల్‌ప్లాంట్‌లకు చట్ట ప్రకారం సొంత గనులను కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని, 35 సంవత్సరాల నుంచి ఉత్పత్తి చేస్తున్న విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు మాత్రం సొంత గనులను నేటికీ సమకూర్చలేదని తెలిపారు. సొంత గనులున్న ప్రతి స్టీల్‌ప్లాంట్‌కు ఇనుప ఖనిజం తవ్వడానికి టన్నుకు రూ.6 వేలు మాత్రమే ఖర్చవుతోందని, కానీ విశాఖ స్టీల్‌ప్లాంట్ మాత్రం మార్కెట్‌లో టన్నుకు రూ.8 వేలకుపైగా ఖర్చు పెట్టాల్సి వస్తోందని తెలిపారు. దీనివల్ల విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు సాలీన రూ.3500 కోట్లు అదనంగా ఖర్చవుతోందని చెప్పారు. దీన్ని నష్టంగా చూపించి కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేట్ కంపెనీలకు కట్టబెట్టాలని కుట్ర చేస్తోందన్నారు. నాలుగేళ్లుగా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్న విషయాన్ని గుర్తుచేశారు. స్టీల్ యాజమాన్యం ఉక్కు కార్మికులకు, అధికారులకు నెలల తరబడి జీతాలు ఇవ్వకపోవడం దారుణమన్నారు. జీతాలు రాకున్నా నవంబర్, డిసెంబర్ నెలల్లో విశాఖ స్టీల్‌ప్లాంట్ నూరు శాతం ఉత్పత్తి సాధించిందని తెలిపారు.

విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు పోటీగా మిట్టల్‌తో నక్కపల్లిలో ప్రయివేట్ స్టీల్‌ప్లాంట్‌ను పెట్టించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధమవుతున్నాయని అన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించకుండా, మిట్టల్‌కు సొంత ఇనుప ఖనిజ గనులు కేటాయించడానికి ప్రభుత్వాలు సమాలోచనలు చేస్తున్నాయని విమర్శించారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను దెబ్బతీయడానికే మిట్టల్ స్టీల్‌ప్లాంట్‌ను నక్కపల్లిలో ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. మోడీ వస్తున్న క్రమంలో విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో మరలా నాలుగు వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను తొలగించడానికి రంగం సిద్ధం చేస్తున్నారన్నారు. ప్రధాని పర్యటన పూర్తి కాగానే వీరందరినీ తొలగించాలని కేంద్ర ఉక్కు శాఖ నుండి ఆదేశాలు వచ్చినట్టు తెలిసిందన్నారు. మోడీ పర్యటన సందర్భంగా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నిరసన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించిందని తెలిపారు. ఈ క్రమంలోనే స్టీల్‌ప్లాంట్‌లోని అన్ని హెచ్‌ఒడి కార్యాలయాల వద్ద శనివారం నల్లబ్యాడ్జీలతో నిరసనలు జరిగాయన్నారు. 6వ తేదీన కూర్మన్నపాలెం జంక్షన్ నుంచి చలో కలెక్టరేట్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. 7న విశాఖ ఉక్కు పోరాటానికి మద్దతుగా వామపక్షాల ధర్నా కార్యక్రమం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ఉన్న విశాఖ ఉక్కు శిబిరం వద్ద ఉంటుందని వెల్లడించారు. ఆయా కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు.

విశాఖ స్టీల్‌ను ప్రైవేటీకరించబోమని ప్రకటించాలి

- కాంగ్రెస్ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించబోమని కేంద్రం స్పష్టమైన ప్రకటన చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. దీనికి సంబంధించిన నిర్ణయం ప్రకటించిన తరువాతే ప్రధాని మోడీ విశాఖ రావాలని కోరింది. ఈ మేరకు పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కుతో కేంద్ర ప్రభుత్వం ఇంకా చెలగాటం ఆడుతూనే ఉందన్నారు. ప్లాంట్‌ను ప్రైవేటుపరం చేసేందుకు కుట్రలకు ఆజ్యం పోస్తున్నారని చెప్పారు. స్టీల్ ప్లాంట్‌ను కష్టాల నుంచి గట్టెక్కించేందుకు సైల్‌లో విలీనం చేయాలని, రూ.20 వేలకోట్ల ఆర్థిక ప్యాకేజీని ప్రకటించాలని కోరారు. భవిష్యత్‌లో స్టీల్ ప్లాంట్‌కు ఇబ్బంది రాకుండా ప్రత్యేకంగా సొంత గనులు కేటాయించాలని, ప్లాంట్‌కు ఉన్న 7 మిలియన్ టన్నుల సామర్థ్యం మేరకు పూర్తి స్థాయిలో స్టీల్ ఉత్పత్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. 1,400 రోజులుగా ఆందోళన చేస్తున్న కార్మికుల డిమాండ్‌లపై యాజమాన్యంతో స్పష్టత ఇప్పించాలని, కార్మిక సంఘాలు కోరుతున్నట్లుగా మూడేళ్లపాటు స్టీల్ ప్లాంట్‌కు ట్యాక్స్ హాలిడే ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ప్రశాంత్ హాస్పిటల్లో 'వాటర్ వేపర్ థెరపీ'

- హాస్పటల్ చైర్మన్ డాక్టర్ ప్రశాంత్ కుమార్

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ (విజయవాడ)

ప్రొస్టేట్ సమస్యలకు అందుబాటులోకి వచ్చిన రెజ్యూమ్ వాటర్ వేపర్ థెరపీని రాష్ట్రంలో ప్రప్రథమంగా విజయవాడలోని ప్రశాంత్ హాస్పిటల్లో అమలులోకి తీసుకొచ్చినట్లు ఆ హాస్పిటల్ చైర్మన్, ప్రఖ్యాత యూరాలజిస్ట్ డాక్టర్ కె.ప్రశాంత్ కుమార్ తెలిపారు. లబ్బీపేటలోని ప్రశాంత్ హాస్పిటల్లో ఈ చికిత్సను ఆవిష్కరించిన సందర్భంగా ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ 'ప్రొస్టేట్ సమస్య ఉన్నవారికి మందులు వాడడం వల్ల కొన్నాళ్లపాటు శస్త్రచికిత్సను వాయిదా వేయగలమేగానీ, ఆ తర్వాత ఐదేళ్లకో, పదేళ్లకో శస్త్రచికిత్స చేసినప్పుడు ఫలితాలు అంత ప్రభావవంతంగా ఉండవని తెలిపారు. లైంగికంగా చురుగ్గా ఉన్న పురుషులకు ఇది చాలా ఇబ్బందికరంగా ఉంటోందని, యుక్త వయసు వారిలో ఈ ప్రొస్టేట్ సమస్యలు మరింత ఇబ్బందులకు దారి తీస్తాయని చెప్పారు. ఈ సమస్యలన్నింటికీ పరిష్కారంగా విప్లవాత్మకమైన రెజ్యూమ్ వాటర్ వేపర్ థెరపీ అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. ఈ చికిత్స ద్వారా 15 నుంచి నెల రోజుల్లోపే పూర్తి ఫలితాలు కనిపిస్తాయన్నారు. లోకల్ ఎనస్థీషియాతో చేయబడే ఈ చికిత్స చాలా సులభమైందని వివరించారు. ప్రశాంత్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డాక్టర్ కె.ధీరజ్ మాట్లాడుతూ.. 'గుండె శస్త్రచికిత్స చేయించుకున్న, లేదా గుండె వ్యాధులు ఉన్న రోగులు రక్తాన్ని పల్చబరిచే మందులు వాడాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ప్రశాంత్ హాస్పిటల్ యూరో గైనకాలజిస్ట్ అండ్ రోబోటిక్ సర్జన్ డాక్టర్ పి. హరిత, సీవోవో బి. రమేష్ పాల్గొన్నారు.

కలగానే ఉద్యోగాలు!

- 38 ఏళ్లుగా శ్రీశైలం నిర్వాసితుల పోరాటం
- పాలకులు మారుతున్నా జరగని న్యాయం


నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న నిర్వాసితులు (ఫైల్ ఫొటో)

ప్రజాశక్తి- కర్నూలు ప్రతినిధి

శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణానికి భూములిచ్చి 38 సంవత్సరాలు అవుతున్నా నిర్వాసితులకు ఉద్యోగం కలగానే మిగిలింది. పాలకులు మారుతున్నా వారి సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదు. సాగునీరు, విద్యుదుత్పత్తి లక్ష్యంతో నిర్మించిన ఈ జలాశయం వల్ల ఉమ్మడి రాష్ట్ర ప్రజలకు ఎంతో మేలు కలుగుతోంది. నిర్వాసితులు మాత్రం న్యాయం కోసం నేటికీ పోరాడాల్సి వస్తోంది. శ్రీశైలం వద్ద కృష్ణా నదిపై 1963లో జలాశయం నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. ఈ ప్రాజెక్టు కింద సుమారు 66 గ్రామాల్లో లక్ష ఎకరాలు మునిగిపోయాయి. 1,200 కుటుంబాలు భూములను కోల్పోయాయి. 44 రెవెన్యూ గ్రామాలు, 22 శివారు గ్రామాల ప్రజలు నిర్వాసితులయ్యారు. వీరికి అప్పట్లో ఎకరాకు వెయ్యి రూపాయల నుంచి రెండు వేల రూపాయల వరకూ ఇచ్చారు. తమకు ఉపాధి కూడా కల్పించాలని నిర్వాసితులు పలుమార్లు విజ్ఞప్తులు చేసినా ఫలితం లేకపోవడంతో 1982 నుంచి ఉద్యమ బాటపడ్డారు. ఈ నేపథ్యంలో ఉద్యోగం ఇచ్చేందుకు 1986లో అప్పటి ప్రభుత్వం నంబరు 98 జిఒ జారీ చేసింది. 1200 మంది ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్నారు. మొదటి జాబితాలో 965 మందిని అర్హులుగా ప్రకటించి, 2012లో కేవలం 120 మందికి తాత్కాలిక పద్ధతిలో లస్కర్ ఉద్యోగాలు ఇచ్చింది. మిగిలిన వారికి ఉద్యోగం ఇవ్వలేదు. దీంతో, మళ్లీ పోరాటాన్ని కొనసాగించారు. దీంతో, గతంలో చంద్రబాబు ప్రభుత్వం రెండో జాబితాను తయారు చేయించింది. కానీ, ఉద్యోగాలు ఇవ్వలేదు. దీంతో, నిర్వాసితులు 2019 సెప్టెంబరు తొమ్మిది నుంచి నందికొట్కూరులోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద రిలే నిరాహార దీక్షకు దిగారు. 60వ రోజున అప్పటి నీటిపారుదల శాఖ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్... శ్రీశైలం నుంచి కర్నూలుకు వెళ్తుండగా ఆయన కారును నిర్వాసితులు అడ్డుకున్నారు. అయినా, స్పష్టమైన హామీ ఇవ్వకుండా మంత్రి అక్కడి నుంచి జారుకున్నారు. 102 రోజులపాటు దీక్షలు కొనసాగాయి. దీంతో, సమస్య తీవ్రతరం అవుతుందని అప్పటి నంద్యాల ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ రంగంలోకి దిగారు. తప్పకుండా ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి దీక్ష విరమింపజేశారు. అయితే, హామీని అమలు చేయలేదు. ఆ తర్వాత వచ్చిన అధికారంలోకి వైసిపి ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వబోమని, ఒక్కొక్కరికీ రూ.5 లక్షలు ప్యాకేజీ ఇస్తామని చెప్పింది. ఉద్యోగం ఇవ్వాల్సిందేనని నిర్వాసితులు కోరినా పట్టించుకోలేదు. ప్రస్తుత టిడిపి కూటమి ప్రభుత్వం కూడా వీరి సమస్యను పట్టించుకోవడం లేదు. దీంతో వారు పోరాటం కొనసాగిస్తూనే ఉన్నారు. గత ఏడాది అక్టోబర్ 28న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌కు వినతిపత్రం అందజేశారు. నవంబర్ 11న ముఖ్యమంత్రి గ్రీవెన్స్‌లోనూ, మంత్రి నారా లోకేష్‌కు వినతిపత్రాలు ఇచ్చారు. అయినా, తమకు న్యాయం జరగలేదని నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

1460 అర్జీలు ఇచ్చాం

నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరుతూ ఇప్పటి వరకూ 1,460 అర్జీలు వివిధ స్థాయి అధికారులకు ఇచ్చాం. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి నిర్వాసితులకు ఉద్యోగం ఇవ్వాలి.

-నారాయణ రెడ్డి, శ్రీశైలం నిర్వాసితుల నిరుద్యోగ సంఘం అధ్యక్షులు.

హామీలే తప్ప అమలు లేదు

శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణంలో 12 ఎకరాలు కోల్పోయాను. రెండవ జాబితాలో నా పేరు ఉన్నా ఇప్పటికీ ఉద్యోగం ఇవ్వలేదు. 2004 సెప్టెంబర్‌లో నిరవధిక నిరాహార దీక్ష చేపట్టాం. ఉద్యోగులు ఇస్తామని హామీ ఇచ్చి దీక్ష విరమింపజేశారు. ఆ తర్వాత హామీని అమలు చేయలేదు.

- ప్రసాద్‌బాబు యాదవ్, పెద్దగుమ్మడాపురం, కొత్తపల్లి మండలం

ప్రభుత్వ ఎజెండా మారాలి

- ఎ ఫర్ అమరావతి, పి ఫర్ పోలవరం కాదు
- సిపిఎం వైఎస్ఆర్ జిల్లా మహాసభలో ఎం.ఎ గఫూర్

ర్యాలీ అగ్రభాగాన గఫూర్, ప్రభాకర్‌రెడ్డి, జిల్లా నాయకత్వం

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎ ఫర్ అమరావతి, పి ఫర్ పోలవరం అంటున్నారని, దేశంలోనే అత్యంత వెనుకబడిన ప్రాంతమైన రాయలసీమ పరిస్థితేమిటో చెప్పడం లేదని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ గఫూర్ నిలదీశారు. కుల, మతాల పేరుతో బిజెపి విభజన రాజకీయాలు చేస్తోందని, కానీ సిపిఎం మాత్రం కుల మతాలకు అతీతంగా దేశమంతా ఒకటేనని భావిస్తోందని చెప్పారు. రెండురోజుల పాటు నిర్వహించనున్న సిపిఎం వైఎస్‌ఆర్ జిల్లా 12వ మహాసభలో ఆయనతోపాటు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకర్‌రెడ్డి హాజరయ్యారు. మొదటిరోజు నగరంలోని జియోన్ వ్యాయామ కళాశాల నుంచి కార్పొరేషన్, జిల్లా పరిషత్ సర్కిళ్ల మీదుగా భారీ ర్యాలీ, కవాతు, డప్పుకళాకారుల వాయిద్యం, మహిళల కోలాట నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. రెడ్‌షర్ట్ వలంటీర్లు ఎర్రజెండాలను చేతబట్టుకుని పాదయాత్ర, ఆటో ర్యాలీలతో కోలాహలంగా ఐటిఐ సర్కిల్‌లోని బహిరంగసభ వేదిక వద్దకు చేరుకున్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి సి.చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగి బహిరంగసభలో గఫూర్ మాట్లాడుతూ.. అదాని, అంబాని సహా మరో వంద సంపన్న కుటుంబాలకు రూ. లక్షల కోట్ల ఆదాయం పెంచారని, అలాంటి వారికి పన్నులు మాఫీ చేయడంతోపాటు రుణాలు ఇప్పిస్తున్నారని విమర్శించారు. కార్పొరేట్ అనుకూల విధానాలతో విసిగిపోయిన ప్రజల్లో వ్యతిరేకత రాకుండా ఉండడానికి మత విభేదాలు సృష్టిస్తోందన్నారు. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయకపోవడం అన్యాయమని తెలిపారు. విశాఖ ఉక్కు పరిశ్రమను మూతవేయడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతోన్న తరుణంలో విశాఖలో మరో ప్రయివేటు ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పడం హాస్యాస్పందంగా ఉందన్నారు. పేదల అనుభవంలో ఉన్న భూములకు, ఇళ్లకు, ఇళ్ల స్థలాలకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. కె. ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైతాంగ ఆత్మహత్యల పరంపరను కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు నిలువరించాలన్నారు. ఎంఎస్ స్వామినాథన్ సిఫార్సులను తక్షణమే అమలు చేయడంతోపాటు రైతులకు రుణాలు, వ్యవసాయ పరికరాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గోదావరి నుంచి బనకచర్లకు అను సంధానం పేరుతో చంద్రబాబు అరచేతిలో వైకుంఠం చూపుతున్నారని, ఇటువంటి బూటకపు రాజకీయాలు చేయడం మానుకోవాలన్నారు. వైసిపి సర్కారు రైతులకు రూ.13,500 పెట్టుబడి సాయం ఇస్తే చాలదని, తాము రూ.20 వేలు ఇస్తామన్న హామీ ఏమైందని నిలదీశారు. తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి హామీలకు దిక్కు లేకుండా పోయిందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేకహోదా, రైల్వేజోన్, ఉక్కు పరిశ్రమ వగైరా హామీల్లో ఏ హామీని అమలు చేశారని ప్రధానికి ఆహ్వానం పలుకుతున్నారని ప్రశ్నించారు.

ఉత్సాహంగా ప్రతినిధుల సభ

నగరంలోని అజ్మత్‌ఫంక్షన్ హాలులోని కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రాంగణంలో ప్రతినిధుల సభ ప్రారంభమైంది. తొలుత ఎర్రజెండాను సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు ఐ.ఎన్. సుబ్బమ్మ ఎగురవేశారు. అనంతరం అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. ఇటీవల మరణించిన కామ్రేడ్ సీతారాం ఏచూరి, పలువురి నేతలకు సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అనంతరం మహాసభనుద్దేశించి ఎం.ఎ గఫూర్, కె.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడారు. రాజకీయ నిర్మాణ నివేదికను జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ ప్రవేశపెట్టారు.

గ్రీవెన్స్ నిర్వహించిన మంత్రి నారాయణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపి కార్యాలయంలో మున్సిపల్‌శాఖ మంత్రి పొంగూరు నారాయణ గ్రీవెన్స్ నిర్వహించారు. సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మన్నె సుబ్బారెడ్డితో కలిసి శనివారం ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. తన భూమికి వైసిపి కార్యకర్తలు నకిలీ పత్రాలు సృష్టించి భూమిని కబ్జా చేశారని, దీనిని విడిపించి తనకు న్యాయం చేయాలని ఏలూరు జిల్లాకు చెందిన లక్కంసాని రామలక్ష్మి ఫిర్యాదు చేశారు. తమకు పూర్వీకుల నుంచి వచ్చిన భూమి మరొకరి పేరుతో ఆన్‌లైన్ అయ్యిందని, దీనిని సరిచేసి తమపేరుతో ఆన్‌లైన్ చేయాలని పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన తుమ్మలపల్లి రాజేష్ ఫిర్యాదు చేశారు. తమ ఇంట్లోకి దొంగలు చొరబడి 25 సవర్ల బంగారం, 3 కేజీల వెండి దోచుకెళితే పోలీసులు మాత్రం 10 సవర్ల బంగారం, కెజి వెండి పోయినట్లు బలవంతంగా తమతో రాయించి సంతకాలు తీసుకున్నారని తెలిపారు.

22ఏ నుంచి 1.88 లక్షల ఎకరాలకు విముక్తి : బ్రహ్మం

టిడిపి కూటమి ప్రభుత్వం 22ఏ నిషేధ జాబితా నుంచి 1.88 లక్షల ఎకరాల భూములకు విముక్తి కలిగించడం సంచలనాత్మక నిర్ణయమని టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి బ్రహ్మం చౌదరి పేర్కొన్నారు. టిడిపి కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రానున్న 45 రోజుల్లో కబ్జా చేసిన భూముల్ని అప్పగించకపోతే కబ్జాదారులకు శిక్ష తప్పదని ప్రభుత్వం హెచ్చరించిందన్నారు.

దళితులపై దాడి చేసిన వారికి కఠిన శిక్ష

- కెవిపిఎస్ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

చిత్తూరు జిల్లా, నగరి మండలం, తడకపేటలో దళితులపై దాడి చేయడమే కాకుండా వారి వాహనాలను తగులబెట్టిన అగ్రకులస్తులపై చర్యలు తీసుకోవాలని, దళితులకు రక్షణ కల్పించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఒ నల్లప్ప, అండ్ర మాల్యాద్రి శనివారం ప్రకటన విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలో ఉందనే అహంకారంతో దళితులను గ్రామం వదిలి వెళ్లిపోవాలని ఆంక్షలు విధించారని పేర్కొన్నారు. వివాదం సద్దుమణిగిన అనంతరం కూడా దళితుల పిల్లల్ని పాఠశాలకు రాకూడదని బయటకు పంపడం, గుడిలోకి రాకూడదంటూ రకరకాల పద్ధతుల్లో ఆంక్షలు విధించడం దుర్మార్గమన్నారు. మహిళలకు రక్షణ కరువైందన్నారు. ఆ గ్రామంలో దళితులపై వివక్ష చూపడాన్ని తప్పుబట్టారు. అగ్రకులస్తుల దాడిలో గాయాలపాలై చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. సమస్యలను రాజకీయాలకు ముడిపెట్టి దళితులకు, మహిళలకు రక్షణ కల్పించడంలో పోలీసులు విఫలమయ్యారని తెలిపారు. అధికారులు జోక్యం చేసుకుని, బాధ్యులపై కేసులు నమోదు చేసి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

6 నుంచి స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ ఐపిఒ

- రూ.700 కోట్ల టర్నోవర్ లక్ష్యం
- రూ.130 కోట్లతో మరో తయారీ ప్లాంట్
- ఎంఎ నాగేశ్వర్ రావు వెల్లడి

ప్రజాశక్తి - హైదరాబాద్

స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ జనవరి 6 నుంచి ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ)కు రానుంది. ఈ ఇష్యూ 8తో ముగియనుంది. రూ.10 ముఖ విలువ కలిగిన ఈక్విటీ ధరల శ్రేణిని రూ.133-రూ.140గా నిర్ణయించింది. ఒక్క లాట్‌లో కనీసం 107 షేర్లకు బిడ్ వేయాల్సి ఉంటుంది. ఈ ఇష్యూ ఆఫర్ ఫర్ సేల్ ద్వారా రూ.210 కోట్ల నిధులు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నిధులను యంత్రాలు, పరికరాల కొనుగోలు, అప్పుల చెల్లింపులు, సబ్సిడరీ అయిన ఎస్2 ఇంజినీరింగ్ ఇండస్ట్రీ ప్రైవేట్ లిమిటెడ్‌లో పెట్టుబడులు, వ్యూహాత్మక పెట్టుబడులు, సాధారణ కార్పొరేట్ అవసరాల కోసం వినియోగించనున్నట్లు ఆ సంస్థ వెల్లడించింది.

శనివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ మేనేజింగ్ డైరెక్టర్ నాగేశ్వర రావు కందుల, చీఫ్ ఫైనాన్సియల్ ఆఫీసర్ అంజనేయులు పాతూరి మాట్లాడుతూ.. గడిచిన ఐదేళ్లలో తమ కంపెనీ టర్నోవర్ ప్రతీ ఏడాది సగటున 25 శాతం వృద్ధిని సాధించిందన్నారు. వచ్చే ఐదేళ్లలోనూ ఇదే స్థాయి పెరుగుదల ఉండొచ్చన్నారు. గడిచిన 2023-24లో రూ.497 కోట్ల రెవెన్యూ నమోదు చేసిందన్నారు. ఇంతక్రితం 2021-22లో రూ.240 కోట్ల టర్నోవర్ ఉందన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.650-700 కోట్ల టర్నోవర్ చేరే అవకాశాలున్నాయన్నారు. గడిచిన ఏడాదిలో రూ.60 కోట్ల నికర లాభాలు సాధించామన్నారు. వచ్చే రెండు, మూడేళ్లలో మూడు రెట్ల టర్నోవర్ పెరగొచ్చన్నారు.

గతేడాది ఎగుమతుల వాటా 0.5 శాతంగా ఉందని.. జపాన్ కంపెనీ ఎజిఐతో ఒప్పందం ద్వారా ఈ ఏడాది 20 శాతానికి పెరగొచ్చన్నారు. వచ్చే ఐదేళ్లలో ఎగుమతుల వాటాను 50 శాతానికి చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. హైదరాబాద్ సమీపంలో మోతుపల్లి దగ్గరలో 36 ఎకరాల్లో తమ 10వ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. తొలి విడతలో మూడు లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో అందుబాటులోకి తేనున్న ప్లాంట్ కోసం రూ.130 కోట్ల పెట్టుబడుల వ్యయం చేయనున్నామన్నారు.

వచ్చే 15 నెలల్లో ఇది నిర్వహణలోకి రానుందన్నారు. ఈ సమావేశంలో ఆ కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కట్రగడ్డ మోహన్ రావు, మోతిలాల్ ఓస్వల్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్ తన్మయ్ జగ్దాలే పాల్గొన్నారు.

ఏకాదశికి టిటిడి భారీ ఏర్పాట్లు

ప్రజాశక్తి - తిరుపతి సిటీ

వైకుంఠ ఏకాదశికి భారీ ఏర్పాట్లు చేస్తున్నామని, యాత్రికులు సంయమనంతో టోకెన్లు పొంది స్వామివారిని దర్శించుకోవాలని టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు అన్నారు. టిటిడి అధికారులు, మున్సిపల్ అధికారులు, పోలీసు అధికారులతో కలిసి రామచంద్ర పుష్కరిణి వద్ద జరుగుతున్న ఏర్పాట్లను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో చైర్మన్ మాట్లాడుతూ.. ఈ నెల 10, 11, 12 తేదీలకు సంబంధించి జనవరి తొమ్మిదవ తేదీ ఉదయం ఐదు గంటల నుంచి 1.20 లక్షల టోకెన్లు జారీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఇందుకోసం తిరుపతిలోని ఎనిమిది కేంద్రాలలో 90 కౌంటర్లు, తిరుమలలో నాలుగు కౌంటర్లు కలుపుకుని మొత్తం 94 కౌంటర్లలో టోకెన్లు మంజూరు చేస్తామని చెప్పారు. తిరుమల స్థానికుల కొరకు తిరుమల బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఓ ఎం.గౌతమి, సివిఎస్ఒ శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ ఎన్ మౌర్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కేబుల్ టివి ఆపరేటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేకంగా తయారు చేయించిన దాదాపు రూ. ఐదు లక్షల విలువైన వెండి పాదుకలు, వెండి కిరీటం, వరదహస్తం, కటి హస్తం మరికొన్ని ఆభరణాలను విరాళంగా చైర్మన్‌కు అందజేశారు.

కొటాక్ మహీంద్రాలో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌కు వాటాలు

- ఆర్‌బిఐ ఆమోదం

న్యూఢిల్లీ : కొటాక్ మహీంద్రా బ్యాంక్, ఎయు ఎస్ఎఫ్‌బి, కాపిటల్ ఎస్ఎఫ్‌బిలో 9.50 శాతం వాటాను హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ గ్రూపు స్వాధీనం చేసుకోవడానికి ఆర్‌బిఐ ఆమోదం తెలిపింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఈ బ్యాంకుల్లో పెట్టుబడి పెట్టాలని భావించినప్పటికీ, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ గ్రూప్ సంస్థల సమగ్ర హోల్డింగ్ నిర్ణీత పరిమితి 5 శాతం కంటే ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, పెట్టుబడి పరిమితుల పెంపు కోసం ఆర్‌బిఐ ఆమోదం కోసం దరఖాస్తు చేసుకోవాల్సి వచ్చింది. ఆర్‌బిఐ ఉత్తర్వుల మేరకు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ తన గ్రూప్ సంస్థలయిన హెచ్‌డిఎఫ్‌సి మ్యూచువల్ ఫండ్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ, హెచ్‌డిఎఫ్‌సి ఇఆర్‌జిఒ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ, హెచ్‌డిఎఫ్‌సి పెన్షన్ ఫండ్ మేనేజ్‌మెంట్ తదితర సంస్థలు పైన పేర్కొన్న బ్యాంకులలో 9.50 శాతం మించకుండా ఉండేలా చూసుకోవాల్సి ఉంటుంది.

హెచ్‌డిఎఫ్‌సి ఎంఎఫ్ నుంచి 25 కొత్త శాఖలు

ముంబయి : దేశంలో 25 నూతన శాఖలను ప్రారంభించనున్నట్లు హెచ్‌డిఎఫ్‌సి మ్యూచువల్ ఫండ్ వెల్లడించింది. సంస్థ తన పరిధిని విస్తరించేందుకు, మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడిని మరింత అందుబాటులోకి తెచ్చేందుకు కొనసాగుతున్న ప్రయత్నాలలో ఈ శాఖల ఏర్పాటు ఓ భాగమని తెలిపింది. ఈ విస్తరణ ద్వారా దేశంలో 250 శాఖలకు పెరగనున్నాయని హెచ్‌డిఎఫ్‌సి ఎఎంసి లిమిటెడ్ ఎండి, సిఇఒ నవనీత్ మునోత్ పేర్కొన్నారు.

UJJIVAN SMALL FINANCE BANK
Build a Better Life

రుణాల్లో 10 శాతం వృద్ధి

- ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ వెల్లడి

కోల్‌కతా : ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఏడాదికేడాదితో పోల్చితే 2024 రుణాల జారీలో 10 శాతం వృద్ధితో రూ.30,466 కోట్లకు చేరింది. డిసెంబర్ ముగింపు నాటికి బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 2.7 శాతానికి పెరిగాయి. ఇంతక్రితం ఏడాది జిఎన్‌పిఎ 2.1 శాతంగా ఉంది. 2024 డిసెంబర్ ముగింపు నాటికి సంస్థ మైక్రోఫైనాన్స్ పోర్టుపోలియో రుణాలు రూ.13,663 కోట్లకు తగ్గాయని ఆ సంస్థ వెల్లడించింది. ఇంతక్రితం ఏడాది ముగింపు నాటికి ఈ రుణాలు రూ.15,471 కోట్లుగా నమోదయ్యాయి. బ్యాంక్ డిపాజిట్లు ఏడాదికేడాదికి 16 శాతం పెరిగి రూ.34,496 కోట్లుగా చోటు చేసుకున్నాయి.

సంపాదకీయం

విశ్వ మానవత!

విజ్ఞానం వికసించి... కట్టుబాట్లను, అడ్డుగోడలను, కుల మతాల సంకెళ్లను బద్దలు కొట్టాల్సిన చోట, కులవివక్ష కాలకూట విషంలా, కరుడుకట్టిన ఉన్మాదంలా మరుగుతోంది. కుల వ్యవస్థ హిందూ సమాజంలో వేళ్లూనుకుని వున్న పెద్ద రుగ్మత. విజ్ఞానం పెరిగేకొద్దీ అజ్ఞానం, అసమానతలు, వివక్షతలు దూరం కావాలి. అనాగరిక భావజాలాన్ని దూరం చేయాలి. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వంటి అత్యాధునిక సాంకేతికతతో పోటీ పడుతున్న కాలంలోనూ కుల వివక్ష వెంటాడుతోంది. ఇవి మనిషి శక్తియుక్తుల్ని, ఆత్మవిశ్వాసాన్ని నాశనంచేసే మారణాయుధాలు. అణగారిన కులాల ఉన్నతికి అతి పెద్ద అడ్డుగోడలు. 'నిమ్న జాతుల కన్నీటి నీరదములు/ పిడుగులై దేశమును కాల్చివేయున'ంటూ చాతుర్వర్ణ వ్యవస్థపై నిప్పులు చెరిగాడు జాషువా. దేశంలో కులగజ్జి నరనరానా జీర్ణించుకుపోయి వుంది. పేదరికం వెంటాడుతున్నా... అరిసే ఆకల్ని, ఎగసే డొక్కల్ని తొక్కిపెట్టి, రేయింబవళ్లు కష్టపడి ఉన్నత విద్యా సంస్థల్లో సీటు సంపాదించే వరకూ ఎదిగినా.. పేరెన్నికగన్న ఉన్నత విశ్వవిద్యాలయాలు, ముంబాయి ఐఐటీ వంటి విద్యాసంస్థల్లోనూ కులం పేరుతో దూషణలు, అవమానాలు, వేధింపులు తప్పడంలేదు. చదువులో చూపే ఆత్మవిశ్వాసం, వివక్షను ఎదుర్కోవడంలో చూపలేక ఆత్మహత్యలకు పాల్పడే విషాద సంఘటనలు అనేకం. ఈ కులవివక్ష విద్యార్థులకే కాదు...ప్రొఫెసర్ల స్థాయిలోనూ తప్పడంలేదు.

'సత్యాలను వాస్తవాల నుంచి గ్రహించాలి' అంటారు మావో సేటుంగ్. కులం కేన్సర్‌లా పట్టణాల్లోని విద్యాధికుల్లోకీ పాకింది. ఈ కులం కేన్సర్ భారతీయులు, ముఖ్యంగా తెలుగువారు అడుగుపెట్టిన ప్రతిచోటా వ్యాపించింది. ఈ జాడ్యం కులాల పేరుతో హాస్టళ్ల నుంచి కులసంఘాలు, మ్యాట్రిమోనియల్స్ నిర్వాహణ వరకూ వెళ్లింది. అభివృద్ధి చెందుతున్న ఆధునిక భారతదేశం ఎటువైపు పయనిస్తోంది? ఆముక్తమాల్యదలోని మాల దాసరి బతికిన మధ్యయుగాల్లోకా? శూద్ర శంభూకుని నరికివేసిన త్రేతాయుగం వైపా? ఏకలవ్యుని బొటన వేలును ఖండించుకునేలా చేసిన ద్వాపర యుగం వైపా? నిజాలు చెప్పిన లోకాయతుల గ్రంథాలను బూడిద కుప్పలుగా చేసిన రోజుల్లోకా? ఎటు పయనిస్తున్నాం? అన్నదే ప్రశ్న. మానవ వికాసం పరిఢవిల్లాల్సిన స్కూళ్లు, కాలేజీలు, యూనివర్శిటీల్లోనూ కులాల కుంపటి నిత్య అగ్నిహోత్రంలా రాజుకుంటూనే వుంది. తాజాగా... దేశంలోని ఉన్నత విద్యా సంస్థల్లో కుల వివక్షను అంతమొందించేందుకు తీసుకున్న చర్యల గురించి, దేశంలోని అన్ని యూనివర్సిటీల నుంచి సమాచారాన్ని సేకరించి సమర్పించాలని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి)ని సుప్రీంకోర్టు ఆదేశించింది. కుల వివక్ష కారణంగా ఆత్మహత్య చేసుకున్న హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిశోధక విద్యార్థి రోహిత్ వేముల కేసు విచారణ సందర్భంగా ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. గతంలో జైళ్లలో ఖైదీలకు పనులు కేటాయించడంలోనూ కులవివక్ష చూపడం సరికాదని, రాజ్యాంగ విరుద్ధమని సుప్రీం స్పష్టం చేసింది.

సాంఘిక సమానత అన్న భావం మత రాజకీయాలకు పూర్తి వ్యతిరేకం. సామాజిక అసమానతలు సహజమైనవని ప్రజలను నమ్మించేందుకు మతోన్మాదులు అనేక రూపాల్లో ప్రయత్నిస్తున్నారు. వివక్ష అనేది నయం చేయవలసిన వ్యాధి. విద్య, అవగాహన మాత్రమే దానికి విరుగుడు. పోగొట్టుకున్న హక్కులను పోరాడి నిలబెట్టుకోవాలి. కుల మత మూఢ విశ్వాసాలతో కరుడుగట్టిన మానవ మెదళ్లలో అభ్యుదయకర ఆలోచనల విత్తనాలు మొలిపించాలి. 'రక్తధారలే ఉదయతారలై/ వికసించులే ఆత్మగౌరవం' అంటారు ఓ దళిత కవి. కుల నిర్మూలన జరగనిదే, కులతత్వం నాశనం గాదు. కులతత్వం నాశనం గానిదే, భారతజాతిలో ఐకమత్యం రాదు. అంటరానితనం మంట గలవనిదే, ఒక జాతిగా మనలేము. 'అంధ కుల మత విశ్వాసాలకు సమాధి/ మానవ మేధ వికాసానికి పునాది' అంటాడో కవి. కుల మత ధర్మాల పేరిట సృష్టించిన బొమ్మజెముళ్లు, మనువాదులు కట్టిన మట్టి గోడల సరిహద్దులు విధ్వంసం కావాలి. ఆ శిథిలాల నుంచి సరికొత్త నాగరికత, మానవీయత, సమానత ఉద్భవించాలి. అప్పుడే విశ్వమానవ సమానత వర్ధిల్లుతుంది.

మహనీయుల మాట



జ్ఞానాన్ని అందించే మాటలు ఆభరణాల కంటే గొప్పవి.

- బేగం హజరత్ మహల్

విహెచ్‌పి విష ప్రచారం - వాస్తవాలు

విశ్లేషణ

దేవాలయాల ఆస్తుల్ని అన్యమతస్తులు ఆక్రమించుకుంటే తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. స్వమతస్తులు ఆక్రమించుకుంటే న్యాయం, అన్య మతస్తులైతేనే అన్యాయం అన్నది విహెచ్‌పి వాదనగా కనిపిస్తున్నది. దేవాలయాలు, మసీదులు, చర్చిల భూములపై కొన్ని చోట్ల అనేక దశాబ్దాల నుండి పేదలు జీవిస్తున్నారు. ఆ భూములు తిరిగి దేవాలయాలకు గాని, మసీదులకు గాని కావాలనుకుంటే ఆక్రమణదారులైన ధనవంతులను తొలగించవచ్చు, పేదలకి తగు విధంగా పునరావాసం కల్పించి ఆ భూముల్ని స్వాధీనం చేసుకోవచ్చు. కానీ అన్యాక్రాంతాన్ని మతంతో ముడిపెట్టడం ద్వేషం తప్ప మతం మీద ప్రేమ కాదు.

విహెచ్‌పి వాదనలు ఆధునిక ప్రపంచానికి తగినవి కావు. అహేతుకమైన భావోద్వేగాలను రెచ్చగొట్టి అనవసర విషయాలపై చర్చ రేపి విద్వేషాలను రగల్చడమే వారి లక్ష్యంగా ఉంది. ఏ నాగరిక దేశంలోనైనా మైనారిటీలకు రక్షణగా నిలవాలి. ఇతర దేశాల్లో హిందువులు మైనారిటీలుగా ఉన్నారు. అక్కడ వారికి భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం. అయితే, ఆ విధంగా డిమాండ్ చేసే నైతిక హక్కు ఉండాలంటే ఇక్కడ మనం మైనారిటీలకు రక్షణ కల్పించాలి. వారి పట్ల ద్వేష భావం రెచ్చగొట్టి దాడులకు పాల్పడితే ఇతర దేశాల్లోని హిందూ మైనారిటీల రక్షణను డిమాండ్ చేసే హక్కు ఎక్కడుంటుంది? దక్షిణాఫ్రికాలో గాంధీ ఎందుకు పోరాడారు? అక్కడ భారతీయుల పట్ల వర్ణ వివక్ష ఉంది కనుక పోరాడారు. ఇప్పుడు బంగ్లాదేశ్‌లో హిందువుల పట్ల చూపుతున్న వివక్షను ప్రశ్నిస్తున్నాం. ఇప్పుడు నిజానికి కావలసింది విద్వేష రాజకీయాలు కాదు, మత సామరస్య రాజకీయాలు. అప్పుడే దేశ ఐక్యతకు, ఆర్థిక పురోగమనానికి గ్యారంటీ ఏర్పడుతుంది.



బి.వి.రాఘవులు

విశ్వ హిందూ పరిషత్ వారు ఇటీవల ఒక కరపత్రం విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఒక పద్ధతి ప్రకారం మత వైషమ్యాన్ని రెచ్చగొట్టే ఉద్దేశం దాని వెనుక ఉన్నట్టు మనకు కనిపిస్తుంది. ఈ మధ్య కాలంలో ముందుకొచ్చిన కొన్ని వివాదాలను వారు ఇందుకు ఉపయోగించుకోవాలని చూస్తున్నారు. తిరుపతి లడ్డూ ప్రసాదం తయారీ గురించిన వివాదాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తగ్గినా విహెచ్‌పి మాత్రం కొనసాగిస్తున్నది. ఇప్పుడు దేవాలయాలను హిందూ సమాజానికి అప్పగించాలని, హిందూ దేవాలయాల్లో వివిధ పనుల్లో ఉన్న హైందవేతర ఉద్యోగులందరినీ తొలగించాలని, హిందూ దేవాలయాల పరిసర ప్రాంతాల్లో హైందవేతర వ్యక్తులు నడిపే దుకాణాలను మూసివేయాలని, దేవాలయ ఆదాయాన్ని ప్రజోపయోగ పనులకు మాత్రమే ఖర్చు చేయకూడదని, ఇలా రకరకాల వివాదాలను రెచ్చగొట్టడానికి ప్రచారం ప్రారంభించింది.

ప్రస్తుతం రాష్ట్రంలో పాలకవర్గ పార్టీల రాజకీయ వైఖరులు కూడా ఈ ప్రయత్నాలకు ఊతమిస్తున్నాయి. మతోన్మాద శక్తులకు అనుకూల వాతావరణాన్ని కల్పిస్తున్నాయి. ప్రభుత్వ శక్తిని, సహకారాన్ని, ఆర్థిక వనరుల్ని వినియోగించుకొని మరింత బలపడేందుకు మతోన్మాద శక్తులు ప్రయత్నిస్తున్నాయి. ఈ మధ్యనే జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బిజెపికి ఎదురుదెబ్బ తగలడంతో ఇప్పుడు దేశమంతటా ఈ వ్యూహాన్ని మరింత సిస్టమేటిక్‌గా అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నాయి. ఈ శక్తుల కార్యకలాపాల వలన ఇన్నాళ్ళూ సామరస్య వాతావరణంలో కొనసాగిన రాష్ట్రానికి నేడు మతతత్వ ప్రమాదం పొంచి ఉంది.

ఈ నేపథ్యంలో విహెచ్‌పి చేస్తున్న కొన్ని వాదనల సంబద్ధతను పరిశీలిద్దాం.

దేవాలయ వ్యవహారాల్లో ప్రభుత్వం జోక్యం చేసుకోవడం రాజ్యాంగ విరుద్ధం అంటూ విహెచ్‌పి వాదిస్తోంది. రాజ్యాంగంలో మత స్వేచ్ఛకు సంబంధించి నాలుగు అధికరణలు ఉన్నాయి. 25వ అధికరణం ప్రకారం ఏ పౌరునికైనా తనకు నచ్చిన మతాన్ని అనుసరించేందుకు, అనుసరించకుండా ఉండేందుకు వ్యక్తిగతమైన స్వేచ్ఛ ఉంటుంది. 26వ అధికరణం సమూహానికి సంబంధించి ఉమ్మడి మత హక్కును నిర్వచించింది. ఆ సమూహం ఆచరించే మతాచారాలను, విధివిధానాలను వారు రూపొందించుకునే హక్కు వారికి ఉంది. 27వ అధికరణం మతం పేరుతో ప్రజల నుండి ఏ విధమైన పన్నులనూ వసూలు చేయకుండా నిషేధించింది. 28వ అధికరణం మతానికి సంబంధించి విద్యా సంస్థల్ని ఏర్పాటు చేసుకోడానికి హక్కునిచ్చింది.

మత హక్కు అంటే ఎటువంటి పరిమితులూ లేని హక్కుగా అనుకోరాదని రాజ్యాంగం నిర్దేశించింది. కోర్టులు కూడా పలుసార్లు చెప్పాయి. సమాజానికి సంబంధించిన భద్రతకు భంగం లేకుండా, ప్రజల ఆరోగ్యానికి, ప్రాణాలకు భంగం లేకుండా, సమాజ నైతిక విలువలకు భంగం లేకుండా మత హక్కు కలిగి ఉండొచ్చు. ఒక మతం హక్కు పేరుతో ఇతర మతస్తులకు ఇబ్బంది కలిగించకూడదు. ఉదాహరణకు దీపావళికి టపాసులు కాలుస్తాం. పబ్లిక్ ఆర్డర్‌కు భంగం కలిగించకుండా మాత్రమే కాల్చుకోవచ్చు. మసీదుల్లో మైకులు పెడతారు. ఆ మైకులను ఫలానా సమయాల్లో మాత్రమే వినియోగించాలని, ఫలానా మోతాదు శబ్దంలోనే వాడాలని నిబంధన ఉంటుంది. మత సాంప్రదాయం ప్రకారం దేవాలయాల దగ్గర జంతు వధ చేస్తానంటే కుదరదు. సంప్రదాయాల పేరుతో సమాజానికి చేటు తెచ్చే కార్యకలాపాలను కొనసాగించడం హక్కుగా పరిగణించ కూడదు.

ముస్లింలు, క్రైస్తవులు నడిపే వాటిలో ప్రభుత్వం జోక్యం చేసుకోదు కాని హిందువుల దేవాలయాల విషయంలోనే జోక్యం చేసుకుంటుందని, దేవాలయాలు స్వతంత్రంగా నడవాలే తప్ప వాటిలో ప్రభుత్వ ప్రమేయం ఉండకూడదన్నది మరో వాదన. ఈ వాదనలో పస లేదని చారిత్రికంగా పరిశీలిస్తే తేటతెల్లమౌతుంది. చారిత్రికంగా దేవాలయాల మీద రాజులు, జమీందారులు అజమాయిషీ చేశారు. నిధులను, భూములను సమకూర్చారు. మసీదులు కూడా నవాబుల, జమీందారుల పెత్తనం కిందనే నడిచేవి. గురుద్వారాలు పాలకుల నిర్వహణలోనే నడిచాయి.

బ్రిటిష్ వలసదార్లు పాలకులయిన తర్వాత, ప్రార్ధనా మందిరాల నిర్వహణకు అనేక చట్టాలు చేశారు. స్వతంత్రం వచ్చాక భారత ప్రభుత్వం ఎండోమెంట్ చట్టం తెచ్చింది. వక్ఫ్ చట్టం వచ్చింది. గురుద్వారాలకు చట్టం చేసింది. చర్చిలను ఎక్కడ నిర్మించాలన్నా ప్రభుత్వ అనుమతి తప్పనిసరి. హిందూ మతం తప్ప మిగిలిన మతాల విషయంలో ప్రభుత్వ ప్రమేయం ఏమీ లేదు అన్న వాదన వాస్తవం కాదు.

తిరుపతి దేవస్థానం చరిత్రను చూస్తే ఏ కాలంలో ఏ ప్రభుత్వాల ప్రమేయం ఏవిధంగా ఉన్నదో తెలుస్తుంది. అక్కడ దేవాలయాన్ని తొలుత నిర్మించిన రాజు తొండమానుడు. ఆ తర్వాత చోళులు, వారి తర్వాత పాండ్యులు, పల్లవులు దేవాలయాన్ని ఆదరించి అభివృద్ధికి తోడ్పడ్డారు. ఆ తర్వాత మరాఠా ప్రభువులు మొదటిసారిగా ప్రాథమికమైన పాలనా చట్రాన్ని ఏర్పరిచారు. రామానుజాచార్యులు జీయర్ మఠం స్థాపించి పూజారులకు ఆగమ విధుల్లో శిక్షణ ఇచ్చారు. ఆ పద్ధతులు నేటికీ కొనసాగుతూనే వున్నాయి. నిజాం సర్కార్ దేవస్థానం నిర్వహణకు ఆ కాలంలోనే ఐదు వేల రూపాయలు మంజూరు చేసింది. బ్రిటిష్ పాలకులు కొన్ని చట్టాలను తీసుకొచ్చారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టిటిడి పరిపాలనకు చట్టాలను రూపొందించింది.

ప్రార్ధనా మందిరాల విషయంలో ప్రభుత్వ ప్రమేయం రాజ్యాంగ లౌకిక విలువలకు అనుగుణంగా ఉండాలి. మత క్రతువులు, విధానాల విషయంలో ప్రభుత్వ ప్రమేయం లేకుండా రాజ్యాంగం పరిమితులు విధించింది. అదే సమయంలో లౌకిక అంశాల విషయంలో మత ప్రమేయం ఉండకుండా కూడా అదే రాజ్యాంగం నిర్దేశించింది. అదే సందర్భంలో రూల్ ఆఫ్ లా మాకు వర్తించదు అని ఏ మతస్తులూ అనుకోరాదు. కాని ఇప్పుడు హిందూత్వ మతోన్మాదులు మతానికి, రాజ్యానికి తేడా లేకుండా చెరిపివేయాలని ప్రయత్నిస్తున్నారు. ఇది తిరోగమన ధోరణి.

చిన్న చిన్న ప్రార్ధనా స్థలాలకు, అవి దేవాలయాలు కాని, మసీదులు కాని, చర్చిలు కానీ ఆ పరిమిత ప్రాంతంలో ఉండే భక్తులు మాత్రమే సందర్శించుకునే వాటికి అక్కడి కమ్యూనిటీలే ఉమ్మడిగా కూర్చుని వాటి నిర్వహణకు కమిటీలను ఎన్నుకోవడం సాధ్యపడుతుంది. అదే తిరుమల వంటి పెద్ద పెద్ద దేవాలయాల విషయంలో, వాటికి ఎక్కడెక్కడి నుంచో భక్తులు వస్తూంటారు. అటువంటి దేవాలయాల విషయంలో ప్రభుత్వం తప్పకుండా బాధ్యత తీసుకుని నిర్వహణకు పాలక మండళ్ళను ఏర్పాటు చేయక తప్పదు.

క్షేత్ర స్థాయిలో అన్ని ప్రార్ధనా మందిరాల మీద ప్రభుత్వ నియంత్రణ కనిపించదు. వ్యక్తులు నిర్మించుకుని నిర్వహించుకునే ప్రార్ధనా మందిరాలు వారి అభీష్టం మేరకు సాగుతుంటాయి. అలాగే గ్రామం, బస్తీలలో కమ్యూనిటీలు ఏర్పాటు చేసుకునే స్థానిక ప్రార్ధనా మందిరలాలో వారు ఎన్నుకునే లేదా నియమించుకునే బృందాలు నిర్వహించుకుంటాయి. వాటిల్లో ప్రభుత్వ జోక్యం ఉండదు. ఎటొచ్చీ ప్రభుత్వ నిర్వహణకు అప్పగించే ప్రార్ధనా మందిరాలకు సంబంధించిన లౌకిక విషయాలలో మాత్రమే ప్రభుత్వం ప్రమేయం పెట్టుకుంటుంది. దీనికి భిన్నంగా ఏ పాలక పార్టీ అయినా వ్యవహరిస్తే మన రాజ్యాంగం యొక్క లౌకిక స్ఫూర్తికి భిన్నంగా ఆ పార్టీ వ్యవహరించిందని మాత్రమే భావించాలి. దానిని ప్రశ్నించాలి.

హిందూ దేవాలయాల బోర్డుల్లోకి అన్య మతస్తుల్ని నామినేట్ చేస్తున్నారని, తద్వారా హిందూ మతం మీద అన్య మతస్తుల పెత్తనం పెరుగుతోందని, ఇది హిందూ మతం మీద సాగుతున్న కుట్ర అని విహెచ్‌పి వాదిస్తోంది. ఒకవేళ స్వార్ధపర రాజకీయ కారణాలరీత్యా అధికార పార్టీలు ఒకర్నో ఇద్దర్నో ఎక్కడైనా హిందూయేతరులను నామినేట్ చేసివున్నా, దానివల్లే అన్యమతస్తుల పెత్తనం పెరిగిపోతుందని రెచ్చగొట్టడం సరి కాదు. ఎందుకంటే మత విషయిక కార్యకలాపాల్లో జోక్యం చేసుకోడానికి బోర్డుకు ఏ అధికారమూ లేదు. పూజా విధానాలు, ఆచారాలు, నియమాలు అన్నీ ఆ మతానికి చెందిన పండితుల, ఆగమశాస్త్ర నిపుణుల సూచనల మేరకే అమలు జరుగుతాయి. మత కార్యకలాపాలతోబాటు దేవాలయ నిర్వహణకు సంబంధించిన లౌకిక విషయాలు-అంటే దేవాలయాల ఆస్తుల నిర్వహణ, ఉద్యోగుల నియామకం, నియంత్రణ, దేవాలయ ట్రస్టు పరిధిలో సత్రాలు, తోటలు, ఆస్పత్రులు, విద్యాలయాలు వంటివి నిర్వహించడం, భక్తులకు వసతులు కల్పించడం, రవాణా ఏర్పాట్లు, సెక్యూరిటీ వంటివి-పర్యవేక్షించడమే దేవాలయ బోర్డుల, ట్రస్టుల విధి. ఈ విధులకు మత విశ్వాసంతో నిమిత్తం లేదు.

యాజమాన్య విధులలో అన్య మతస్తులుంటే అవినీతి జరుగుతుందని విహెచ్‌పి అంటున్నది. అవినీతికి మతంతో ముడి పెట్టడం అర్థం లేనిది. హిందూ విశ్వాసులు దేవాలయ నిధుల్ని దుర్వినియోగం చేసిన సందర్భాలు లేకపోలేదు. ముస్లిం, క్రైస్తవ, సిక్కు ప్రార్ధనా మందిరాల విషయంలో కూడా ఇదే వర్తిస్తుంది. నిజానికి దేవాలయాలకు పాలక మండళ్ళు ఏర్పడక ముందు కూడా అవినీతి, దుర్వినియోగం జరిగిన సందర్భాలు అనేకం ఉన్నాయి. సిక్కు గురుద్వారాలలో మహంతుల అవినీతికి వ్యతిరేకంగా 20వ శతాబ్దం ప్రారంభంలోనే పెద్ద ఉద్యమం జరిగింది.

దేవాలయ ఉద్యోగుల్లోని హిందువేతరులను తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. మత ప్రమేయం లేని ఇతర పనులు దేవాలయ నిర్వహణలో చాలానే ఉంటాయి. ఇది లౌకిక విధానానికే గాక, మానవత్వానికి, ఇంగిత జ్ఞానానికి కూడా విరుద్ధం. చదువుకు, రోగానికి, రవాణాకు, పారిశుధ్యానికి ఇలా అనేక పనులకు హిందువులే ఉండాలనడంలో సమంజసం, ఔచిత్యం ఏమిటి? ఈ పనులకు, మతానికి ఏ సంబంధం లేదు. ఈ పనులలో నైపుణ్యం, నిబద్ధత ఉండేవారెవరైనా సరిపోతుంది. దేవాలయాల్లో వినియోగించే పదార్థాలు, పరికరాలు, సేవలు ఇలా అనేక విషయాలలో ఒక వ్యక్తి శ్రమ ఉందని చెప్పలేము. కులం, మతం, భాష, ప్రాంతం, రంగు బేధాలను విడదీయలేనంతగా ప్రపంచ శ్రామికుల పని ఇమిడి ఉంటుంది. వాటినే ఈరోజు వినియోగిస్తున్నాము. దీనివల్ల ఏ మతం మైలబడిపోవడం లేదు. ఈ ఇంగితజ్ఞానం కూడా విహెచ్‌పిలో లోపించడం విడ్డూరం. అందుకే దేవాలయాల్లో గాని, చర్చిల్లో గాని, మసీదుల్లో గాని లౌకిక విషయాల్లో మత ప్రసక్తి చొప్పించడం మంచిది కాదు. పవిత్రతను కాపాడే పేరుతో హైందవేతరులను నిరోధించడం ఫాసిస్టు లక్షణం. పవిత్రత ఏదీ ఇందులో లేదు. రాజకీయమే వెనుక ప్రధానంగా కనపడుతోంది.

దేవాలయాల ఆస్తుల్ని అన్యమతస్తులు ఆక్రమించుకుంటే తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. స్వమతస్తులు ఆక్రమించుకుంటే న్యాయం, అన్య మతస్తులైతేనే అన్యాయం అన్నది విహెచ్‌పి వాదనగా కనిపిస్తున్నది. దేవాలయాలు, మసీదులు, చర్చిల భూములపై కొన్ని చోట్ల అనేక దశాబ్దాల నుండి పేదలు జీవిస్తున్నారు. ఆ భూములు తిరిగి దేవాలయాలకు గాని, మసీదులకు గాని కావాలనుకుంటే ఆక్రమణదారులైన ధనవంతులను తొలగించవచ్చు, పేదలకి తగు విధంగా పునరావాసం కల్పించి ఆ భూముల్ని స్వాధీనం చేసుకోవచ్చు. కానీ అన్యాక్రాంతాన్ని మతంతో ముడిపెట్టడం ద్వేషం తప్ప మతం మీద ప్రేమ కాదు.

టిటిడి ధనాన్ని కేవలం ధర్మ ప్రచారానికి మాత్రమే ఖర్చు చేయాలి అంటున్నారు. ఏకంగా ఒక పెద్ద పట్టణమే తిరుమల దేవాలయాన్ని నిర్వహించడానికి, వచ్చే, పోయే భక్తులకు వసతులు కల్పించడానికి అంకితమైపోయింది. అటువంటప్పుడు తిరుపతి పట్టణాభివృద్ధి బాధ్యతలో టిటిడి భాగం పంచుకోవడం, అక్కడి ప్రజల జీవన పరిస్థితులను మెరుగు పరచడానికి తోడ్పడడం, టిటిడిలో పని చేసే ఉద్యోగులకు హక్కులు, సౌకర్యాలు కల్పించడం - ఇందుకోసం దేవాలయ నిధుల నుండి ఖర్చు చేయడం పవిత్రతను, ధర్మాన్ని కాపాడటానికి తోడ్పడుతుందని, మానవ సేవే మాధవ సేవ అని హిందూ ధర్మం చెప్తున్నదన్న సోయి విహెచ్‌పికి లేదు.

మొత్తంగా చూసినప్పుడు విహెచ్‌పి వాదనలు ఆధునిక ప్రపంచానికి తగినవి కావు. అహేతుకమైన భావోద్వేగాలను రెచ్చగొట్టి అనవసర విషయాలపై చర్చ రేపి విద్వేషాలను రగల్చడమే వారి లక్ష్యంగా ఉంది. ఏ నాగరిక దేశంలోనైనా మైనారిటీలకు రక్షణగా నిలవాలి. ఇతర దేశాల్లో హిందువులు మైనారిటీలుగా ఉన్నారు. అక్కడ వారికి భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం. ఐతే, ఆ విధంగా డిమాండ్ చేసే నైతిక హక్కు ఉండాలంటే ఇక్కడ మనం మైనారిటీలకు రక్షణ కల్పించాలి. వారి పట్ల ద్వేష భావం రెచ్చగొట్టి దాడులకు పాల్పడితే ఇతర దేశాల్లోని హిందూ మైనారిటీల రక్షణను డిమాండ్ చేసే హక్కు ఎక్కడుంటుంది? దక్షిణాఫ్రికాలో గాంధీ ఎందుకు పోరాడారు? అక్కడ భారతీయుల పట్ల వర్ణ వివక్ష ఉంది కనుక పోరాడారు. ఇప్పుడు బంగ్లాదేశ్‌లో హిందువుల పట్ల చూపుతున్న వివక్షను ప్రశ్నిస్తున్నాం. ఇప్పుడు నిజానికి కావలసింది విద్వేష రాజకీయాలు కాదు, మత సామరస్య రాజకీయాలు. అప్పుడే దేశ ఐక్యతకు, ఆర్థిక పురోగమనానికి గ్యారంటీ ఏర్పడుతుంది.

/ వ్యాసకర్త సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు /

★

ఐదు దశాబ్దాల యుటిఎఫ్ మహా ప్రస్థానం

సందర్భం

రాష్ట్రంలో నేడు ఉపాధ్యాయులకు ఉన్న అనేక సౌకర్యాలు ఉపాధ్యాయ ఉద్యమం పోరాడి సాధించుకున్నవే. ఈ పోరాటాలను ఎ.పి యుటియఫ్ స్వతంత్రంగానూ, ఇతర సంఘాల తోను కలిసి నిర్వహించింది. అనేక ఉమ్మడి పోరాటాలను ముందుండి నడిపించింది.



యన్. కుమార్ రాజా

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) 17వ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలు జనవరి 5వ తేది నుండి 8వ తేది వరకు నాలుగు రోజులపాటు కాకినాడలో జరగనున్నాయి. ఎ.పి యు.టి.ఎఫ్ స్థాపించి 50 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో ఈ విద్యా వైజ్ఞానిక మహాసభలు స్వర్ణోత్సవ మహాసభలుగా ప్రాధాన్యత సంతరించుకోనున్నాయి. ఈ సందర్భంగా ఐదు దశాబ్దాల ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మహాప్రస్థానం గురించి క్లుప్తంగా మననం చేసుకుందాం.

1974 ఆగష్టు 10న ఆవిర్భవించిన ఎ.పి యు.టి.ఎఫ్ తెలుగు నాట ఉపాధ్యాయ ఉద్యమంలో నూతన మార్గదర్శనం చేసింది. అప్పటి వరకు ప్రాంతాల వారీగా, మేనేజ్‌మెంట్ల వారీగా, కేడర్ల వారీగా ఉన్న ఉపాధ్యాయ ఉద్యమాన్ని సంఘటితం చేస్తూ అన్ని మేనేజ్‌మెంట్లు, క్యాడరు ఉపాధ్యాయులను సంఘటిత పరచి రాష్ట్ర వ్యాప్త ఉపాధ్యాయ ఉద్యమ సంఘంగా యుటియఫ్ ఏర్పడింది. అధ్యయనం-అధ్యాపనం-సామాజిక స్పృహ కర్తవ్యాలుగా హక్కులు, బాధ్యతలు రెండు నేత్రాలుగా పని చేయాలన్నది యుటియఫ్ ఆశయం. ఈ ఆశయాలు, లక్ష్యాలు రాష్ట్రంలో ఉపాధ్యాయులందరికీ ఆదర్శమయ్యాయి. మార్గనిర్దేశం చేశాయి.

తొలి తరం నాయకత్వం త్యాగాలు, క్రమశిక్షణ, పోరాటాలు, నిర్మాణ పద్ధతులు, మహాసభలు సాధించిన ఘన విజయాలు యువ కార్యకర్తలను, ఉపాధ్యాయులను ఉద్యమంలోకి ఆకర్షించాయి. ఏ ఏటికాయేడు సంఘ సభ్యత్వం గణనీయంగా పెరిగి పాతికేళ్ళ నాటికే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో లక్ష ఇరవై వేల సభ్యత్వాన్నికి చేరుకొని 23 జిల్లాల్లో విస్తరించింది. ఈ 5 దశాబ్దాల నాటికి తెలంగాణ రాష్ట్రంలోని ముప్పై వేలకు పైగా సభ్యత్వంతో కలుపుకొని ఉభయ తెలుగు రాష్ట్రాల్లో లక్షా యాభై వేలు పైగా సభ్యత్వం దాటింది. 2014 తర్వాత ఏర్పడిన ప్రస్తుత నవ్యాంధ్రప్రదేశ్ లోని 26 జిల్లాలోనూ శాఖలు, లక్షకు పైగా సభ్యత్వంతో రాష్ట్రంలోనే అగ్రగామి ఉపాధ్యాయ సంఘంగా నిలిచింది. ఉపాధ్యాయ ఉద్యమంలో అతి పెద్ద ఉపాధ్యాయ సంఘంగా ఉపాధ్యాయ ఉద్యమానికే మార్గదర్శకంగా నిలిచింది.

రాష్ట్రంలో నేడు ఉపాధ్యాయులకు ఉన్న అనేక సౌకర్యాలు ఉపాధ్యాయ ఉద్యమం పోరాడి సాధించుకున్నవే. ఈ పోరాటాలను ఎ.పి యుటియఫ్ స్వతంత్రంగాను, ఇతర సంఘాల తోను కలిసి నిర్వహించింది. అనేక ఉమ్మడి పోరాటాలను ముందుండి నడిపించింది. ఉపాధ్యాయులకు రీగ్రూపింగ్ స్కేళ్ళ సాధన, ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కేళ్లు, ఎయిడెడ్ టీచర్లకు డైరెక్ట్ పేమెంట్, భాషా పండితులకు గ్రేడ్-1 స్కేలు, మున్సిపల్ టీచర్ల జీతాలు 010 పద్దుతో చెల్లింపు, ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్ల సాధన, అప్రెంటీస్ విధానం రద్దు, బదిలీల కౌన్సిలింగ్ విధానం, ఉమ్మడి సర్వీసు రూల్సు సాధన కోసం యుటియఫ్ స్వతంత్రంగాను, సమైక్యంగాను ఉపాధ్యాయ ఉద్యమాలలో అగ్ర భాగాన నిలిచి పోరాడింది. రాష్ట్రంలో కంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీం (సిపిఎస్) రద్దు కోరుతూ యుటియఫ్ విభిన్న పద్ధతుల్లో ఉద్యమాలు నేటికి కొనసాగిస్తూనే ఉన్నది.

యుటియఫ్ ఆవిర్భావం నుండి నేటి వరకు ప్రతి 3 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించిన పదహారు విద్యా వైజ్ఞానిక మహాసభలు సంఘ విస్తరణకు తోడ్పడ్డాయి. ఈ మహాసభల్లో పాలక, ప్రతిపక్ష నేతల ప్రసంగాలు, ప్రముఖ వక్తలు, సంఘ నాయకత్వం స్ఫూర్తిదాయక ప్రసంగాలు ఆహుతులైన యువ ఉపాధ్యాయులను ఆకర్షించి, అనేక ప్రాంతాల్లో ఉద్యమం విస్తరించడానికి దోహదపడింది. ఆశయ నిబద్ధత కలిగిన కార్యకర్తలు అధికంగా ఉన్నందున యుటియఫ్ దిన దిన ప్రవర్ధమానమైంది. యుటియఫ్ పుట్టుకకు, పెరుగుదలకు సుస్థిరతకు అవిశ్రాంత కృషి చేసిన, చేస్తున్న నాయకత్వం రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిల్లో ఉంది. సంఘ అభివృద్ధి, ఉపాధ్యాయ ఉద్యమ విస్తరణ లక్ష్యంగా స్వచ్ఛందంగా ఉపాధ్యాయ ఉద్యోగ విరమణ చేసి సంఘంలో హోల్‌టైమర్లుగా పనిచేస్తున్న నాయకత్వం వుంది. ఉపాధ్యాయులతో నిత్య సంబంధాలు కలిగి, నాయకత్వం కింద సుశిక్షుతులైన సైనికుల వలె పని చేస్తున్న జిల్లా, మండల, పట్టణ శాఖలు కార్యకర్తలే యుటియఫ్ అభివృద్ధికి ప్రధాన మూలం.

సంఘ అధికార పత్రికగా 'ఐక్య ఉపాధ్యాయ' 1975లో ప్రారంభించబడింది. ఇందులో ఉపాధ్యాయ విద్యా రంగ సమస్యలతో పాటుగా రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాల ద్వారా ఉపాధ్యాయులు చైతన్య వంతులయ్యారు. పత్రిక ద్వారా యుటియఫ్ చేసిన ఉద్యమాలు, పోరాటాలు, ప్రాతినిధ్యాలు సామాన్య ఉపాధ్యాయునికి సైతం చేరువయ్యాయి. సంఘ డైరీ తొలుత 1980లో ప్రారంభించబడింది. రాష్ట్రంలో వ్యాయామ ఉపాధ్యాయులకు వ్యాయామ అధ్యాపక దర్శిని ముద్రించబడింది. ఐక్య ఉపాధ్యాయ ప్రచురణల పేరుతో ప్రతి సంవత్సరం పదవ తరగతి విద్యార్థుల కోసం మోడల్ ప్రశ్నాపత్రాల పుస్తకాలు అందించబడుతున్నవి. అవి ఉపాధ్యాయుల, విద్యార్థుల అభిమానాన్ని చూరగొంటున్నాయి. యుటియఫ్ ఆధ్వర్యంలో 'అకడమిక్ సెల్' స్థాపించి విద్యా రంగంలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు ఉపాధ్యాయుల దృష్టికి తేవడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వానికి తగు సూచనలు చేస్తున్నది. ఉపాధ్యాయ సంక్షేమ పథకాన్ని ప్రకాశం, తూర్పుగోదావరి, నెల్లూరు తిరుపతి జిల్లాలలో ప్రారంభించి చనిపోయిన ఉపాధ్యాయ కుటుంబాలకు ఆసరాగా నిలబడుతున్నది.

యుటియఫ్ స్థాపించిన నాటి నుండి విద్యా రంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమిస్తునే ఉన్నది. సంఘ స్థాపన రోజుల్లో ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా అనేక రూపాలలో యుటియఫ్ నిరసన తెలిపింది. నిర్బంధ డిపాజిట్, నిర్బంధ రిటైర్మెంట్‌కు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించింది. ఈ పోరాటాల్లో సంఘ కార్యకర్తలు అనేక నిర్బంధాలకు గురయ్యారు. ఇటీవల వరకు జరిగిన సిపిఎస్ రద్దు పోరాటాల్లో సైతం యుటియఫ్ నాయకత్వం, కార్యకర్తలు అనేకమార్లు అరెస్టయ్యారు. 1976 నుండి శాసనమండలిలో యుటియఫ్ బలపరచిన పలువురు ఉపాధ్యాయ అభ్యర్థులు శాసనమండలి సభ్యులుగా ఎన్నియ్యారు. ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (పిడిఎఫ్)గా శాసనమండలిలో విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలను ప్రస్తావిస్తూ యుటియఫ్ ఉద్యమానికి అండగా ఉన్నారు. ఒక్క రూపాయి ఖర్చు పెట్టకుండా, ఉపాధ్యాయుల విరాళాలతో శాసన మండలికి ఎన్నికై అందరికి ఆదర్శంగా నిలిచారు.

యుటియఫ్ కృషి ఫలితంగా 2000 సంవత్సరంలో జాతీయ స్థాయిలో ఆల్ ఇండియా స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ (ఎస్‌టిఎఫ్‌ఐ) ఏర్పాటైంది. వివిధ రాష్ట్రాల ఉపాధ్యాయ సంఘాలతో జాతీయ స్థాయి ఉద్యమాల్లో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అగ్ర భాగాన నిలిచింది. నాటి నుండి యుటియఫ్ రాష్ట్ర నాయకత్వం ఎస్‌టిఎఫ్‌ఐ కీలక బాధ్యతలు నిర్వహిస్తూ జాతీయ స్థాయి విద్యారంగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తున్నది. ఇలా యుటియఫ్ ప్రస్థానంలో ఎన్నో మైలురాళ్ళు. ఇంతటి మహోన్నత ఉద్యమ చరిత్ర కలిగిన సంఘం ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ ఫెడరేషన్. ఈ స్వర్ణోత్సవ విద్యా వైజ్ఞానిక మహాసభల స్ఫూర్తితో...రాష్ట్రంలో భవిష్యత్ ఉపాధ్యాయ ఉద్యమ దిశా నిర్దేశం చేస్తూ మరింత చైతన్యంతో ముందుకు సాగనున్నది.

/వ్యాసకర్త 'ఐక్య ఉపాధ్యాయ' ప్రధాన సంపాదకులు,
సెల్ : 9440736061/

విద్యార్థులకు కళ్లద్దాలు : మంత్రి సత్యకుమార్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా 5 నుంచి 15 ఏళ్ల మధ్య వయసు గల విద్యార్థులకు 90 వేల కళ్లద్దాలను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. నియోజకవర్గ స్థాయిలో పంపిణీకి ఏర్పాట్లు చేయాలని, ఎమ్మెల్యేల ఆధ్వర్యాన పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) కింద అమలవుతున్న పలు కార్యక్రమాలపై మంగళగిరిలోని ఆరోగ్యశాఖ కార్యాలయంలో శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 45 ఏళ్లు పైబడిన గ్రామీణులందరికీ ఉచిత కంటి పరీక్షలు చేసేందుకు కార్యాచరణ రూపొందించాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవల పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. నీటి సంబంధిత వ్యాధులు ప్రబలకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మాతా, శిశు మరణాల్ని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కేరళ రాష్ట్రంతో పోల్చుకుంటే రాష్ట్రం చాలా వెనుకబడి ఉందని చెప్పారు. విలేజ్ హెల్త్ క్లీనిక్ భవనాలు త్వరగా పూర్తి చేసేలా పిఆర్ అధికారులతో చర్చించాలని సూచించారు. ఆ శాఖ కమిషనర్ వాకాటి కరుణ పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్యశాఖ డైరెక్టర్ పద్మావతి, అడిషనల్ డైరెక్టర్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
RACPC మంగళగిరి బ్రాంచ్
1వ అంతస్థు, సిఎ-5, సిఎఫ్‌సి ఏరియా, హోండా షోరూమ్ వెనుక, ఆటో నగర్, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503.

స్వాధీనత ప్రకటన

APPENDIX IV రూల్ 8(1) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్,2002, (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలంగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుకోవలసిన సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **భారతీయ స్టేట్ బ్యాంక్, RACPC బ్రాంచ్, మంగళగిరి, గుంటూరు జిల్లా** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు నోటీసులో పేర్కొన్న బకాయి **తేది.01.11.2024 నాటికి (1) HTL A/c No.39317677985కు రూ.25,08,425/- (అక్షరాల ఇరవై ఐదు లక్షల ఎనిమిది వేల నాలుగు వందల ఇరవై ఐదు రూపాయలు మాత్రమే)** కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీతో సహా తిరిగి చెల్లించాల్సిందిగా సంభవించు ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥నవి సదరు నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ఋణగ్రహీత: శ్రీ భవానీపురపు సత్య సరోజిని, భర్త: బి.రవి కిరణ్,** డి.నెం.1-3-28/22. యద్దనపూడి వారి స్ట్రీట్, విద్యాధరపురం, భారత్ గ్యాస్ రోడ్డు, విజయవాడ అర్బన్, కృష్ణా జిల్లా, ఆం.ప్ర-520012. **మరియొక చిరునామా:** ఫ్లాట్ నెం.325, బ్లాక్ నెం.3, అనిల్ క్యాస్టిల్స్, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వెనుక వైపు, గొల్లపూడి, విజయవాడ రూరల్, కృష్ణా జిల్లా, ఆం.ప్ర-521225 వారిని కోరుతూ **తేది.02.11.2024న డిమాండ్ నోటీసు** జారీచేసినారు.

సదరు డిమాండు నోటీసు జారీ చేసిన తరువాత ఋణగ్రహీత రూ.42,000/- చెల్లించియున్నారు. ప్రస్తుత బకాయి **తేది.02.01.2025 నాటికి HTL కు రూ.24,71,329/- (అక్షరాల ఇరవై నాలుగు లక్షల డెబ్బై ఒక్క వేల మూడు వందల ఇరవై తొమ్మిది రూపాయలు మాత్రమే)** తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఛార్జీలు మొ॥నవి ఋణగ్రహీత/హామీదారు బకాయి పడియున్నారు.

ఋణగ్రహీత సదరు ఋణాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. ఋణగ్రహీతకు/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్‌లో 8&9 తో చదివే సదరు యాక్టులోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తిని **తేది.02.01.2025 న లాంఛనాత్మకంగా స్వాధీనం** చేసుకున్నారు.

సాధారణ ప్రజానీకానికి ముఖ్యముగా ఋణగ్రహీతకు / హామీదారులకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరు ఎట్టి లావాదేవీలు జరుపరాదు.సదరు ఆస్తులకు సంబంధించిన ఎట్టి లావాదేవీలైనను **తేది.02.01.2025 నాటికి HTL కు రూ.24,71,329/- (అక్షరాల ఇరవై నాలుగు లక్షల డెబ్బై ఒక్క వేల మూడు వందల ఇరవై తొమ్మిది రూపాయలు మాత్రమే) సంభవించు ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మరియు వడ్డీ మొ॥నవి భారతీయ స్టేట్ బ్యాంక్, RACPC బ్రాంచ్, మంగళగిరి, గుంటూరు జిల్లా** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

ఋణగ్రహీత & హామీదారుల సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) లోని నిబంధనలను గమనించగలరు.

స్థిరాస్తి వివరములు

ఐటమ్ నెం.1: ఇబ్రహీంపట్నం యస్ఆర్ఓ పరిధిలో కృష్ణా జిల్లా, విజయవాడ రూరల్ మండలం, గొల్లపూడి గ్రామపంచాయితీ, గొల్లపూడి గ్రామం, సర్వే నెం.529లో 7000 చ॥గ॥ లేదా దానికి సమానమైన 5852.91 చ॥మీ॥ల భూమిలో, 42 చ॥గ॥ల లేదా దానికి సమానమైన 35.11 చ॥మీ॥ల అవిభాజ్యపు వాటా ఓపెన్ భూమి **ఈ క్రింది హద్దులలో: తూర్పు:** వెలగపూడి వెంకటేశ్వరరావు గారి భూమి, **దక్షిణం:** కృష్ణా జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ పెట్రోల్ బంక్, **పడమర:** వల్లమూడి వెంకయ్య గారి భూమి, **ఉత్తరం:** 40అ॥ వెడల్పు రోడ్డు.

ఐటమ్ నెం.2: మొత్తం స్థలంలో పై పేర్కొన్న ఐటమ్ నెం.1 నందు 'అనిల్ క్యాస్టిల్స్‌లో నిర్మితమైన బ్లాక్-3, 2వ అంతస్తు, ఫ్లాట్ నం.325. ఈ ఆస్తి భవానీపురపు సరోజినీ, భర్త: బి.రవి కిరణ్ గారికి చెందినది. దస్తావేజు నం.1516/2020, తేదీ: 22.05.2020. **హద్దులు: తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** కామన్ కారిడార్/ఫ్లాట్ నెం.324, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై.

పైన పేర్కొన్న నాలుగు సరిహద్దుల మధ్య, మొత్తం 957 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియాతో ఫ్లాట్, 37 చ॥అ॥ల కామన్ ఏరియా, 100 చ॥ల కార్ పార్కింగ్ ఏరియా, అందులోని అన్ని ఫిక్సర్లతో కలిసి, అలాగే అనిల్ కాస్టిల్స్ అనునది చెందిన కామన్ ఏరియాలు మరియు కామన్ సౌకర్యాలలో ఉమ్మడి హక్కులు కలిగిన జిమ్, ఫంక్షన్ హాల్, లిఫ్ట్‌తో పాటు, అన్నీ కలిపి సంబంధించిన ఈజ్‌మెంట్ హక్కులు కలిగి ఉన్నది.

తేది : 02.01.2025 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : మంగళగిరి — భారతీయ స్టేట్ బ్యాంక్

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
RACPC మంగళగిరి బ్రాంచ్
1వ అంతస్థు, సిఎ-5, సిఎఫ్‌సి ఏరియా, హోండా షోరూమ్ వెనుక, ఆటో నగర్, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503.

స్వాధీనత ప్రకటన

APPENDIX IV రూల్ 8(1) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్,2002, (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలంగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుకోవలసిన సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **భారతీయ స్టేట్ బ్యాంక్, RACPC బ్రాంచ్, మంగళగిరి, గుంటూరు జిల్లా** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు నోటీసులో పేర్కొన్న బకాయి **తేది.01.11.2024 నాటికి (1) HTL A/c No.39835622390కు రూ.25,24,342/- (అక్షరాల ఇరవై ఐదు లక్షల ఇరవై నాలుగు వేల మూడు వందల నలభై రెండు రూపాయలు మాత్రమే). తేది.01.11.2024 నాటికి (2) Top Up A/c No. 42205590710కు రూ.2,01,225/- (అక్షరాల రెండు లక్షల ఒక వేయి రెండు వందల ఇరవై ఐదు రూపాయలు మాత్రమే)** కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీతో సహా తిరిగి చెల్లించాల్సిందిగా సంభవించు ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥నవి సదరు నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ఋణగ్రహీత: శ్రీ గరికపాటి శ్రీనివాస్, తండ్రి: జి.శ్రీరామ్ మూర్తి,** డి.నెం.60-9-10/8, గౌతమీ స్ట్రీట్, కిమ్స్ హాస్పిటల్ వెనుక, సిద్ధార్థ నగర్, విజయవాడ అర్బన్, వెంకటేశ్వరపురం, కృష్ణా జిల్లా, ఆంప్ర-520010. **మరియొక చిరునామా:** 4వ అంతస్తు, ఫ్లాట్ నెం.401, సత్యసాయి నిలయం, అమ్మ వారి గుడి దగ్గర, ఇప్పటం రోడ్డు, ఆత్మకూరు గ్రామం, మంగళగిరి మండలం, మంగళగిరి, గుంటూరు జిల్లా, ఆంప్ర-522503 వారిని కోరుతూ **తేది.02.11.2024న డిమాండ్ నోటీసు** జారీచేసినారు.

సదరు డిమాండు నోటీసు జారీ చేసిన తరువాత ఋణగ్రహీత ఏమీ చెల్లించలేదు. ప్రస్తుత బకాయి **తేది.02.01.2025 నాటికి (1) HTL A/c No.39835622390కు రూ.25,70,615/- (అక్షరాల ఇరవై ఐదు లక్షల డెబ్బై వేల ఆరు వందల పదిహేను రూపాయలు మాత్రమే). తేది.02.01.2025 నాటికి (2) Top Up A/c No.42205590710కు రూ.2,04,571/- (అక్షరాల రెండు లక్షల నాలుగు వేల ఐదు వందల డెబ్బై ఒక్క రూపాయలు మాత్రమే)** తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఛార్జీలు మొ॥నవి ఋణగ్రహీత/హామీదారు బకాయి పడియున్నారు.

ఋణగ్రహీత సదరు ఋణాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. ఋణగ్రహీతకు/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్‌లో 8&9 తో చదివే సదరు యాక్టులోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తిని **తేది.02.01.2025 న లాంఛనాత్మకంగా స్వాధీనం** చేసుకున్నారు.

సాధారణ ప్రజానీకానికి ముఖ్యముగా ఋణగ్రహీతకు / హామీదారులకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరు ఎట్టి లావాదేవీలు జరుపరాదు.సదరు ఆస్తులకు సంబంధించిన ఎట్టి లావాదేవీలైనను **తేది.02.01.2025 నాటికి (1) HTL A/c No. 39835622390కు రూ.25,70,615/- (అక్షరాల ఇరవై ఐదు లక్షల డెబ్బై వేల ఆరు వందల పదిహేను రూపాయలు మాత్రమే). తేది.02.01.2025 నాటికి (2) Top Up A/c No. 42205590710కు రూ.2,04,571/- (అక్షరాల రెండు లక్షల నాలుగు వేల ఐదు వందల డెబ్బై ఒక్క రూపాయలు మాత్రమే) సంభవించు ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మరియు వడ్డీ మొ॥నవి భారతీయ స్టేట్ బ్యాంక్, RACPC బ్రాంచ్, మంగళగిరి, గుంటూరు జిల్లా** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

ఋణగ్రహీత & హామీదారుల సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) లోని నిబంధనలను గమనించగలరు.

స్థిరాస్తి వివరములు

షెడ్యూల్-ఎ: గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్-జిల్లా, మంగళగిరి మండలం, ఆత్మకూరు గ్రామ పంచాయితీ ఏరియా, ఆత్మకూరు గ్రామం, సర్వే నెం.187 లో విస్తీర్ణం 550 చ॥గ॥ లేదా 459.97 చ॥మీ॥ల ఇంటి స్థలం, అవిభాజ్యపు, అనిర్దిష్టపు ఉమ్మడి వాటా 40 చ॥గ॥ లేదా 33-44 చ॥మీ॥ల స్థలంలో, 916 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియా, 274 చ॥అ॥ల కామన్ ఏరియా, 90 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో సత్యసాయి నిలయం అపార్ట్‌మెంట్స్ లోని 4వ అంతస్తు, ఫ్లాట్ నెం.401. **హద్దులు: తూర్పు:** ఫ్లాట్ నెం.24లోని ఆస్తి తోట లక్ష్మీ కుమారి మరియు నారాయాణాద్రి అపార్ట్‌మెంట్స్‌నకు చెందినది, **దక్షిణం:** 18అ॥ల వెడల్పు రోడ్డులో పంచాయితీకి బహుమతిగా ఇవ్వబడిన 6అ॥ వెడల్పు రోడ్డు, **పడమర:** 33అ॥ వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** గుడి సరిహద్దు గోడ.

షెడ్యూల్-బి: "పై పేర్కొన్న 'ఎ' షెడ్యూల్ ఆస్తి నందు 'సత్య సాయి నిలయం అపార్ట్‌మెంట్స్'లో 'ఎ' షెడ్యూల్ ఆస్తిలో నిర్మితమైన ఫుల్లీ-ఫినిష్డ్ ఫ్లాట్, 4వ అంతస్తు, ఫ్లాట్ నం.401. ఈ ఆస్తి గరికపాటి శ్రీనివాస్, తండ్రి: శ్రీ జి.రామమూర్తి గారికి చెందినది. దస్తావేజు నం.5842/2020, తేదీ: 02.12.2020. **హద్దులు: తూర్పు:** ఓపెన్ టు స్కై **దక్షిణం:** స్టెయిర్‌కేస్ మరియు కామన్ కారిడార్, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై.

పై హద్దులలో 916 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియా, 274 చ॥అ॥ల కామన్ ఏరియా మరియు 90 చ॥అ॥ల కార్ పార్కింగ్, అలాగే అన్ని సౌకర్యాలు, కామన్ మరియు ఉమ్మడి హక్కులు కలిపి, ఈజ్‌మెంట్ హక్కులు మరియు అనుబంధ హక్కులు తదితరాలతో సహా ఉన్నాయి.

తేది : 02.01.2025 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : మంగళగిరి — భారతీయ స్టేట్ బ్యాంక్

సినిమా రంగానికి సామాజిక బాధ్యత ఉండాలి

పుస్తక మహోత్సవంలో సినిమా దర్శకులు తమ్మారెడ్డి భరద్వాజ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

ఎవరు అంగీకరించినా.. అంగీకరించకపోయినా సినిమా రంగానికి సామాజిక బాధ్యత ఉందని ప్రముఖ సినిమా దర్శకులు తమ్మారెడ్డి భరద్వాజ అన్నారు. 35వ విజయవాడ పుస్తక మహోత్సవంలో మూడో రోజు శనివారం రామోజీరావు సాహిత్య వేదికపై నిర్వహించిన రెండో కార్యక్రమంలో ఎమ్మెస్కో పబ్లిషర్స్ వారి 'మన ఫస్ట్ రీల్' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భరద్వాజ మాట్లాడుతూ చరిత్రనూ, బాధ్యతనూ మర్చిపోయిన తెలుగు సినిమా రంగం కేవలం ధనార్జనే ధ్యేయంగా మారిపోవడం దురదృష్టమన్నారు. గతంలో సినిమా వ్యాపారం చేసినా, సామాజిక విలువలను మరువలేదన్నారు. జస్టిస్ కృష్ణమోహన్ మాట్లాడుతూ మనందరి మనసులకూ దగ్గరైన కళారూపం సినిమా అన్నారు. అలా దగ్గర చేయడానికి తొలినాటి సినిమా ప్రేమికులు, కళాకారులు ఎంత కష్టపడారో మనకు తెలియజేయడానికి రచయిత రెంటాల జయదేవ్ కూడా అంతే కష్టపడ్డారని తెలిపారు. రచయిత రెంటాల జయదేవ్ మాట్లాడుతూ సినిమారంగంలో రచయితలన్నా, సినిమా జర్నలిస్టులన్నా చిన్నచూపు ఉండటం చింతించదగిన విషయమన్నారు. తొలి తమిళ సినిమాగా చెప్పుకుంటున్న కాళిదాసు (1931) నిజానికి తెలుగు సినిమా కూడా అన్నారు. ఆ సినిమాలో తెలుగు డైలాగులు ఉన్నాయని



మన ఫస్ట్ రీల్' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న తమ్మారెడ్డి భరద్వాజ

వివరించారు. ఆ సినిమా ప్రకటనల్లో కూడా తెలుగు-తమిళ టాకీ అని ఉందన్నారు.

అభ్యుదయ కవిత్వానికి ఎదురులేని ఎర్రజెండా శ్రీశ్రీ

అభ్యుదయ కవితా యుగంలోనూ, విప్లవ కవిత్వ యుగంలోనూ ఎదురులేకుండా ఎగిరిన ఎర్రజెండా శ్రీశ్రీ అని ప్రముఖ కవి, రచయిత అట్టాడ అప్పలనాయుడు అన్నారు. విజయవాడ పుస్తక మహోత్సవంలో రామోజీరావు సాహిత్యవేదికపై నిర్వహించిన కార్యక్రమంలో శ్రీశ్రీ రచించిన మహాప్రస్థానం కావ్యం 75 వసంతాల ఉత్సవం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో అట్టాడ ప్రధానవక్తగా మాట్లాడుతూ సమాజంలో ఉన్న కష్టజీవులను మాత్రమే మనుషులుగా పరిగణించడం శ్రీశ్రీ ఘనత అన్నారు. నిర్భయంగా ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రినీ ఎదిరించిన శ్రీశ్రీ లక్షలాది మంది యువకులు వామపక్ష ఉద్యమంలోకి మారడానికి కారణమయ్యారని తెలిపారు. స్పష్టమైన రాజకీయ ఉద్దేశాలుండి వాటిని ధైర్యంగా ప్రకటించిన ధీరుడని వివరించారు. రచయిత్రి వాడ్రేవు వీరలక్ష్మి మాట్లాడుతూ మహాప్రస్థానం కవితలు తుపాకీలో తూటాల్లో హృదయాల్లోకి దూసుకుపోతాయని తెలిపారు. శ్రీశ్రీ ప్రింటర్స్ విశ్వేశ్వరరావు, విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ కార్యదర్శి కె.లక్ష్మయ్య, సాహితీవేత్త గోళ్ల నారాయణరావు సభలో పాల్గొన్నారు. పుస్తక మహోత్సవ సంఘం కార్యదర్శి మనోహర్ నాయుడు సభను నిర్వహించారు. శ్రీశ్రీ సాహిత్యనిధి అశోక్ కుమార్ శ్రీశ్రీ గురించి ప్రచురించిన మూడు పుస్తకాలను సభలో ఆవిష్కరించారు.

ముందస్తు బెయిల్ ఇవ్వండి

- సిఐడి

మాజీ చీఫ్ సంజయ్ పిటిషన్

ప్రజాశక్తి-అమరావతి

తనపై ఎసిబి పెట్టిన కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ సీనియర్ ఐపిఎస్ అధికారి, వైసిపి ప్రభుత్వంలో సిఐడి చీఫ్‌గా చేసిన ఎన్ సంజయ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

గత ప్రభుత్వ హయాంలో అగ్నిమాపకశాఖ డిజిగా, సిఐడి చీఫ్‌గా పనిచేసిన సంజయ్ సుమారు రూ.1.75 కోట్ల మేర నిధుల దుర్వినియోగం చేసినట్లుగా ఎసిబి గత నెల 24న కేసు నమోదు చేసింది. సౌత్రికా టెక్నాలజీస్ అండ్ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్, క్రిత్వ్యాప్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ విషయంలో చట్ట ప్రకారమే చేశానని పిటిషన్‌లో పేర్కొన్నారు. సెక్షన్ 409 తప్ప మిగిలినవన్నీ కూడా ఏడేళ్ల కన్నా తక్కువ శిక్ష పడేవే కాబట్టి ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు సోమవారం విచారణ చేయనుంది.

వేధింపులు తాళలేక అంగన్‌వాడీ కార్యకర్త ఆత్మహత్యాయత్నం

- సూపర్‌వైజర్‌ను సస్పెండ్ చేయాలని నిరసన

ప్రజాశక్తి - రామసముద్రం (అన్నమయ్య జిల్లా)

అన్నమయ్య జిల్లా మదనపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్‌వైజర్ వేధింపులు తాళలేక రామసముద్రం మండలం మాలేనత్తం పంచాయతీలోని కొండూరు అంగన్‌వాడీ కార్యకర్త లావణ్య శనివారం ఆత్మహత్యాయత్నం చేశారు. అంగన్‌వాడీ సెంటర్‌లో పిల్లల సంఖ్య తక్కువగా ఉండడంతో ఎనిమిది కిలోమీటర్ల దూరంలోని రెడ్డివారిపల్లికి వెళ్లాలని కార్యకర్తపై సూపర్‌వైజర్ ఒత్తిడి తీసుకువచ్చింది. వెళ్లకపోతే జీతం కోత విధిస్తానని వేధింపులకు దిగడం, జీతం ఇవ్వాలంటే సగం తనకు ఇవ్వాలని డిమాండ్ చేయడంపై లావణ్య తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. సూపర్‌వైజర్ వేధింపులు తాళలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. గమనించిన కుటుంబ సభ్యులు చిత్తూరు జిల్లా పుంగనూరులో ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. లావణ్యను వేధింపులకు గురిచేసిన ఐసిడిఎస్ సూపర్‌వైజర్ చంద్రకాంతమ్మను వెంటనే సస్పెండ్ చేయాలని

ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన అంగన్‌వాడీ కార్యకర్త

రాయచోటి ప్రాజెక్టు కార్యాలయం దగ్గర అంగన్‌వాడీ వర్కర్స్‌తో కలిసి యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డి.భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.

ఆదోని సబ్ రిజిస్ట్రార్, సిబ్బంది సస్పెన్షన్

- మంత్రి సత్యప్రసాద్ ఆదేశం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఆదోని సబ్ రిజిస్ట్రార్‌తోపాటు అవినీతికి పాల్పడిన మిగిలిన ఉద్యోగులను సస్పెండ్ చేయాలని రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశించారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి బాగోతంపై అధికారులతో చర్చించిన అనంతరం మంత్రి ఈ నిర్ణయం తీసుకున్నారు. అవకతవకలకు పాల్పడిన అధికారులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని మంత్రి హెచ్చరించారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.

'బైరైటీస్' విక్రయాన్ని నిలిపివేయాలి : సిపిఐ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మంగంపేట బైరైటీస్ సంస్థ విక్రయాన్ని నిలిపివేయాలని సిపిఐ డిమాండ్ చేసింది. ఎపి ఎమ్‌డిసి యాజమాన్యం.. సంస్థను మూసివేయాలనే ఆలోచన చేయడం సరికాదని పేర్కొంది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి ఈశ్వరయ్య.. ముఖ్యమంత్రి చంద్రబాబుకు శనివారం లేఖ రాశారు. మంగంపేట గ్రామ ప్రజలు పండించే పంట భూములను, వారి ఇళ్లను సర్వం సంస్థకు ఇవ్వడంతోనే ఈ సంస్థ అభివృద్ధి జరిగిందన్నారు. సంస్థకు నష్టాన్ని కలిగించే విధంగా బల్క్ టెండర్లు విధానం రద్దు చేయాలని కోరారు. ఎపిఎమ్‌డిసి ఆస్తులను రూ.5 వేలకోట్లకు డిబెంచర్ రూపంలో అమ్మకానికి టెండర్లు పిలవడం అత్యంత దారుణమైన అంశంగా లేఖలో పేర్కొన్నారు.

యాసిడ్ దాడి కేసులో జీవిత ఖైదు శిక్ష రద్దు

- తిరిగి విచారణ జరపాలని కింది కోర్టుకు హైకోర్టు ఆదేశం

ప్రజాశక్తి-అమరావతి

ఏలూరుకు చెందిన వివాహితపై 2023 జూన్ 13న యాసిడ్ దాడి ఘటనలో కింది కోర్టు విధించిన యావజ్జీవ శిక్షను హైకోర్టు రద్దు చేసింది. హడావుడిగా విచారణ చేయడాన్ని తప్పుపట్టింది. కింది కోర్టు తిరిగి విచారణ చేపట్టాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. యాసిడ్ దాడితో వివాహిత మరణించింది. ఈ కేసును ఏలూరు ఎస్‌సి, ఎస్‌టి ప్రత్యేక కోర్టు 8వ అదనపు జిల్లా కోర్టు విచారించింది. బి నాగ సతీష్ సహా నలుగురికి జీవిత ఖైదు శిక్ష విధించింది. ఆ తీర్పును ఆ నలుగురు హైకోర్టులో సవాల్ చేశారు. తమకు న్యాయవాదులు లేనప్పుడు, లీగల్ ఎయిడ్ ద్వారా న్యాయవాదిని నియమించేందుకు కింది కోర్టు చర్యలు తీసుకోలేదన్న వారి వాదనను హైకోర్టు ఆమోదించింది. కింది కోర్టు హడావుడిగా కేసు విచారణ పూర్తి చేసి తీర్పు చెప్పిందని ఆక్షేపించింది. తమ వాదనలు చెప్పుకునేందుకు చట్టపరమైన తగిన గడువు ఇవ్వాలని చెప్పింది. ఈ కేసును తిరిగి అదే కోర్టుకు తిప్పి పంపింది. తాజాగా విచారణ పూర్తి చేసి తిరిగి తీర్పు వెలువరించాలని కింది కోర్టును ఆదేశించింది. నిందితులకు సముచిత అవకాశం కల్పించాలని, తిరిగి విచారణ చేపట్టి ఆరు నెలల్లో ఆ ప్రక్రియను పూర్తి చేయాలని ఎస్‌సి, ఎస్‌టి ప్రత్యేక కోర్టును ఆదేశించింది. నిందితుల బెయిల్ పిటిషన్లను విచారించాలంది. ఈ మేరకు జస్టిస్ కె సురేష్ రెడ్డి, జస్టిస్ కె శ్రీనివాసరెడ్డితో కూడిన డివిజన్ బెంచ్ తీర్పు చెప్పింది.

కమనీయం... రమణీయం

ప్రజాశక్తి - విజయవాడ : భారతీయ సాంస్కృతిక, సాహిత్య వైభవాన్ని కాపాడటమే ధ్యేయంగా అజో-విభొ-కందాళం ఫౌండేషన్, జాషువా సాంస్కృతిక వేదికల ఆధ్వర్యంలో నాటికల పోటీలు కన్నులపండువగా జరుగుతున్నాయి. విజయవాడలోని మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో అజో-విభొ,-కందాళం ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆచార్య అప్పాజోస్యుల సత్యనారాయణ (యుఎస్ఎ), అజో-విభొ-కందాళం ఫౌండేషన్ చైర్మన్ కె.వి.రామానుజాచార్యులు, జాషువా సాంస్కృతిక వేదిక కార్యదర్శి గుండు నారాయణరావు, తెలుగు డ్రామా నిర్వాహకులు రామకోటేశ్వరరావు, రంగస్థల ప్రముఖులు వైఎస్ కృష్ణేశ్వరరావు, ఉత్సవాల ప్రిన్సిపల్ కో-

ఆర్డినేటర్ జి.వి.రంగారెడ్డి తదితరుల నేతృత్వంలో ఇవి కొనసాగుతున్నాయి. 'విడాకులు కావాలి' అనే నాటికను శనివారం కళాకారులు ప్రదర్శించారు. భార్యాభర్తలు మనసువిప్పి మాట్లాడుకోవటం, అపార్థాలకు తావులేకుండా చూసుకోవటం, సర్దుబాటు ధోరణితో ఇచ్చిపుచ్చుకునే సంస్కారంతో దాంపత్యాన్ని ఆనందమయం చేస్తుందని ఈ నాటిక తెలిపింది. రెండో ప్రదర్శనగా 'దేవరాగం' నాటిక ప్రదర్శన జరిగింది. సామాజిక సమస్యలకు దైవత్వాన్ని కలిపి చూపించే ప్రయత్నం చేశారు.

హైందవ సభకు భారీ ఏర్పాట్లు

ప్రజాశక్తి - గన్నవరం

కృష్ణా జిల్లా గన్నవరం మండలం కేసరపల్లి ఎస్ఎల్‌వి ప్రాంగణంలో ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు జరిగే హైందవ శంఖారావం సభకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సభకు సుమారు మూడు లక్షల మంది వస్తారని వారు అంచనా వేస్తున్నారు. అందుకు వీలుగా భారీ ఎత్తున ఏర్పాట్లు చేశారు. సభా వేదికపై 150 మంది స్వామీజీలు కూర్చునేందుకు వీలుగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎమ్మెల్యేలు, ఎంపిలు ఇతర పెద్దలు కూర్చునేందుకు వీలుగా వివిఐపి గ్యాలరీలను ఏర్పాటు చేశారు. సభకు వచ్చే వారికి భోజన సదుపాయం కల్పించడానికి నాలుగు చోట్ల పెద్ద టెంట్లను పెట్టారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఉండేందుకు వీలుగా మూడువేల మంది పోలీసులు బందోబస్తు ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం దీనికి అంతర్గతంగా సహకారం అందిస్తుందనే వాదన ఉంది. రాష్ట్రంలో ఉన్న హిందువులందరిని రప్పించి వారిని హిందుత్వం వైపు నడిపించేందుకు విశ్వహిందూ పరిషత్ చేస్తున్న ప్రయత్నానికి ప్రభుత్వం కూడా సహకరిస్తుందని రాజకీయ పరిశీలకులు, మేధావులు అంటున్నారు.

మహాసభ ఏర్పాట్లు పరిశీలించిన ఎంపి పురందేశ్వరి

హైందవ మహాసభ ఏర్పాట్లను బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, ఎంపి దగ్గుబాటి పురందేశ్వరి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ హైందవ మహాసభకు సుమారు మూడు లక్షల మందికి పైగా ప్రజల హాజరవుతున్నారని తెలిపారు. వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

Muthoot Homefin — బహిరంగ ప్రకటన

ముత్తూట్ హోమ్‌ఫిన్ (ఇండియా) లిమిటెడ్ కస్టమర్లతో పాటు సాధారణ ప్రజలకు ఈ దిగువ పేర్కొన్న మా శాఖ కొత్త చిరునామాకు మార్చబడుతుందని తెలియజేయడమైనది. ఇప్పటికే ఉన్న శాఖల కస్టమర్లు మరియు సాధారణ ప్రజలందరూ మా దిగువ పేర్కొన్న కొత్త చిరునామా ద్వారా లావాదేవీలు/డీల్ చేయవలసిందిగా అభ్యర్థించబడ్డారు.

క్ర. సం.	శాఖ/ రాష్ట్రం పేరు	చిరునామా	కొత్త శాఖ చిరునామా	ప్రారంభ తేది
1.	విజయవాడ/ ఆంధ్రప్రదేశ్	కేరాఫ్. ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్., డో.నం.40-1-50/1, 1వ అంతస్తు, బిఎస్ఎన్ఎల్ మైక్రోవేవ్ టవర్ ఎదురు, లబ్బీపేట, విజయవాడ, కృష్ణ-520010	హ.నం.17/51, 1వ అంతస్తు, సిరి నగర్, సనత్ నగర్, కానూరు, పంటకాలువ రోడ్డు, విజయవాడ-7, కృష్ణ, ఆంధ్రప్రదేశ్-520007.	08 జనవరి, 2025

తేది : 05.01.2025 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : ఆంధ్రప్రదేశ్ — ముత్తూట్ హోమ్‌ఫిన్ (ఇండియా) లిమిటెడ్ తరపున

HDFC BANK We understand your world
రిజిస్టర్డ్ ఆఫీస్ : హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబాయి-400013.
బ్రాంచ్ ఆఫీస్ : హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ లిమిటెడ్, # 50-96-5, ప్లాటు నెం.175, సీతమ్మధార, పాత ఎస్‌బిహెచ్ ఎదురుగా, విశాఖపట్నం-530013.

డిమాండ్ నోటీసు

HDFC/DFSO/3112/1 — తేది.31.12.2024

టు,
1) మెస్సర్స్ చక్రవర్తి ట్రేడర్స్ (ఋణగ్రహీత), ప్రాతినిధ్యం వహిస్తున్నవారు మేనేజింగ్ పార్ట్‌నర్ శ్రీ కనక రావు బనావత్, డి.నెం.25-15-18, 2వ అంతస్తు, ఉండవల్లి వారి వీధి, గాంధీ నగర్, విజయవాడ-520003.
2) శ్రీ కనక రావు బనావత్ (మేనేజింగ్ పార్ట్‌నర్), డి.నెం.23-28/2-7, చల్లపల్లి వారి వీధి, సత్యనారాయణపురం, విజయవాడ-520011.
3) శ్రీ నాయుడు బాబు మన్నె (పార్ట్‌నర్), డి.నెం.765-10-12, భవానీపురం, విజయవాడ-520012.
4) శ్రీ శేషగిరి రావు అదిని (హామీదారు), డి.నెం.41-9-20, రామాలయం వీధి, కృష్ణలంక, విజయవాడ-520013.
శ్రీ/శ్రీమతి,

విషయం : సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ యొక్క సెక్షన్ 13(2) మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ - 2002 (సర్ఫేసి యాక్ట్ - 2002) ప్రకారం జారీ చేయబడిన నోటీసు

మీ కోరిక ప్రకారం హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ లిమిటెడ్ వారు క్యాష్ క్రెడిట్ ఋణ సౌకర్యం కల్పించినారని మీకు తెలియును. దిగువ తెలిపిన సదరు ఋణం కొరకు వివిధ పత్రములను సెక్యూరిటీ క్రింద బకాయి చెల్లించుట కొరకు మీరు అమలు చేసినారు. నెం.1 గా ఉన్న మీ పేరున బ్యాంకు వారు మంజూరు చేసిన సదరు ఋణ వివరములు దిగువ తెలుపబడినవి.

వ.నెం.	సౌకర్యం యొక్క స్వభావం	పరిధి (లక్షల్లో)	తేది.30.11.2024 నాటికి బకాయి మొత్తం
1)	CASH CREDIT (A/c No.50200074796016	700.00 లక్షలు	రూ.7,29,14,598.84
	మొత్తం	700.00 లక్షలు	రూ.7,29,14,598.84

ఈ పై ఋణసౌకర్యము పొందుటకు, మీరు అనేక భద్రత పత్రములను, హామీతో కూడిన దస్తావేజులను, ఇతర భద్రతా పత్రములను మరియు నిల్వల తాకట్టు, పుస్తక జమలు మరియు భద్రతా ఆసక్తితో కూడిన ఈ క్రింది షెడ్యూలులో వివరముగా చెప్పిన సమాన నిష్పత్తితో ఆస్తులను తనఖా ఉంచినారు.

మీచే పొందబడిన ఋణసౌకర్యము ఖాతా సక్రమముగా నిర్వహించబడక మీలో నెం.1 వారు ఋణమొత్తము మరియు వడ్డీ సకాలములో చెల్లింపక, విఫలమైనారు. కనుక మీ ఋణఖాతా **తేది.20.10.2024 న** ఆర్‌బిఐ వారి నిబంధనల ప్రకారం నిరర్ధక ఆస్తిగా వర్గీకరించటమైనది.

కనుక బ్యాంక్ వారు బకాయి మొత్తములను తిరిగి పొందుటకై ఋణగ్రహీతగా మీలో నెం.1, ప్రాతినిధ్యం వహిస్తున్న చిరునామాదారుడు నెం.2, ఇందులో మేనేజింగ్ పార్ట్‌నర్, చిరునామాదారుడు 3, పార్ట్‌నర్ 3, హామీదారు 4, తనఖాదారులు 2,3 & 4 అందరూ కలిసిగాని, లేక విడివిడిగా కాని **తేది.30.11.2024** నాటికి (చెల్లించవలసిన) బకాయి మొత్తములను పూర్తిగా **రూ.7,29,14,598.84 పై (అక్షరాల ఏడు కోట్ల ఇరవై తొమ్మిది లక్షల పద్నాలుగు వేల ఐదు వందల తొంభై ఎనిమిది రూపాయల ఎనభై నాలుగు పైసలు మాత్రమే)** మరియు భవిష్య వడ్డీతో కలిపి చెల్లించవలసిందిగా కోరటమైనది.

సర్ఫేసి చట్టం 2002 నందలి నిబంధనల ద్వారా ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంటు) రూల్స్ 2002 ద్వారా ఈ దిగువ సంతకందారుడు బ్యాంకు వారిచే అధీకృత అధికారిగా నియమించబడినారు.

సదరు చట్టం సెక్షన్ 13(2) ద్వారా సంక్రమించిన అధికారములతో మీరు అందరు కలిసిగాని లేక విడివిడిగా కాని బ్యాంక్ వారికి చెల్లించవలసిన ఋణ మొత్తములను **తేది.30.11.2024 నాటికి రూ.7,29,14,598.84 పై (అక్షరాల ఏడు కోట్ల ఇరవై తొమ్మిది లక్షల పద్నాలుగు వేల ఐదు వందల తొంభై ఎనిమిది రూపాయల ఎనభై నాలుగు పైసలు మాత్రమే)** చెల్లించవలసిన మరియు భవిష్యవడ్డీ, కాస్ట్స్ మరియు అన్ని ఇతర ఖర్చులు, ఈ ప్రకటన అందిన 60 రోజులలోగా చెల్లించవలెను. అట్లు చెల్లించని ఎడల, సదరు చట్టం సెక్షన్ 13(4) ప్రకారం ఈ దిగువ తెల్పిన ఆస్తుల పై తదుపరి చర్యలు తీసికొనగలరు.

సదరు చట్టంలో గల సెక్షన్ 13(13) ప్రకారం మీరు అమ్మకం / లీజు లేదా ఇతర విధములుగానూ నోటీసులోని తనఖాలో ఉన్న సెక్యూర్డు ఆస్తులను గాని అందలి భాగములు గాని ఏవిధముగానూ బ్యాంకు వారి వ్రాత పూర్వక అనుమతి లేనిదే బదిలీ చేయరాదు.

సదరు చట్టంలో గల సెక్షన్ 13(6) ప్రకారం బ్యాంకు వారికి సంక్రమించిన అధికారములతో ఈ సెక్యూర్డ్ ఎసెట్స్‌పై పూర్తి హక్కులు, బదిలీ హక్కులతో సహా కలిగి ఉన్నది. బ్యాంకు వారిచే జరుపబడే అన్ని బదిలీలు, చర్యలు ఆస్తి యజమానిచే చేయబడినవిగా భావించవలెను. ఇందుమూలముగా మీరు ఈ ప్రకటన తేదీ నుండి 60 రోజులలోగా అన్ని ఋణ మొత్తములను మరియు అట్టి వసూలు కొరకు అగు అన్ని ఖర్చులు, కాస్ట్స్ మరియు ఛార్జీలు పూర్తిగా చెల్లించని యెడల బ్యాంకు వారు సదరు పై చట్టము ప్రకారము తదుపరి చర్యలు తీసుకొనగలరు. అయిననూ బ్యాంకు వారి పూర్తి బకాయి మొత్తములు వసూలు కాని యెడల చట్ట ప్రకారం మీపై మరియు హామీదారుల పై తగు చర్యలు తీసుకొనగలరని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

ఇతర చట్టబద్ధ / చర్యల ప్రకారం ఇతర చట్ట బద్ధంగా ప్రస్తుతం అమలులో ఉన్న నియమముల ప్రకారంగా అనుకూలమైన చర్యలు బ్యాంకు వారు తీసుకొనుటకు ఎటువంటి పక్షపాతం లేకుండా ఈ నోటీసు జారీచేయబడినది. సదరు చట్టం ప్రకారం మీరు సదరు ఆదేశములకు విరుద్ధము / ఏదేని నిరోధము విరుద్ధంగా ప్రవర్తించుట నేరముగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

ఆస్తుల వివరములు

షెడ్యూల్-ఎ : కృష్ణా జిల్లా, విజయవాడ, సబ్-రిజిస్ట్రార్ యొక్క అధికార పరిధి, విజయవాడ రూరల్ మండలం, అంబాపురం గ్రామం, ఆర్.ఎస్.నెం.96/2, 96/2ఎ నందు విస్తీర్ణం ఎకరా 1.20 సెంట్లు లేదా 5808 చ॥గ॥లులోని స్థలం విస్తీర్ణం 2000 చ॥గ॥లు లేదా 1672.25 చ॥మీ॥లులోని ఖాళీ భూమి ఆస్తి **(దస్తావేజు నెం.9583/1982, తేది.13.08.1982, దస్తావేజు హోల్డర్ పేరు శ్రీ మన్నె నాయుడు బాబు) దస్తావేజు ప్రకారం హద్దులు : ఉత్తరం :** పెనుమత్స వీర భద్ర రాజు గారి ఆస్తి, **దక్షిణం :** పెనుమత్స భూపతిరాజు గారి ఆస్తి, **తూర్పు :** సీతా రావమ్మ & జయలక్ష్మీ గార్ల ఆస్తి, **పడమర :** సీతా రావమ్మ & జయలక్ష్మీ గార్ల ఆస్తి.

షెడ్యూల్-బి : గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం, వడ్డేశ్వరం గ్రామ పంచాయితీ, డోర్ నెం.2-27 దగ్గర, డి.నెం.4-127, ఆర్.ఎస్.నెం.50 నందు విస్తీర్ణం 169.31 చ॥గ॥లు స్థలం నందు నివాసయోగ్యమైన ఆస్తి **(దస్తావేజు నెం.16324/2022, తేది.11.11.2022, ఎస్ఆర్ఓ మంగళగిరి, దస్తావేజు హోల్డర్ పేరు శ్రీ బనావత్ కనకరావు) దస్తావేజు ప్రకారం హద్దులు : ఉత్తరం :** మోపర్తి శిరీష్ గారి ఆస్తి, **దక్షిణం :** కొండూరు క్రాంతి కుమార్ గారి ఆస్తి, **తూర్పు :** మోపర్తి శిరీష్ గారి ఆస్తి, **పడమర :** రోడ్డు.

షెడ్యూల్-సి : ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ, కృష్ణలంక, మున్సిపల్ వార్డు నెం.34, పాత అసెస్‌మెంట్ నెం.27209, కొత్త అసెస్‌మెంట్ నెం.235733, టి.ఎస్.నెం.10/357 నందు విస్తీర్ణం 113 చ॥గ॥లు స్థలంలోని డోర్ నెం.41-09-2020 తో ఉన్న నివాసయోగ్యమైన ఆస్తి **(దస్తావేజు నెం.1017/2009, తేది.21.03.2009, ఎస్ఆర్ఓ పటమట, దస్తావేజు హోల్డర్ పేరు శ్రీ అదిని శేషగిరి రావు) దస్తావేజు ప్రకారం హద్దులు : ఉత్తరం :** ఆకుల వీరరాఘవయ్య గారి ఆస్తి, **దక్షిణం :** శ్రీ గుమ్మాల లక్ష్మణ గారి ఆస్తి, **తూర్పు :** మున్సిపల్ రోడ్డు, **పడమర :** ఆకుల వీరరాఘవయ్య గారి ఆస్తి.

షెడ్యూల్-డి : అన్ని ఆస్తి యజమానులు యొక్క వ్యక్తిగల హామీదారు, పుస్తక ఋణములు & రావలసినవి మరియు నిల్వలు

స్థలం : విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, హెచ్.డి.ఎఫ్.సి.బ్యాంక్ లి.,

లాంఛనప్రాయ స్వాధీనత నోటీసు

ICICI Bank శాఖా కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మన్ హల్లి హొసూర్ మెయిన్ రోడ్డు బెంగళూరు-560068.

ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ ఆండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజుల లోపట దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ క్రింద వివరించిన ఆస్తిని దిగువసంతకందారుడు లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకోవడమైనది. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరిండమేమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి జరుపవలెను.

క్ర. సం	రుణగ్రహీత పేరు/ లోను ఖాతా సంఖ్య	ఆస్తి వివరణ/ లాంఛనప్రాయ స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.)	శాఖ పేరు
1.	వెన్న శ్రీలత/ సౌరయ్య గుంటూరు/ LBVJW00001704190	కృష్ణాజిల్లా, విజయవాడ రిజిస్ట్రేషన్ జిల్లా, శ్రీ పటమట సబ్ రిజిస్ట్రారర్ కార్యాలయం విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా విజయవాడ టౌన్ మొఘల్‌రాజ్‌పురం శివాలయం లైన్, ఆస్తి రీ సర్వే నం.7/1 పాత మున్సిపల్ వార్డు నం.27 డి, ప్రస్తుత వార్డు నం.25, పాత మూల్యాంకనం నం.24809బి, కొత్త మూల్యాంకనం నం.207610, డో.నం.32-14-7, స్థిరాస్తి సరిహద్దులు : తూర్పు : పొన్నం అన్నపూర్ణమ్మ మరియు ఇతరుల ఆస్తి 64-0 అ.లు., దక్షిణం: నెదెరల అంజయ్య మరియు ఇతరుల ఆస్తి 101-6 అ.లు., పడమర : కార్పొరేషన్ రోడ్డు 64-0 అ.లు., ఉత్తరం : శ్రీ శంభులింగేశ్వర స్వామి గుడి కాంపౌండ్ గోడ 96-6 అ.లు. ఈ నాలుగు సరిహద్దుల స్థిరాస్తి మధ్య 704 చ.గ.లు. లేదా 588.63 చ.మీ.లు. 1/13వ వాటాతో ఖాళీ స్థలం అవిభక్త ఉమ్మడి హక్కులు 54.15 చ.గ.లు. లేదా 45.27 చ.మీ.లు. పేర్కొన్న ఎ షెడ్యూల్ మొత్తం స్థలంలో బి షెడ్యూల్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ నుండి ఆమోదంపొందిన ప్లాన్ ప్రకారం నిర్మించబడిన అపార్టుమెంట్ " శివ అపార్టుమెంట్" పై గ్రౌండ్ ఫ్లోర్ ఫ్లాట్ నం.జి-2 మరియు దీని సరిహద్దులు : తూర్పు : మన్నె జాన్ ఏసుదాస్ ఫ్లాట్ నం.జి-3, దక్షిణం : వి.అంజయ్య ఆస్తి, పడమర : మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు, ఉత్తరం : పార్కింగ్ ప్రదేశం. ఈ నాలుగు సరిహద్దుల మధ్య 677 చ.అ.లు. అపార్టుమెంట్ ఫ్లింత్ ఏరియా, 20 చ.అ.లు. కామన్ ఏరియా, కరెంటు సర్వీస్ నం.6424210/057018/ లాంఛనప్రాయ స్వాధీనత 02.01.2025	29-07-2024 Rs. 8,06,391.00/-	విజయవాడ

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్స్ 8 మరియు 9 క్రింద నిబంధనల ప్రకారం ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరిన తర్వాత తనఖా ఆస్తులు అమ్మబడును.

తేది : 04 జనవరి, 2025 — అధీకృత సెక్రెటరీ
ప్రదేశం : విజయవాడ — ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరపున

డిమాండ్ సప్లయిపై సినిమా టికెట్ రేట్లు

- గేమ్ ఛేంజర్ ప్రి రిలీజ్ ఈవెంట్‌లో డిప్యూటీ సిఎం పవన్

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం ప్రతినిధి, కడియం

సినిమా టికెట్ రేట్లు డిమాండ్, సప్లయిపై ఆధారపడి ఉంటుందని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ అన్నారు. 'సినిమాను సినిమాలా చూడండి. తెలుగు సినిమా స్థాయి పెరిగింది. ప్రతీ టికెట్ మీద జిఎస్‌టి ఉంటుంది. ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. సినిమా రంగానికి రాజకీయ రంగు పులమడం నాకు కూడా ఇష్టం ఉండదు' అని అన్నారు. గేమ్ చేంజర్ చిత్రం ప్రిరిలీజ్ ఈవెంట్ శనివారం రాజమండ్రిలో జరిగింది. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, సినిమాటోగ్రఫీ మినిస్టర్ కందుల దుర్గేశ్, ఎమ్మెల్యే గోరెంట్ల బుచ్చయ్య చౌదరి, ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, ఎమ్మెల్యే బత్తుల బలరామ్, ఎమ్మెల్సీ హరి ప్రసాద్, ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్, కుడా చైర్మన్ తుమ్మల బాబు గారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. మన సినిమా పరిశ్రమకు మూలాలైనా రఘుపతి వెంకయ్య నాయుడు, దాదా సాహెబ్ ఫాల్కే, రాజ్ కపూర్, సత్యజిత్ రేని మర్చిపోలేం, తెలుగు ఖ్యాతిని ఎగరేసిన నాగిరెడ్డి, బిఎన్ రెడ్డి, రామబ్రహ్మం, తెలుగు జాతి కీర్తి పెంచిన ఎన్‌టి రామారావు, ఏఎన్నార్ తలుచుకుంటాం. పవన్ కళ్యాణ్ ఉన్నా.. రామ్ చరణ్ ఉన్నా.. దానికి కారణం చిరంజీవి. సిఎం చంద్రబాబు సహకారం, మద్దతు వల్లే ఈ రోజు ఇక్కడ ఇలాంటి ఈవెంట్‌ను నిర్వహించుకోగలుగుతున్నాం. ఈవెంట్‌కు వచ్చిన ప్రతీ ఒక్కరూ క్షేమంగా తిరిగి వెళ్లాలి.

మీకు ఏమైనా అయితే నా గుండెకు గాయమైనట్టుగా ఉంటుంది. సినిమాను సినిమాలా చూడండి. రామ్ చరణ్ మాట్లాడుతూ.. 'రాజమండ్రి బ్రిడ్జ్ మీద పవన్ కల్యాణ్ మొదటి సారి ర్యాలీ చేసినప్పుడు జన సంద్రం కనిపించింది. మళ్లీ ఇప్పుడు ఇక్కడ కూడా అలానే అనిపిస్తోంది. శంకర్, దిల్ రాజు, సినిమాటోగ్రఫీ మినిస్టర్ కందుల దుర్గేశ్ మాట్లాడారు. శంకర్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన కియారా అద్వాణీ హీరోయిన్‌గా నటించారు. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో ఈ మూవీ జనవరి 10న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ అవుతోంది.

ప్రి రిలీజ్ ఈవెంట్‌లో డిప్యూటీ సిఎంతో చిత్రబృందం

72 రోజుల్లోనే 'సంక్రాంతికి వస్తున్నాం' అనిల్ రావిపూడి

"సంక్రాంతికి వస్తున్నాం..' సినిమాను ప్రకటించినప్పుడే ఈ సంక్రాంతికి రిలీజ్ చేయా లని భావించాం. తక్కువ సమయంలో షూటింగ్ ముగించు కోవాలనుకున్నాం. స్క్రిప్ట్ సమయంలోనే ఎడిటింగ్ చేసేశాం. షూటింగ్ కేవలం 72 రోజుల్లోనూ పూర్తిచేశాం. ఫలానా సీన్ మూడు నిమిషాలు తీయాలనుకుంటే అంతే తీశాం. మొత్తం సినిమా దాదాపు 2.22 గంటల నిడివితో సెన్సార్‌కు పంపాం. కేవలం ఐదారు నిమిషాలు మాత్రమే ఎడిట్ చేయాల్సి వచ్చింది. ఈ మూవీకి ఎంత బడ్జెట్ అవసరమో అంతకు ఏమాత్రం తగ్గకుండా తీశాం. క్వాలిటీ విషయంలోనూ రాజీపడలేదు' అని దర్శకుడు అనిల్ రావిపూడి అన్నారు. వెంకటేష్-అనిల్‌రావిపూడి కాంబినేషన్‌లో మీనాక్షిచౌదరి, ఐశ్వర్యరాజేష్ కథానాయికలుగా తెరకెక్కిన చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం...'. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఈనెల 14న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

BEFORE THE COURT OF THE ASSISTANT COMMISSIONER, DODDABALLAPURA SUB DIVISION, AT DODDABALLAPURA SITTING AT HOSKOTE
K.SC & ST No.24/2022

BETWEEN: Sri. Raghavendra and others ... **Petitioners.**
AND: Smt. Sarojamma and others ... **Respondents**

Notices to Respondent No.7 and 8

7) Smt. Atluri Sasi, W/o Sri. Kadiyala Ajayakumar, aged about 43 years, R/at No.981, 2nd Floor, 1st Cross, 7th Main, Chowdeshwari Layout, Marathahalli, Bengaluru- 560 033.

8) Smt. Gull Apalli Padmavathi, W/o Sri. Gullapalli Someshwara Rao, aged about 50 years, R/at No.13-1-1, Ramapuram Colony, Poranki Post, Panamaluru Mandalam, Krishna District, Andhra Pradesh.

Whereas, the Petitioners have filed the PTCL appeal against the illegal and spurious documents in respect to land bearing Survey No.36, present Sy.No.259, measuring 2 Acres 26 guntas, situated at Samethanahalli Village, Anugondanahalli Hobli, Bengaluru Rural District Bengaluru and three Sale Deeds are to be declared as null and void and other relief with respect to suit schedule property against the Respondents. Whereas, in the above petition you are respondents hereby called upon to appear before the Assistant Commissioner Doddaballapura sub-division sitting at Hosakote in personally or by a pleader on **16-01-2025 at 03:00 P.M** to answer the same, failing which the suit filed by Petitioners will be decided in your absence.

Given under my hand and seal of court, on this 03-01-2025

By order of the Court, Assistant Commissioner Doddaballapura Sub-Division at Doddaballapura Sitting at Hoskote

Advocate for Petitioners:
N. Lokanath Singh
No.3. I Floor, Venkateshwara Colony
Old Madras Road, Bengaluru.

రంగవల్లి

22 చుక్కలు 22 వరుసలు

పి.వి.ప్రవళిక,
నెల్లూరు.

మా చిరునామా
మెయిల్ ఐడి : jeevana-pageps@gmail.com
వాట్సాప్ : 83329 25496

నేను గీసిన బొమ్మ

ఆర్.శ్రీను,
4వ తరగతి, ఏ.బి.ఎస్ పబ్లిక్ స్కూల్, అగనంపూడి, విశాఖపట్నం.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

గుంటూరు కౌన్సిల్ నుంచి అధికారుల వాకౌట్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు నగర పాలక సంస్థ సాధారణ సమావేశం నుంచి అధికారులు వాకౌట్ చేసిన ఘటన శనివారం చోటుచేసుకుంది. సమావేశానికి మేయర్ కావటి మనోహర్ నాయుడు (ఐఎఎస్) అధ్యక్షత వహించారు. సమావేశంలో కాంట్రాక్టర్ల బిల్లుల చెల్లింపునకు సంబంధించి కార్పొరేటర్ రోషన్ అడిగిన ప్రశ్నకు అధికారులు ఇచ్చిన లిఖిత పూర్వక సమాధానంలో కార్పొరేషన్ ఫిక్స్‌డ్ డిపాజిట్ల వినియోగం పూర్తిగా పరిపాలనపరమైన అంశమని నమోదు చేశారు. పరిపాలన పరమైన అంశమని ఎలా రాస్తారని డిప్యూటీ మేయర్ వనమా బాల వజ్రబాబు (వైసిపి) అధికారులను నిలదీశారు. ఎవ్వరూ సమాధానం చెప్పకపోవడంతో ఏం తమషాగా ఉందా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎజెండా మొత్తానికి తనదే బాధ్యత అని కమిషనర్ పులి శ్రీనివాసులు చెప్పారు. ఏమైనా వివరాలు కావాలంటే ఇస్తామని, అంతేగానీ ఇష్టం వచ్చినట్టు మాట్లాడటం సరికాదని కమిషనర్ బదులిచ్చారు. డిప్యూటీ మేయర్ తగ్గకపోవడంతో కమిషనర్ ఆగ్రహంతో మైక్ టేబుల్ మీదకు విసిరేసి కాగితాలు తీసుకుని బయటకు వెళ్లి పోయారు. కమిషనర్‌ను అనుసరిస్తూ అధికారులంతా సమా వేశం నుంచి బాయ్‌కాట్ చేశారు. దీంతో మేయర్ సమావేశాన్ని వాయిదా వేశారు. ఈ విషయం తెలిసి ఉద్యోగులు కమిషనర్‌కు మద్దతుగా కౌన్సిల్ హాలు ఎదుట బైఠాయించి ధర్నా చేశారు. బాలవజ్రబాబు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తిరిగి 2.50 గంటలకు కౌన్సిల్ సమావేశం నిర్వహించగా అధికారులు ఎవ్వరూ రాలేదు. అధికారులతో వైసిపి సభ్యులు మాట్లాడే విధానం మార్చుకోవాలని నిరసన వ్యక్తం చేస్తూ టిడిపి, జనసేన సభ్యులు సమావేశం నుంచి వాకౌట్ చేశారు. దీంతో సమావేశం వాయిదా వేసినట్టు మేయర్ మనోహర్ నాయుడు ప్రకటించారు.

పంత్ ధనా ధన్

- టీమిండియాకు స్వల్ప ఆధిక్యత
- ఫలితం దిశగా సిడ్నీ టెస్ట్
- పంత్ అర్ధసెంచరీ

సిడ్నీ: బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా సిడ్నీ వేదికగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న ఐదో, చివరి టెస్ట్ ఫలితం దిశగా పయనిస్తోంది. ఈ టెస్ట్ విజయమే లక్ష్యంగా బరిలోకి దిగిన టీమిండియా రెండోరోజు ఆస్ట్రేలియాను తొలి ఇన్నింగ్స్‌లో 181పరుగులకే పరిమితం చేసింది. ఓవర్‌నైట్ స్కోర్ వికెట్ నష్టానికి 9పరుగులతో శనివారం రెండోరోజు ఆటను కొనసాగించిన ఆసీస్‌ను టీమిండియా బౌలర్లు కట్టడి చేశారు. ఆసీస్ బ్యాటర్లలో వెబ్‌స్టర్(57) టాప్ స్కోరర్. వెబ్‌స్టర్ 166 పరుగుల వద్ద 9వ వికెట్ రూపంలో వెబ్‌స్టర్ అవుటయ్యాడు. ప్రసిద్ధ్ కృష్ణ బౌలింగ్‌లో బ్యూ వెబస్టార్.. యశస్వికి క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. 105 బంతుల్లో ఐదు ఫోర్ల సహాయంతో 57 పరుగులు చేశాడు. స్మిత్(33), సామ్ కొన్‌స్టాస్(23) పరుగులతో రాణించారు. సిరాజ్ చివరగా బోలాండ్(9)ని క్లీన్ బౌల్డ్ చేయడంతో ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ 181 పరుగుల వద్ద ముగిసింది. దీంతో భారత్‌కు నాలుగు పరుగులు స్వల్ప ఆధిక్యత లభించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్.. రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఆరు వికెట్ల నష్టానికి 141పరుగులు చేసింది. క్రీజ్‌లో రవీంద్ర జడేజా(8), వాషింగ్టన్ సుందర్(6) ఉన్నారు. ప్రస్తుతం భారత్ ఆధిక్యం 145 పరుగులకు చేరింది. బుమ్రా మార్నస్ లబూషేన్ వికెట్ కీపర్ పడగొట్టి వికెట్ల వేటను మొదలుపెట్టాడు.

బుమ్రాకు వెన్నునొప్పితో మైదానాన్ని వీడినా..

టీమిండియా కెప్టెన్ జస్ప్రీత్ బుమ్రా వెన్నునొప్పితో మైదానాన్ని వీడినా.. మిగతా పేసర్లు ఆస్ట్రేలియాను కట్టడి చేయడంలో సఫలం అయ్యారు. రెండోరోజు బుమ్రా ఆస్ట్రేలియా బ్యాటర్ మార్నస్ లబూషేన్ వికెట్‌ను పడగొట్టి వికెట్ల వేటను మొదలుపెట్టాడు. ఆ తర్వాత వెన్నునొప్పితో మైదానాన్ని వీడాడు. దీంతో మిగతా ఫాస్ట్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేశారు. మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ చెరో మూడు వికెట్లు తీయగా.. నితీశ్‌రెడ్డి రెండు వికెట్లు తీసి ఆస్ట్రేలియాను స్వల్ప స్కోర్‌కే పరిమితం చేశారు. తొలి ఇన్నింగ్స్‌లో బుమ్రా కేవలం 10 ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేసి రెండు వికెట్లు పడగొట్టాడు. వెన్నునొప్పికి స్కానింగ్ అనంతరం రెండున్నర గంటల తర్వాత బుమ్రా మళ్లీ గ్యాలరీలో కనిపించాడు. ఈ సమయంలో టీమిండియాకు కెప్టెన్‌గా విరాట్ కోహ్లి వ్యవహరించాడు.

పంత్ 29బంతుల్లో అర్ధ సెంచరీ..

సిడ్నీ టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో రిషబ్ పంత్.. వేగంగా అర్ధ సెంచరీ పూర్తి చేశాడు. కేవలం 29బంతుల్లో ఆరు ఫోర్లు, నాలుగు సిక్సర్ల సాయంతో అర్ధసెంచరీ పూర్తి చేశాడు. టెస్టు క్రికెట్‌లో అత్యంత వేగంగా పంత్ అర్ధ సెంచరీ చేయడం ఇది రెండోసారి. గతంలో కేవలం 28 బంతుల్లోనే అర్ధశతకాన్ని పూర్తిచేయగా.. ఈసారి ఆ ఫీట్‌ను బ్రేక్ చేయలేకపోయాడు. వ్యక్తిగత స్కోర్ 61 పరుగుల వద్ద పంత్.. కమ్మిన్స్ బౌలింగ్‌లో కట్ షాట్ ఆడబోయి కీపర్ క్యారీకి క్యాచ్ ఇచ్చి పెవీలియన్‌కు చేరాడు. తొలి ఇన్నింగ్స్‌లోనూ పంత్ 98బంతుల్లో 40 పరుగులు చేసిన విషయం తెలిసిందే.

పంత్(61: 33బంతుల్లో 6ఫోర్లు, 4సిక్సర్లు)

స్కోర్‌బోర్డు...

ఇండియా తొలి ఇన్నింగ్స్: 185పరుగులు

ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్: కోన్‌స్టస్ (సి)జైస్వాల్ (బి)సిరాజ్ 23, ఖవాజా (సి)రాహుల్ (బి)బుమ్రా 2, లబూషేన్ (సి)పంత్ (బి)బుమ్రా 2, స్మిత్ (సి)రాహుల్ (బి)ప్రసిధ్ 33, హెడ్ (సి)రాహుల్ (బి)సిరాజ్ 4, వెబ్‌స్టర్ (సి)జైస్వాల్ (బి)ప్రసిధ్ 57, క్యారీ (బి)ప్రసిధ్ 21, కమిన్స్ (సి)కోహ్లి (బి)నితీశ్‌రెడ్డి 10, స్టార్క్ (సి)రాహుల్ (బి)నితీశ్‌రెడ్డి 1, లియాన్ (నాటౌట్) 7, బోలండ్ (బి)సిరాజ్ 9, అదనం 12. (51ఓవర్లలో ఆలౌట్) 181పరుగులు. **వికెట్ల పతనం:** 1/9, 2/15, 3/35, 4/39, 5/96, 6/137, 7/162, 8/164, 9/166, 10/181 **బౌలింగ్:** బుమ్రా 10-1-33-2, సిరాజ్ 16-2-51-3, ప్రసిద్ 15-3-42-3, నితీశ్‌రెడ్డి 7-0-32-2, జడేజా 3-0-12-0

ఇండియా రెండో ఇన్నింగ్స్: జైస్వాల్ (బి)బోలండ్ 22, కెఎల్ రాహుల్ (బి)బోలండ్ 13, గిల్ (సి)క్యారీ (బి)వెబ్‌స్టర్ 13, కోహ్లి (సి)స్మిత్ (బి)బోలండ్ 13, కోహ్లి (సి)స్మిత్ (బి)బోలండ్ 6, పంత్ (సి)క్యారీ (బి)కమిన్స్ 61, జడేజా (బ్యాటింగ్) 8, నితీశ్‌రెడ్డి (సి)కమిన్స్ (బి)బోలండ్ 4, సుందర్ (బ్యాటింగ్) 6, అదనం 8. (32ఓవర్లలో 6వికెట్ల నష్టానికి) 141పరుగులు. **వికెట్ల పతనం:** 1/42, 2/47, 3/59, 4/78, 5/124, 6/129 **బౌలింగ్:** స్టార్క్ 4-0-36-0, కమిన్స్ 11-4-31-1, బోలండ్ 13-3-42-4, వెబ్‌స్టర్ 4-1-24-1.

దక్షిణాఫ్రికా భారీస్కోర్

రికెల్టన్ డబుల్, బవుమా, వెర్రిన్ సెంచరీలు

కేప్‌టౌన్ : పాకిస్తాన్‌తో జరుగుతున్న రెండోటెస్ట్‌లో ఆతిథ్య దక్షిణాఫ్రికా జట్టు భారీస్కోర్ చేసింది. టాస్ గెలిచి తొలిగా బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 615 పరుగులకు ఆలౌటైంది. రికెల్టన్(259) డబుల్ సెంచరీకి తోడు కెప్టెన్ బవుమా(106), వికెట్ కీపర్ కైల్ వెర్రిన్ (100) సెంచరీలతో రాణించారు. చివర్లో మార్కో జన్సెన్ (62; 8 ఫోర్లు, 3సిక్సర్లు), కేశవ్ మహారాజ్ (40; 4ఫోర్లు, 2 సిక్సర్లు) మెరుపు ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నారు. పాకిస్తాన్ బౌలర్లలో సల్మాన్ అఘా, మొహమ్మద్ అబ్బాస్ తలో మూడు వికెట్లు పడగొట్టగా.. మిర్ హమ్జా, ఖుర్రమ్ షెహజాద్ చెరో రెండు వికెట్లు దక్కించుకున్నారు. పాకిస్తాన్ బౌలర్లు అబ్బాస్, అఘా సల్మాన్‌కు మూడేసి, హంజా, షాజాద్‌కు రెండేసి వికెట్లు దక్కాయి. ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్ వికెట్‌కీపర్ మొహమ్మద్ రిజ్వాన్ ఆరు క్యాచ్‌లు పట్టాడు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన పాకిస్తాన్ జట్టు రెండోరోజు ఆట ముగిసే సమయానికి 3వికెట్ల నష్టానికి 64పరుగులు చేసింది. బాబర్ అజామ్(31), రిజ్వాన్(9) క్రీజ్‌లో ఉండగా.. మసూద్(2), ఘుమన్(12), షకీల్(0) స్వల్ప స్కోర్లకే పెవీలియన్‌కు చేరారు.

ఆఫ్ఘనిస్తాన్ 291/7

జింబాబ్వేతో రెండోటెస్ట్

బులవాయో: ఆఫ్ఘనిస్తాన్‌తో జరుగుతున్న రెండో, చివరి టెస్ట్‌లో జింబాబ్వే బౌలర్లు రాణించారు. దీంతో ఆఫ్ఘనిస్తాన్ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 7వికెట్ల నష్టానికి 291 పరుగులు చేసింది. ఇస్మాత్ అలామ్(64), రషీద్ ఖాన్(12) క్రీజ్‌లో ఉన్నారు. అంతకుముందు ఓవర్‌నైట్ స్కోర్ 3వికెట్ల నష్టానికి 46పరుగులతో రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఆఫ్ఘనిస్తాన్‌ను కట్టడి చేశారు. మూడోరోజు ఆటకు వర్షం కొంతసేపు అడ్డంకిగా నిలిచింది. రామత్ షా(139) సెంచరీకి తోడు ఇస్మాత్(64నాటౌట్) అర్ధసెంచరీతో ఆదుకున్నారు. దీంతో ఆఫ్ఘన్ జట్టుకు 205పరుగుల ఆధిక్యత లభించింది.

రామత్ షా(139)

FORM NO. 14
[See Regulation 33(2)]
By Regd. AID, Dasti failing which by Publication.

OFFICE OF THE RECOVERY OFFICER - I/II
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2)
1st Floor, Triveni Complex Abids, Hyderabad- 500001

DEMAND NOTICE

NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.
RC/831/2024 **02-11-2024**

Punjab National Bank
Versus
M/S Hariyappa Bukkappa Granaries Private Limited And Others

To
(CD 1) M/S Hariyappa Bukkappa Granaries Private Limited Rep. By Its Directors Mr.Dalavai Srinivasulu And Mrs.D.Vijaya Lakshmi, Regd.Office-4-72, Maddur Village, Kalukuntla Post, Manopad Mandal , Mahabubnagar-509 128, Telangana
(CD 2) Srinivasulu Dalavai Director And Guarantor, Director-M/S Hariyappa Bukkappa Granaries Pvt.Ltd. S/o D.Jayaram Das, R/o B-306, S.V.Heights, Club Road, Kurnool ,Andhra Pradesh -518 004.
(CD 3) Mrs.Vijaya Lakshmi Dalavai W/o Mr.Srinivasulu Dalavai, Director And Guarantor, Director-M/S Hariyappa Bukkappa Granaries Pct.Ltd. R/O B-306, S V Heights, Club Road Kurnool ,Andhra Pradesh -518 004.
(CD 4) Goli Venkataramana Rao Guarantor, S/o Late Goli Venkateswara Rao, R/o D.No.23-15/1-4, Ward No.21A, Seshagiri Rao Veedhi Satyanarayanapuram, Vizianagaram ,Andhra Pradesh

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed **by the Presiding Officer, DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 2) in 0A/430/2022 an amount of Rs 65339618.14 (Rupees Six Crore Fifty Three Lakhs Thirty Nine Thousands Six Hundred Eighteen And Paise Fourteen Only**) along with pendentellite and future interest **@ 11.15 % Simple Interest Yearly w.e.f. 21/06/2022** till realization and costs of Rs 205034 (Rupees Two Lakh Five Thousand Thirty Four Only) has become due against you (Jointly and severally/ Fully/Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **30-01-2025 at 10:30 a.m.** for further proceedings.
5. In addition to the sum aforesaid, you will also be liable to pay
(a) Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate / execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date: **02/11/2024**

Recovery Officer
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 2)

यूनियन बैंक ऑफ इंडिया యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ.
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఏపి - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
(RULE 8(1) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) ప్రకారము **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**, అస్సెట్ రికవరీ బ్రాంచి యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత : మెస్సర్స్ రంజిత కాటన్స్, ప్రొ॥ శ్రీమతి మన్నవ హిమబిందు,** భర్త : శ్రీనివాసరావు, 201, 2వ అంతస్తు, ఉదయకృష్ణ కమర్షియల్ కాంప్లెక్స్, భాగ్యనగర్ కాలనీ, హైదరాబాద్ - 500072. **సహ ఋణగ్రహీతలు / హామీదారులు : 1) శ్రీమతి మన్నవ హిమబిందు,** భర్త : శ్రీనివాసరావు, ఫ్లాట్ నెం. 205, బృందావన్ ప్లాజా, 4వ లైన్, బృందావన్ గార్డెన్స్, గుంటూరు. **2) శ్రీ మన్నవ శ్రీనివాసరావు,** తండ్రి : యం. రామారావు, ఫ్లాట్ నెం. 205, బృందావన్ ప్లాజా, 4వ లైన్, బృందావన్ గార్డెన్స్, గుంటూరు. **3) శ్రీ నెలకుదిటి కోటేశ్వరరావు,** తండ్రి : బుల్లయ్య, ఎస్‌సి-385, ఉప్పలపాడు గ్రామం, పెదకాకాని మండలం, గుంటూరు. **4) పావులూరి హనుమంతరావు,** తండ్రి : పి. తిరుపతయ్య, ఫ్లాట్ నెం. 5, ఆకురాతి టవర్స్, 4వ లైన్, రాజేంద్రనగర్, గుంటూరు వార్లు ది. 31-12-2016 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 3,93,85,432/- (అక్షరాలా మూడు కోట్ల తొంభై మూడు లక్షల ఎనభై ఐదు వేల నాలుగు వందల ముప్పై రెండు రూపాయలు మాత్రమే)** నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 02-01-2017 న డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ప్రకారం సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారము **తేది. 02-01-2025** న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం ది. 31-12-2016 నాటికి **రూ. 3,93,85,432/-** (అక్షరాలా మూడు కోట్ల తొంభై మూడు లక్షల ఎనభై ఐదు వేల నాలుగు వందల ముప్పై రెండు రూపాయలు మాత్రమే) మరియు వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జీకి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్ (8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

శ్రీ పావులూరి హనుమంతరావు గారి పేరిట ఏటుకూరు గ్రామ పంచాయితీ, అనంతవరప్పాడు రోడ్డు దగ్గర, శ్రీ సాయి కాటన్ మిల్స్ ఎదురుగా, బొంతపాడు రోడ్డు, డి.నెం. 405/ఎ & 405/బి వద్ద ఎకరా 0.475 సెంట్లు లేదా 2299 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఇండస్ట్రియల్ స్థలము. **హద్దులు : తూర్పు :** కొల్లా వెంకటప్పయ్య గారికి చెందిన ఆస్తి, **దక్షిణం :** నంబూరి వెంకటప్పయ్య గారికి చెందిన ఆస్తి, **పడమర :** బొంతపాడు డొంక, **ఉత్తరం :** మన్నవ హిమబిందు గారికి చెందిన ఆస్తి. డాక్యుమెంట్ నెం. 1728/2008, తేది : 14-03-2008.

గమనిక : పైన పేర్కొన్న ఆస్తులకు సంబంధించి ది. 20-05-2023 నాటి మునుపటి స్వాధీనం నోటీసును ఉపసంహరించబడిందని దయచేసి గమనించగలరు.

తేది : 02-01-2025
స్థలం : విజయవాడ
అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి

इंडियन बैंक Indian Bank
इलाहाबाद ALLAHABAD
ఎం.ఎం పాడు బ్రాంచి
23-1-3, ఎన్.లక్ష్మణరావు వీధి
సత్యనారాయణపురం, విజయవాడ.

స్వాధీనత ప్రకటన APPENDIX - IV (Rule-8(1), (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం, ఇండియన్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకరదారు సదరు చట్టంలోని సెక్షన్ 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూల్ 8 & 9 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఋణగ్రహీతలు, హామీదారులు, తనఖాదారులు **1. మెస్సర్స్ శ్రీ సాయి కృష్ణ టింబర్ డిపో,** ప్రొ. శ్రీ చల్లకొలుసు రాజేంద్ర ప్రసాద్ (ఋణగ్రహీత). **2. శ్రీ. చల్లకొలుసు కొండల రావు,** తండ్రి: సి.హెచ్.కొండయ్య (హామీదారు / తనఖాదారు). **3. శ్రీ.చల్లకొలుసు ఉదయ్ కిరణ్,** తండ్రి: సి.హెచ్. కొండలరావు (హామీదారు). **4. శ్రీమతి. చల్లకొలుసు జయ లక్ష్మి,** భర్త: సి.హెచ్. కొండలరావు (హామీదారు). వారు **ఎం.ఎం.పాడు** బ్రాంచి నుండి లోన్ క్రింద చెల్లించవలసిన బకాయి సొమ్ము మొత్తం **OCC A/c: రూ. 2,03,24,009.96 పై** (అక్షరాలా రెండు కోట్ల మూడు లక్షల ఇరవై నాలుగు వేల తొమ్మిది రూపాయల తొంభై ఆరు పైసలు మాత్రమే), **MSME FITL A/c: రూ. 22,62,736.73 పై** (అక్షరాలా ఇరవై రెండు లక్షల అరవై రెండు వేల ఏడు వందల ముప్పై ఆరు రూపాయల డెబ్బై మూడు పైసలు మాత్రమే), **MSME WCTL A/c: రూ. 70,62,509.15 పై** (అక్షరాలా డెబ్బై లక్షల అరవై రెండు వేల ఐదు వందల తొమ్మిది రూపాయల పదిహేను పైసలు మాత్రమే) మరియు **MSME GECLS A/c: రూ. 24,51,619.66 పై** (అక్షరాలా ఇరవై నాలుగు లక్షల యాభై ఒక్క వేల ఆరు వందల పంతొమ్మిది రూపాయిల అరవై ఆరు పైసలు మాత్రమే) మరియు **ది. 03-10-2024** నుండి తదుపరి వడ్డీ ఇతర ఖర్చులు నోటీసు అందిన 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **ది.03-10-2024**న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీతలు బకాయి సొమ్ము చెల్లించడంలో విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4) తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూల్ 8 మరియు 9 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ పేర్కొన్న ఆస్తిని **ది.30-12-2024**న స్వాధీనత తీసుకోవడమైనది ఋణగ్రహీతలు, హామీదారులు, తనఖాదారులు, చట్టపరమైన వారసులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ఇచ్చి తెలియజేయడమైనది.

సదరు ఆస్తికి సంబంధించి ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని, ఏవేని లావాదేవీలైనా చెల్లించవలసిన బకాయి సొమ్ము **ది.29-12-2024** నాటికి మొత్తం **రూ.3,30,40,521.99 పై** (అక్షరాలా మూడు కోట్ల ముప్పై లక్షల నలభై వేల ఐదు వందల ఇరవై ఒక్క రూపాయల తొంభై తొమ్మిది పైసలు మాత్రమే). (**OCC A/c: రూ. 2,09,46,970.86 పై** (అక్షరాలా రెండు కోట్ల తొమ్మిది లక్షల నలభై ఆరు వేల తొమ్మిది వందల డెబ్బై రూపాయల ఎనభై ఆరు పైసలు మాత్రమే), **MSME FITL A/c: రూ. 23,34,130.47 పై** (అక్షరాలా ఇరవై మూడు లక్షల ముప్పై నాలుగు వేల నూట ముప్పై రూపాయల నలభై ఏడు పైసలు మాత్రమే) మరియు **MSME WCTL A/c: రూ.72,47,690.53 పై** (అక్షరాలా డెబ్బై రెండు లక్షల నలభై ఏడు వేల ఆరు వందల తొంభై రూపాయల యాభై మూడు పైసలు మాత్రమే), **MSME GECLS A/c: రూ.25,11,730.13 పై** (అక్షరాలా ఇరవై ఐదు లక్షల పదకొండు వేల ఏడు వందల ముప్పై రూపాయల పదమూడు పైసలు మాత్రమే) మరియు **ది.03-10-2024** నుండి తదుపరి వడ్డీ, కాస్టులు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు ఇండియన్ బ్యాంక్, **ఎం.ఎం.పాడు** బ్రాంచి వారి ఛార్జీలకు లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా ఋణగ్రహీత/ హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

SARFAESI చట్టంలోని సెక్షన్ 13(8)లోని నిబంధనల ప్రకారం తనఖాపెట్టిన సదరు ఆస్తులపై ఋణగ్రహీత విమోచన హక్కులతో రూపొందించిన నిబంధనలపై మేము దృష్టి సారిస్తాము.

స్థిరాస్తి వివరములు

శ్రీ చల్లకొలుసు కొండలరావు గారికి చెందిన ఆస్తి: విజయవాడ, మొగల్‌రాజ్‌పురం, చుట్టుగుంట, గద్దెబాబు రావు వీధి, విశాలాంధ్ర రోడ్డు, ఆర్.డబ్ల్యూ నెం. 11, ఎన్.టి.ఎస్.నెం. 12, మున్సిపల్ వార్డు 27, కొత్త అసెస్మెంట్ నెం.195627, బ్లాక్ నెం.1, డి.నెం.33-22-2లో 1004. 2/9 చ.గ.లలో జి.ఐ షీట్ రూఫ్ వాణిజ్య భవనం శ్రీ చల్లకొలుసు కొండలరావు గారికి చెందినది, **హద్దులు: ఉత్తరం:** పబ్లిక్ రోడ్డు కొరకు వదిలిన ఆస్తి. **దక్షిణం:** ఎన్.శ్రీరావమ్మ గారి ఆస్తి, **తూర్పు:** మున్సిపల్ రోడ్డు, **పడమర:** ఉమ్మడి దారి.

తేది: 30-12-2024
ప్రదేశము: విజయవాడ
అధీకృత అధికారి
ఇండియన్ బ్యాంక్

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170)
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఏ.పి.-520001. Email: arb.vijayawada@unionbankofindia.bank

స్వాధీనత ప్రకటన

రూలు 8(1) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ప్రకారం (స్థిరాస్తి పై)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (2వ) యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచి(79170), విజయవాడ** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు సదరు చట్టంలోని సెక్షన్ 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **ఋణగ్రహీతలు : 1) షైలా ప్లాస్టిక్స్, తరుపున యజమాని: శ్రీ షేక్ రషీద్,** (కొత్త) డోర్ నెం.54-8-1961, పాత డోర్ నెం.15-14-29, 4వలైను ఆర్‌టిసి కాలని, పాత గుంటూరు-522001, **2) శ్రీ షేక్ రషీద్,** డి.నెం.39-8-824/7, 5వ లైను, కన్న స్కూల్ దగ్గర, ఆర్‌టిసి కాలని, పాత గుంటూరు-522001, **3) శ్రీమతి షేక్ మహబున్నీసా,** (కొత్త) డోర్ నెం.54-8-1961, పాత డోర్ నెం.15-14-29, 4వలైను ఆర్‌టిసి కాలని, పాత గుంటూరు-522001, **4) శ్రీ షేక్ రెహమాన్ బాబు, తండ్రి: రషీద్,** (కొత్త) డోర్ నెం.54-8-1961, పాత డోర్ నెం.15-14-29, 4వలైను ఆర్‌టిసి కాలని, పాత గుంటూరు-522001, గార్లను బకాయి సొమ్ము **రూ.61,26,726/- (అక్షరాల అరవైఒక్క లక్షల ఇరవైఆరు వేల ఏడు వందల ఇరవైఆరు రూపాయలు మాత్రము)** నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ది.19-02-2022న డిమాండు నోటీసు జారీచేయడమైనది.**

బకాయిసొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4) తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **ది.02-01-2025న స్వాధీనం చేసుకోవడమైనదని** ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బకాయి పడిన సొమ్ము **రూ.61,26,726/- (అక్షరాల అరవైఒక్క లక్షల ఇరవైఆరు వేల ఏడు వందల ఇరవైఆరు రూపాయలు మాత్రము) మరియు తదుపరి జమకూడు వడ్డీ, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచి(79170), విజయవాడ** వారి ఛార్జీకి లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా ఋణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

సదరు చట్టంలో సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారం ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

స్థిరాస్తి వివరములు

తనఖావుంచబడిన స్థిరాస్తి వివరములు: గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం, గడిపాడు గ్రామ పంచాయతి, అగర్తవరప్పాడు, ఇన్నర్ రింగ్ రోడ్డు, రెహమత్ నగర్, డి.నెం.121, 122/ఎ & 128 నందలి **షేక్ మహబున్నీసా, తండ్రి: షేక్ మస్తాన్‌కు** చెందిన 266.6/9 చ॥గ॥ల విస్తీర్ణము గల ప్లాట్ నెం.147కు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** 33 అ॥ల వెడల్పు గల రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం.148, **ఉత్తరం:** 40 అ॥ల వెడల్పు గల రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం.146.

తేది : 02-01-2025
స్థలం : విజయవాడ
సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరి బ్రాంచి, విజయవాడ.

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ,
4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారము (SARFAESI ACT) డిమాండ్ నోటీసు

అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారి నుండి యాక్ట్ 54 ఆఫ్ 2002 క్రింద

ఋణగ్రహీతలు: 1(ఎ) శ్రీ కణితి శివరామకృష్ణ, తండ్రి: కెవివిడి ప్రసాద్, డి.నెం.6-10-16, పిళ్ళా కనకయ్య వీధి, కొత్తపేట, విజయవాడ-520001, **1(బి) శ్రీమతి కణితి దుర్గామల్లేశ్వరి, తండ్రి: కెవివిడి ప్రసాద్,** డి.నెం.6-10-16, పిళ్ళా కనకయ్య వీధి, కొత్తపేట, విజయవాడ-520001.

అయ్యా / అమ్మా,

విషయం : సెక్షన్ 13(2), సెక్షన్ 13(3)తో చదవబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద నోటీసు.

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా చిరునామాదారు నెం.1 వ వారు మా **బెంజ్ సర్కిల్ బ్రాంచ్** నుండి క్రింద తెలిపిన ఋణసౌకర్యమును పొంది యున్నారు మరియు బకాయిలు/వాయిదాలు/వడ్డీలు చెల్లించుటలో మరియు ఖాతాలను సంతృప్తికరంగా నిర్వహించుటలో విఫలమైనందున RBI మార్గదర్శకాల ప్రకారం మీ ఖాతాను **28-09-2022** న నిరర్థక ఆస్తిగా(NPA) వర్గీకరించబడినది. **తేది.30-11-2024** నాటికి మీ ఋణ ఖాతాల బకాయి మొత్తము **రూ.26,58,980.68 పై॥ (అక్షరాల ఇరవై ఆరు లక్షల యాభైఎనిమిది వేల తొమ్మిది వందల యనభై రూపాయలు మరియు పైసలు అరవైఎనిమిది మాత్రమే)** మరియు తదుపరి జకమూడు వడ్డీ మరియు ఇతరఖర్చులు బ్యాంకు వారు అనేకమార్లు విన్నపములు చేసినప్పటికీ మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు.

పైన పేర్కొన్న ఖాతాలకి సంబంధించి మీలో నెం.1 నుండి బ్యాంక్‌కి చెల్లించవలసిన బకాయి మొత్తం వివరాలు దిగువ వివరించబడినవి.

సౌకర్యము	NPA తేది 28-09-2022 నాటికి బకాయి మొత్తం	వరకు వర్తించని వడ్డీ	బ్యాంక్ చేసే ఖర్చులు & ఛార్జీలు	బకాయి మొత్తం
హౌసింగ్ లోను	రూ.25,40,468.68	రూ.1,18,512.00	రూ.1,17,290.00	రూ.27,76,270.68

బ్యాంక్‌కు చెల్లించవలసిన సొమ్ము లేదా బకాయిలను తిరిగి చెల్లించుటకు శ్రీ కణితి శివరామకృష్ణ గారు 21-06-2013 ద్వారా పత్రాలను సమర్పించి సెక్యూరిటీ వడ్డీని సృష్టించి ఉన్నారు.

తనఖావుంచబడిన ఆస్తి యొక్క వివరములు : కృష్ణా జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయం, విజయవాడ 1-టౌన్, కొత్తపేట, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా, మునిసిపల్ వార్డు నెం.6, రెవిన్యూ వార్డు నెం.4, బ్లాక్ నెం.1, ఎన్.టి.ఎస్ నెం.8/బి విభజించబడిన తరువాత ఎన్.టి.ఎస్ నెం.8/20బి, అసెస్మెంట్ నెం.4494, పాత అసెస్మెంట్ నెం.44392 తరువాత అసెస్మెంట్ నెం.4494/1, కొత్త అసెస్మెంట్ నెం.365070లోని డోర్ నెం.6-10-29 నందలి **శ్రీ కణితి శివరామకృష్ణ, తండ్రి: కెవివిడి ప్రసాద్‌కు** చెందిన అవిభాజిత వాటా 51.45 చ॥గ॥లు లేదా 43.01 చ॥మీ॥ల విస్తీర్ణము గల గ్రౌండ్, మొదటి & రెండు అంతస్తులు గల భవనమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** పిళ్ళా కనకయ్య పేరుతో గల మునిసిపల్ రోడ్డు-12.9అ॥లు, **దక్షిణం:** ఈ ఆస్తి యొక్క ప్రహరీ గోడ, గుమ్మల సీతారామయ్య యొక్క ఆస్తి-37.5అ॥లు, **పడమర:** పోకల చంద్రశేఖర్‌రావు మరియు ఇతరుల యొక్క ఆస్తి-12.0అ॥లు, **ఉత్తరం:** కొయ్యాని సూర్యనారాయణ యొక్క ఆస్తి-37.5అ॥లు.

కావున మీరు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం **రూ.27,76,270.68 పై॥ (అక్షరాల ఇరవైఏడు లక్షల డెబ్బైఆరు వేల రెండు వందల డెబ్బై రూపాయలు మరియు పైసలు అరవైఎనిమిది మాత్రమే)** మీరు అమలు చేసిన లోన్ డాక్యుమెంట్‌ల నిబంధనలు మరియు షరతుల ప్రకారం కాంట్రాక్ట్యువల్ రేటుతో తదుపరి జమకూడు వడ్డీ మరియు ఛార్జీలు ఈ నోటీసు తేదీ నుండి **60 దినముల లోపల** పైన నుదహరించిన మొత్తము మరియు వడ్డీ కలిపి చెల్లించవలసినదిగా కోరటమైనది. లేనియెడల బ్యాంకువారు పైన పేర్కొనబడిన చట్టం ద్వారా పొందిన ఏదైనా లేదా అన్ని హక్కులను అమలు చేయడం ద్వారా పైన పేర్కొన్న ఆస్తులను వినియోగించరాదు.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) ప్రకారం ఈ నోటీసు పొందిన అనంతరం మీరు పైన చెప్పబడిన ఆస్తులను సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు మరియు లావాదేవీలు జరుపరాదు. సదరు సెక్షన్‌లో నిబంధనలలో ఏవిధమైన అతిక్రమణ జరిగిన తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.

SARFAESI చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారం ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

గమనిక : పూర్వం ది.17-10-2022 న జారీచేసిన డిమాండ్ నోటీసును ఉపసంహరించడమైనది.

స్థలం : విజయవాడ, తేది: 30-12-2024
సం/- అధీకృత అధికారి,యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

నాందేడ్ బాంబు పేలుడు కేసులో

నిందితులందరూ నిర్దోషులే

- సెషన్స్ కోర్టు ప్రకటన

ముంబయి : నాందేడ్ బాంబు పేలుడు కేసులో ప్రాణాలతో ఉన్న మొత్తం తొమ్మిది నిందితుల్ని సెషన్స్ కోర్టు శనివారం నిర్దోషులుగా ప్రకటించింది. వీరంతా ఆర్‌ఎస్‌ఎస్, విహెచ్‌పిలకు చెందిన వ్యక్తులే. బాంబులు తయారు చేస్తున్న క్రమంలోనే ఈ పేలుడు జరిగింది. 2006 ఏప్రిల్ 4 రాత్రి నాందేడ్ నగరంలోని ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్త లక్ష్మణ్ రాజ్‌కోండ్వార్ నివాసంలో అతని కుమారుడు నరేష్ రాజ్‌కోండ్వార్, విహెచ్‌పి కార్యకర్త హిమాన్షు పన్సేలు బాంబులు తయారు చేస్తుండగా ఈ పేలుడు జరిగింది. ఈ పేలుడులో ఇద్దరూ మృతి చెందారు. ఈ ఇద్దరితో సహా మొత్తంగా 12 మందిపై కేసు నమోదు చేశారు. ముందుగా ఈ కేసును మహారాష్ట్ర యాంటీ టెర్రరిజం స్క్వాడ్ విచారించింది. తరువాత సిబిఐకి బదిలీ చేశారు. విచారణ సమయంలో మరొక నిందితుడు మరణించాడు. శనివారం ఈ కేసును విచారించిన జిల్లా, అదనపు సెషన్స్ జడ్జి సివి మరాఠే మిగిలిన తొమ్మిది మందిని నిర్దోషులుగా ప్రకటించారు. తుది తీర్పు ఉత్తర్వులు ఇంకా అందుబాటులోకి రాకున్నా.. ఈ పేలుడు 'బాంబు పేలుడే' అని దర్యాప్తు అధికారులు నిరూపించలేకపోయారని జడ్జి తన తీర్పులో పేర్కొన్నట్లు సమాచారం.

గాజాపై ఉధృతంగా బాంబు దాడులు

- 28మంది పాలస్తీనియన్ల మృతి
- ఆస్పత్రులపై 136 దాడులు

గాజా : గత రెండు రోజులుగా గాజాపై ఉధృతంగా బాంబు దాడులు కొనసాగుతున్నాయి. ఈ దాడుల్లో 28మంది పాలస్తీనియన్లు మరణించగా, 130మందికి పైగా గాయపడ్డారు. గాజాకు తూర్పున గల షుజయె ప్రాంతంలో జరిగిన దాడిలో 11మంది మరణించగా, డజన్ల సంఖ్యలో గాయపడ్డారు. డేర్ ఎల్ బాలాహ్‌లో ఒక వాహనంపై జరిగిన దాడిలో ముగ్గురు చనిపోయారు. సాలాహ్ అల్ దిన్ ప్రాంతంలో జరిగిన దాడిలో ఆరుగురు సెక్యూరిటీ గార్డులు చనిపోయారు. జాబాలియా శరణార్థ శిబిరంపై జరిగిన డ్రోన్ దాడిలో ఒకరు చనిపోయారు. దిగ్బంధంలో వున్న ఉత్తర గాజా ప్రాంతంలోని కమల్ అద్వాన్ ఆస్పత్రి డైరెక్టర్ హుస్సేన్ అబూ సఫియాను ఇజ్రాయిల్ దిగ్బంధించడమంటే జాతి నిర్మూలన ఉద్దేశ్యానికి చిహ్నమని అమ్నెస్టీ ఇంటర్నేషనల్ విమర్శించింది. గాజాలో ఆరోగ్య రంగాన్ని సమూలంగా తుడిచిపెట్టాలన్న దుష్ట తలంపుతోనే ఇజ్రాయిల్ సైన్యం ఇటువంటి దారుణాలకు ఒడిగడుతున్నదని పేర్కొంది. మరోవైపు కాల్పుల విరమణ ఒప్పందానికి కతార్‌లో చర్చలు పునరుద్ధరించారు. గాజా నుండి ఇజ్రాయిల్ బలగాలు వైదొలగడం, ఇళ్ళనుండి వెళ్ళిపోయిన వారందరినీ తిరిగి వెనక్కి వచ్చేలా అనుమతించాలన్నది తమ ప్రధాన డిమాండ్లని చెప్పారు. గాజాలో 27 ఆరోగ్య కేంద్రాలు, ఆస్పత్రులపై 136 దాడులు జరిగాయని ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల చీఫ్ వోల్కర్ టర్క్ చెప్పారు. ఈ దాడులతో తీవ్ర విధ్వంసం, నాశనం చోటు చేసుకున్నాయని, అనేకమంది మరణించారని తెలిపారు. గత 15మాసాలుగా కొనసాగుతున్న దాడుల్లో 45,658మంది పాలస్తీనియన్లు మరణించగా, 1,08,583మంది గాయపడ్డారు.

కాకినాడ ముస్తాబు

(మొదటి పేజీ తరువాయి)

జరగనున్న 'మహిళ సదస్సు'ను ఎస్‌టిఎఫ్‌ఐ జాతీయ కార్యదర్శి ఎన్.అరుణ కుమారి ప్రారంభిస్తారు. ఐద్వా జాతీయ ప్రధాన కార్యదర్శి మరియం దావలే, హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ టి.రజని, ప్రముఖ సామాజిక కార్యకర్త కె.వసుంధర తదితరులు ప్రసంగిస్తారు. రెండో రోజు సాయంత్రం కాకినాడ నగర వీధుల్లో ఉపాధ్యాయుల మహా ప్రదర్శన జరగనుంది. మూడో రోజు యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు అధ్యక్షతన ప్రతినిధుల సభ ప్రారంభం కానుంది. చివరి రోజు యుటిఎఫ్ సీనియర్ నాయకులు జి.ప్రభాకర వర్మ పర్యవేక్షణలో 50వ జనరల్ కౌన్సిల్ (నూతన కమిటీ) ఎన్నిక జరగనుందని నిర్వాహకులు తెలిపారు.

మరో విఆర్ఎస్ వద్దు!

- కేంద్ర ప్రభుత్వ విధానాల వల్లే సంక్షోభం
- యాజమాన్యానికి బిఎస్ఎన్ఎల్ ఇయు లేఖ

న్యూఢిల్లీ : మరో దఫా స్వచ్ఛంద పదవీ విరమణ పథకాన్ని (విఆర్ఎస్) అమలు చేయడం వల్ల సంస్థ పూర్తిగా నిర్వీర్యమై పోతోందని బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఇయు) హెచ్చరించింది. ఈ పథకాన్ని అమలు చేసే ఆలోచనలు ఏమైనా వుంటే వెంటనే వాటిని ఆపాలని కేంద్ర ప్రభుత్వాన్ని, బిఎస్ఎన్ఎల్ యాజమాన్యాన్ని కోరింది. వారు అనుసరించే విధానాల వల్లే బిఎస్ఎన్ఎల్‌లో సంక్షోభం నెలకొంటోందని విమర్శించింది. ప్రైవేటురంగ వ్యక్తులకు అనుకూలంగా వుండేలా బిఎస్ఎన్ఎల్‌ను ఒక పద్ధతి ప్రకారం నాశనం చేసేందుకు దారితీసేలా విధానాలను అనుసరిస్తున్నారని యూనియన్ విమర్శించింది. ఈ మేరకు సంస్థ ఛైర్మన్, ఎమ్‌డిలకు యూనియన్ లేఖ రాసింది. ఫైబర్ టు ది హోమ్ (ఎఫ్‌టిటిహెచ్) కనెక్షన్లను ఇవ్వడానికి, నిర్వహించడానికి తృతీయ పక్షాలను ఉపయోగించుకోవడానికి సిబ్బంది కొరత అని చెబుతున్నారని, మరోవైపు సంస్థకు నష్టాలు రావడానికి అధికంగా వున్న సిబ్బందే కారణమని చెబుతున్నారని, ఇలా యాజమాన్యం ద్వంద్వ ప్రమాణాలు అనుసరిస్తోందని విమర్శించింది. ప్రైవేటు టెలికం కంపెనీలు 5జి సేవలను అందిస్తుండగా, ప్రభుత్వ రంగ సంస్థ బిఎస్ఎన్ఎల్‌కు 4జి సేవలను అమలు చేయడంలో కూడా నిరవధికంగా జాప్యం జరుగుతోందని వివరించింది. విఆర్ఎస్‌ను మరోసారి తీసుకువస్తే యువతకు ఉపాధి అవకాశాలు మృగ్యమవుతాయని పేర్కొంది. ఇక వీరందరూ ప్రైవేటు సంస్థల దయా దాక్షిణ్యాలపై ఆధారపడాలని యూనియన్ పేర్కొంది. 2020లో మొదటిసారిగా విఆర్ఎస్ అమలు చేయడంతో దాదాపు 80వేల మంది ఉద్యోగులు ఈ అవకాశాన్ని ఎంచుకున్నారు. ప్రైవేటు సంస్థలతో సమానంగా నాణ్యత గల సేవలు అందించడానికి వీల్లేకుండా బిఎస్ఎన్ఎల్ అనేక అడ్డంకులను ఎదుర్కొంటోందని ప్రభుత్వ రంగ సంస్థలపై పార్లమెంటరీ కమిటీ పేర్కొన్న విషయాన్ని గుర్తు చేసింది. గతేడాది డిసెంబరులో ఈ కమిటీ పార్లమెంట్‌కు దీనిపై నివేదిక అందజేసింది. ల్యాండ్‌లైన్ కనెక్షన్ల వల్లే బిఎస్ఎన్ఎల్‌కు ప్రధాన ఆదాయం లభిస్తోంది. మొదటి విఆర్ఎస్ వల్ల ఈ సేవలు బాగా దెబ్బతిన్నాయని పేర్కొంది. ఇంకో కీలకమైన ఆదాయ వనరైన బ్రాడ్‌బ్యాండ్ కనెక్షన్లను ఔట్‌సోర్సింగ్‌కు ఇచ్చారని పార్లమెంటరీ కమిటీ నివేదిక వివరించింది.

మణిపూర్‌లో భద్రతా పరిస్థితులపై గవర్నర్ సమీక్ష

- బంద్‌ను పొడిగించిన గిరిజన కమిటీ

గువహతి : మణిపూర్‌లో భద్రతా పరిస్థితులను గవర్నర్ అజయ్ కుమార్ భల్లా శనివారం సమీక్షించారు. ఆయన గవర్నర్‌గా ప్రమాణం చేసి 24గంటలు కూడా గడవక ముందే కుకీల ఆధిపత్యం వుండే కంగ్‌పోక్పి జిల్లాలో పోలీసులకు, స్థానికులకు మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘటనలో జిల్లా ఎస్‌పి ప్రభాకర్ సహా పలువురు గాయపడ్డారు. వ్యూహాత్మక కుకీ గ్రామం నుండి కేంద్ర బలగాలను తరలించాలని డిమాండ్ చేయడానికి నిరసనగా స్థానికులు తలపెట్టిన ఆందోళన హింసాత్మకంగా మారింది. 2023 మే 3 నుండి కుకీ జో, మెయితి వర్గాల ప్రజల మధ్య ఘర్షణలు జరుగుతున్నాయి. పోలీసులు, ఆర్మీ, పారా మిలటరీ బలగాల సీనియర్ అధికారులతో రాజ్‌భవన్‌లో సమావేశమైన భల్లా శాంతి భద్రతల పరిస్థితులను, చేసిన భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. మణిపూర్, మయన్మార్ సరిహద్దుపై, దేశంలోని మిగిలిన ప్రాంతాలతో ఇంఫాల్ లోయను అనుసంధానించే హైవేలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ప్రజల భద్రత, రక్షణలకు ప్రాధాన్యత ఇవ్వాలని గవర్నర్ డిజిపిని ఆదేశించారు. ఈ విషయంలో పాలనా యంత్రాంగానికి సహకరించాల్సిందిగా సైన్యాన్ని, పారా మిలటరీ బలగాలను కోరారు. అంతకుముందు కుకీజో ఏరియాల్లో బంద్ జరిగింది. గిరిజనుల ఐక్యతా కమిటీ (సిఒటియు) శుక్రవారం మరో 24గంటల పాటు బంద్‌ను పొడిగించింది. గిరిజనుల హక్కులను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కాల రాస్తున్నాయని విమర్శిస్తూ నిరసనగా ఈ బంద్‌కు పిలుపునిచ్చారు. కేంద్ర బలగాలను అన్యాయంగా, గిరిజన ప్రాంతాల్లో కొనసాగించడం వల్ల తమ హక్కులు దెబ్బ తింటున్నాయని కమిటీ విమర్శించింది.

అమిత్ షా రాజీనామా చేయాల్సిందే

- జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పేరిట కాంగ్రెస్ ప్రచారం

న్యూఢిల్లీ : భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అవమానించినందుకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని ఒత్తిడి తీసుకురావడానికై 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' నినాదాన్ని ప్రారంభించినట్లు కాంగ్రెస్ ప్రకటించింది. ఈ ప్రచారం కింద పార్టీ నేతలు ప్రతి జిల్లాలోనూ 'చౌపల్స్' (గ్రామసభలు) నిర్వహిస్తారని, అంబేద్కర్‌ను బిజెపి, ఆర్ఎస్ఎస్‌లు ఎలా అవమానిస్తున్నాయో వివరిస్తారని, దశాబ్దాలుగా వారు రాజ్యాంగాన్ని అవమానిస్తున్నారని ప్రచారం చేస్తారని కాంగ్రెస్ నేత పవన్ ఖెరా తెలిపారు. శుక్రవారం ఈ ప్రచారాన్ని ప్రారంభించారు. జనవరి 26వరకు కొనసాగుతుంది. ఆ రోజున అంబేద్కర్ జన్మస్థలమైన మధ్యప్రదేశ్‌లో మహౌ వద్ద బ్రహ్మాండమైన ర్యాలీ జరుగుతోంది. రాజ్యాంగం, రిపబ్లిక్ 75ఏళ్ల ఉత్సవాలను పురస్కరించుకుని వీటిని చేపట్టినట్లు ఖెరా తెలిపారు. ఈ ఏడాది జనవరి 26 నుండి వచ్చే ఏడాది జనవరి 26వరకు సంవిధాన్ బచావో రాష్ట్రీయ పాదయాత్ర నిర్వహించనున్నట్లు కూడా ప్రకటించారు. అంబేద్కర్ వారసత్వాన్ని, ఆయన విలువలను పరిరక్షించమే లక్ష్యమని చెప్పారు. సమైక్యత, సామాజిక న్యాయం లక్ష్యంగా గ్రామాలు, పట్టణాలు కలుపుతూ ఈ యాత్ర సాగుతుంది. గాంధీ, అంబేద్కర్, నెహ్రూ వంటి జాతీయ నేతలను అవమానించడాన్ని సర్వసాధారణం చేసి చూపించడానికి బిజెపి ప్రయత్నిస్తోందని కాంగ్రెస్ విమర్శించింది.

మయన్మార్‌లో 5,864మంది ఖైదీల విడుదల

నెపిడా : మయన్మార్ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని క్షమాభిక్ష కింద 5,864 మంది ఖైదీలను మయన్మార్ సైనిక ప్రభుత్వం విడుదల చేయనుంది. వీరిలో 180మంది విదేశీయులు వున్నారు. ఈ మేరకు ప్రభుత్వ మీడియా శనివారం తెలిపింది. 2021 తొలినాళ్ల నుండి మయన్మార్ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఎన్నికైన పౌర ప్రభుత్వాన్ని గద్దె దించిన మిలటరీ ప్రజాస్వామ్య అనుకూల ఆందోళనలను హింసాత్మకంగా అణచివేసింది. దీంతో దేశవ్యాప్తంగా సాయుధ తిరుగుబాటు తలెత్తింది. ఈ ఏడాది ఎన్నికలు నిర్వహిస్తామని సైనిక నియంత ప్రకటించాడు. అదంతా బూటకమని ప్రతిపక్ష గ్రూపులు పేర్కొన్నాయి. దేశ మాజీ నేత ఆంగ్‌సాన్ సూకీతో సహా పలువురు నేతలు దేశంలో జైలు శిక్షను అనుభవిస్తున్నారు.

బంగ్లాదేశ్ ఎన్నికల్లో అవకతవకలపై దర్యాప్తు

ఢాకా : అవామీ లీగ్ పాలనలో జరిగిన మూడు వివాదాస్పద ఎన్నికలతో సహా గత ఎన్నికల్లో జరిగిన అవకతవకలు. లొసుగులు, లోపాలపై దర్యాప్తు జరపాలని బంగ్లాదేశ్ ఎన్నికల కమిషన్ నిర్ణయించింది. ఎన్నికల వ్యవస్థ క్షీణించడం వెనుక గల కారణాలను పరిశీలించి సవివరమైన నివేదికను అందజేయాల్సిందిగా 10 మంది ప్రాంతీయ ఎన్నికల అధికారులకు ప్రధాన ఎన్నికల కమిషనర్ నాసిర్ ఉద్దీన్ ఆదేశాలు జారీ చేశారు. 2014, 2018, 2024 జాతీయ ఎన్నికలు దేశ చరిత్రలోనే అత్యంత వివాదాస్పదంగా నిలిచాయని, ఎన్నికల సంస్కరణలు తీసుకురావాలని, ప్రజలకు విశ్వాసాన్ని పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని పౌర సమాజం, మీడియా ప్రతినిధులు, ప్రముఖులు గతంలో డిమాండ్ చేశారు. స్వేచ్ఛా, పారదర్శక ఎన్నికల ప్రక్రియ జరగడం అన్నింటికంటే ముఖ్యమని ఆ దిశగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం వుందని తెలిపారు.

ఎఐకెఎస్ నేత జిసి బయ్యారెడ్డి మృతి

- సిద్ధ రామయ్యతో సహా పలువురు నివాళి



ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఎఐకెఎస్ కేంద్ర కమిటీ సభ్యుడు, కర్ణాటక ప్రాంత రైతు సంఘం (కెపిఆర్ఎస్) రాష్ట్ర అధ్యక్షులు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జిసి బయ్యారెడ్డి (64) మృతిచెందారు. శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో ఆయన మరణించారు. సిపిఎం రాష్ట్ర కార్యాలయంలో ఆయన భౌతిక కాయానికి కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధ రామయ్య, రాష్ట్ర పౌర సరఫరాలశాఖ మంత్రి కెహెచ్ మునియప్ప, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి గోపాలగౌడ, హైకోర్టు మాజీ న్యాయమూర్తి నాగమోహన్‌దాస్, సిపిఎం రాజ్యసభ ఎంపి, డివైఎఫ్ఐ ఆలిండియా అధ్యక్షులు ఎఎ రహీం, కాంగ్రెస్ ఎమ్మెల్యే బిఆర్ పాటిల్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సుందరేష్, ఎఐకెఎస్ ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్, ఎఐఎడబ్ల్యుయు ప్రధాన కార్యదర్శి బి వెంకట్, సిపిఎం కర్ణాటక రాష్ట్ర కార్యదర్శి కె ప్రకాష్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, ఇతర పార్టీల నేతలు, ప్రజా సంఘాల నేతలు, కార్యకర్తలు నివాళులర్పించారు. ఆదివారం ఉదయం పది గంటలకు ఆయన స్వగ్రామం చిక్కబళ్లాపూర్ జిల్లా చింతామణి మండలంలోని గడిగివరహల్లి గ్రామంలో అంత్యక్రియలు జరగనున్నాయి. సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు పాల్గొంటారు.

చిక్కబళ్లాపూర్ జిల్లా చింతామణి మండలంలోని గడిగివరహల్లి గ్రామంలో స్వాతంత్ర్య సమరయోధుడు చౌడప్ప, బయ్యమ్మ దంపతులకు 1960 నవంబర్ 10న జన్మించిన బయ్యారెడ్డి తన తొలినాళ్ల నుంచే పోరాట స్ఫూర్తిని ప్రదర్శించారు. 1980లో చింతామణి ప్రభుత్వ కళాశాలలో ఆయన స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ)లో చేరి ప్రముఖ నాయకుడిగా ఎదిగారు. పోలీసుల క్రూరత్వానికి వ్యతిరేకంగా చారిత్రాత్మక నవలగుండ్-నరగుంద రైతుల ఆందోళనతో సహా అనేక ఉద్యమాల్లో ఆయన కీలక పాత్ర పోషించారు. విద్యార్థి ఉద్యమం తరువాత చిక్కబళ్లాపూర్ జిల్లాలో రైతుల పోరాటాలపై దృష్టి సారించారు. 2000లో గుల్బర్గాలో జరిగిన కెపిఆర్ఎస్ 12వ రాష్ట్ర మహాసభలో ఆయన రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 2017లో హుబ్లీలో జరిగిన 16వ రాష్ట్ర మహాసభలో కెపిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. తన చివరి శ్వాస వరకు, ఆయన అంచెలంచెలమైన అంకితభావంతో మార్క్సిస్ట్ సూత్రాలను కొనసాగిస్తూ రైతుల కోసం పనిచేశారు.

రైతుల సమస్యలపై అనేక పోరాటాలకు ఆయన నాయకత్వం వహించారు. దుర్మార్గమైన వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా చలో ఢిల్లీ ఉద్యమం సందర్భంగా రైతులను ఏకం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. సంయుక్త పోరాట ఫోరమ్‌ను ఏర్పాటులోను, వివిధ రైతు సంఘాలను ఒకే వేదికపైకి తీసుకురావడంలోను ఆయన కీలక పాత్ర పోషించారు.

అనుభవజ్ఞుడైన, దూరదృష్టి గల రైతు నాయకుడిని కోల్పోవడం రాష్ట్ర ఐక్య రైతు ఉద్యమానికి, వామపక్ష పోరాటాలకు తీరని లోటని ఎఐకెఎస్ పేర్కొంది. ఆయన అకాల మరణం పట్ల ఎఐకెఎస్ తీవ్ర విచారం వ్యక్తం చేసింది.

అమెరికా ప్రతినిధుల సభ సభ్యులుగా

ఆరుగురు ఇండియన్ అమెరికన్స్ ప్రమాణం



వాషింగ్టన్ : అమెరికన్ కాంగ్రెస్‌లో ప్రతినిధుల సభ సభ్యులుగా ఆరుగురు భారతీయ అమెరికన్లు శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. అమెరికాలో మైనారిటీలుగా వుండే భారతీయులు ప్రతినిధుల సభకు ఇంత పెద్ద సంఖ్యలో ఎన్నిక కావడం ఇదే తొలిసారి. 12 ఏళ్ల క్రితం ఇండో అమెరికన్ల నుంచి తానొక్కడినే ప్రతినిధుల సభకు ఎన్నికయ్యానని, ఇప్పుడు ఓ అరడజను మంది ఎన్నిక కావడం విశేషమే మరి అన్నారు డాక్టర్ అమి బెరా. బెరా వరుసగా ఏడవ సారి కాలిఫోర్నియా కాంగ్రెస్ డిస్ట్రిక్ట్ నుండి సభ్యుడిగా గెలుపొందారు. వీరిలో కృష్ణమూర్తి, ప్రమీలా జయపాల్, ఖన్నా వీరు ముగ్గురు ఐదవ సారి సభ్యులుగా ఎన్నికయ్యారు. వీరిలో వాషింగ్టన్ రాష్ట్ర ఏడవ కాంగ్రెస్ డిస్ట్రిక్ట్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రమీలా జయపాల్ ఏకైక ఇండియన్ అమెరికన్ మహిళ కావడం విశేషం.

యూన్ అరెస్టుకు సహకరించేలా ఆదేశించండి

- తాత్కాలిక అధ్యక్షునికి దక్షిణ కొరియా దర్యాప్తు అధికారుల మొర

సియోల్: అభిశంసనకు గురైన దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ అరెస్టు వారెంటును పాటించేలా అధ్యక్షుడి భద్రతా సిబ్బందిని ఆదేశించాలని ఆ దేశ దర్యాప్తు అధికారులు తాత్కాలిక అధ్యక్షుణ్ణి మరోసారి కోరారు. శుక్రవారం యూన్‌ను అరెస్టు చేయకుండా మిలిటరీ బలగాలతో బాటు భద్రతా సిబ్బంది అడ్డుకోవడంతో దాదాపు 6 గంటలపాటు యూన్ కాంపౌండ్‌లో ప్రతిష్టంభన నెలకొంది. గత నెలలో ఆయన విధించిన మార్షల్ లా (సైనిక పాలన)కు పెద్దయెత్తున ప్రతిఘటన రావడం, పార్లమెంటు ఆమోదం కూడా లేకపోవడంతో యూన్ దానిని వెనక్కి తీసుకున్నారు. ఈ కేసును దర్యాప్తు చేస్తున్న అవినీతి నిరోధక శాఖ ఉన్నతాధికారి శనివారం మాట్లాడుతూ తాత్కాలిక వారెంట్ పాటించేలా తనతో సహకరరించాలని అధ్యక్షుని భద్రతా సిబ్బందిని ఆదేశించాలని తాత్కాలిక అధ్యక్షుడు, ఆర్థిక మంత్రి చోయి శాంగ్ మాక్‌కు మరోసారి కోరామన్నారు.

ఐక్య పోరుకు సిద్ధం కండి

(మొదటి పేజీ తరువాయి)

పంజాబ్, హర్యానా, రాజస్థాన్ నుంచి రైతులు భారీగా మహా పంచాయత్‌లకు తరలివచ్చారు.

వ్యవసాయ మార్కెటింగ్ విధానాన్ని అంగీకరించబోం

రైతుల మధ్య ఐక్యత పెరగాలని ఎస్‌కెఎం నేతలు స్పష్టం చేశారు. కార్పొరేట్లకు అనుకూలంగా మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నేషనల్ పాలసీ ఫ్రేమ్‌వర్క్ ఆన్ అగ్రికల్చరల్ మార్కెటింగ్ (ఎన్‌పిఎఫ్ఎఎం) అంగీకరించబోమని, పది రోజుల్లోగా కేంద్ర వ్యవసాయ మంత్రికి లేఖ రాయాలని నిర్ణయించారు. 24 పంటలకు హర్యానా ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర మోసమని రైతు నేతలు విమర్శించారు. తోహానాలో జరిగిన మహా పంచాయత్‌లో రాకేష్ తికాయత్, జోగిందర్ సింగ్ ఉగ్రహన్, దర్శన్‌పాల్, పి.కృష్ణప్రసాద్, రమీందర్ పాటియాలా, ఇంద్రజిత్ సింగ్, బాబా గుర్దీప్ సింగ్, సుఖ్‌దేవ్ జమ్ము, రావుల వెంకయ్య, జగ్మతి సాంగ్వాన్ తదితరులు మాట్లాడారు. ఈ నెల 24న ఢిల్లీలో జరగనున్న ఎస్‌కెఎం జనరల్ బాడీ సమావేశంలో భవిష్యత్ ఆందోళనలను ప్రకటిస్తామన్నారు.

కనీస మద్దతు ధర సాధించకుండా దీక్ష విరమించేది లేదు : జగ్జిత్ సింగ్ దల్లేవాల్

ఖనౌరిలో జరిగిన కిసాన్ మహా పంచాయత్‌కు 40 రోజులుగా దీక్షలో ఉన్న రైతు నేత జగ్జీత్ సింగ్ దల్లేవాల్ స్ట్రెచర్‌పై చేరుకున్నారు. రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కనీస మద్దతు ధర సాధించకుండా దీక్ష విరమించేది లేదని ప్రకటించారు.

"ఆపదలో కొట్టుమిట్టాడుతున్న లక్షలాది మంది రైతుల జీవితాలతో పోల్చితే, నా ప్రాణం ముఖ్యం కాదు. ఇప్పటికే ఏడు లక్షల మంది రైతులు వ్యవసాయ రంగంలోని దుస్థితి కారణంగా ఆత్మహత్యలు చేసుకున్నారు. "ఏడు లక్షల మంది ఆత్మహత్య చేసుకుంటే, ప్రభుత్వ లెక్కలు మాత్రం నాలుగు లక్షలనే చెబుతున్నాయి" అని విమర్శించారు. ప్రభుత్వం ఎంతగా అణచివేత చర్యలను ప్రయోగించినా, తాము గెలుస్తామని స్పష్టం చేశారు. పోలీసులు తనను అరెస్టు చేసేందుకు చాలా సార్లు ప్రయత్నించారని చెప్పారు. పంజాబ్, హర్యానా నుండి వందలాది మంది రైతుల ఆందోళన వద్దకు చేరుకుని మద్దతుగా తమ ఆందోళనలో చేరారని తెలిపారు.

రైతుల డిమాండ్లు

రైతులు పండించిన పంటలకు ఎంఎస్‌పికి చట్టబద్ధ హామీతో పాటు, భూసేకరణ చట్టం-2013ని పునరుద్ధరించడం, వ్యవసాయ రుణాల మాఫీ, రైతులకు, రైతు కూలీలకు పింఛన్, స్మార్ట్ మీటర్ల రద్దు, రైతులపై అక్రమంగా బనాయించిన కేసులను ఉపసంహరించుకోవడం వంటి డిమాండ్ల సాధన కోసం రైతులు ఆందోళన చేస్తున్నారు. భారతీయ కిసాన్ యూనియన్ ఏక్తా (ఉగ్రహన్)కు చెందిన ముగ్గురు మహిళా రైతులు పంజాబ్‌లోని భటిండా జిల్లా కోతా గురు గ్రామం నుండి తోహానాలోని కిసాన్ మహా పంచాయతీకి వెళు తుండగా రోడ్డు ప్రమాదంలో మరణించగా, మరో 35 మంది గాయపడ్డారు. మృతుల్లో జస్వీర్ కౌర్, సర్బ్జిత్ కౌర్, బల్వీర్ కౌర్ ఉన్నారు. వీరికి మహా పంచాయిత్ సంతాపం తెలిపింది. బాధిత కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం, ఒక ప్రభుత్వ ఉద్యోగాన్ని అందించాలని పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

ఈ ప్రతిష్టంభనకు ముగింపు పలకడానికి ఆందోళన చేస్తున్న రైతులతో కేంద్రం ప్రభుత్వం చర్చలు జరపాలన్నారు. శనివారం జరిగిన ప్రి బడ్జెట్ సమావేశంలో భాగంగా రాష్ట్రాల వ్యవసాయ శాఖ మంత్రులను ఉద్దేశించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కేంద్ర మంత్రి చౌహాన్ మాట్లాడారు.

విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకుంటాం

- మారిటైం గేట్‌వేగా ఆంధ్రప్రదేశ్
- నేవీ ఆపరేషనల్ డెమోలో ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో



'ఇది సందర్భం కాకపోయినా చెబుతున్నాను. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకుంటాం. 8న దేశ ప్రధాని నరేంద్ర మోడీ... విశాఖలో రైల్వే జోన్‌కు పునాది రాయి వేస్తున్నారు. మెట్రో రైల్‌ను త్వరలో ప్రారంభిస్తాం. గోదావరి నీళ్లు ఈ ఏడాది అనకాపల్లి జిల్లాకు, 2026లో విశాఖకు రప్పిస్తాను' అని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విశాఖలో ప్రకటించారు. శనివారం విశాఖ ఆర్‌కె బీచ్‌లో జరిగిన నేవీ ఆపరేషనల్ డెమోకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ తన మనసును మైమరపించేలా విన్యాసాలు జరిగాయని కితాబిచ్చారు. ప్రధాని మోడీ విశాఖకు 8న వచ్చి ఎన్‌టిపిసి-ఎపి జెన్‌కో మొదటి ప్రాజెక్టు కింద గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టును ప్రారంభిస్తారన్నారు. దేశానికి అతి ముఖ్యమైన నేవల్ హెడ్‌క్వార్టర్‌గా విశాఖపట్నం తయారవ్వడం సంతోషంగా ఉందని తెలిపారు. దేశ సముద్ర సరిహద్దును రక్షించడానికి 1947లో విశాఖలో నేవల్ బేస్ ఏర్పాటై 1983లో నౌకాదళంగా మారిందని వివరించారు. నావికాదళ ధైర్యం, కఠోర దీక్షకు ఈ విన్యాసాలు నిలువుటద్దమన్నారు. ఒడిశాలో విన్యాసాలు గత నెలలో జరిగినా విశాఖలో జరగాలని నావికాదళ కమాండర్ పట్టుపట్టడంతో ఇక్కడ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 1971 భారత్, పాకిస్తాన్ యుద్ధంలో తూర్పు నౌకాదళం ఎంతో ధైర్య సాహసాలను ప్రదర్శించిందన్నారు. డిఫెన్స్ రంగంలో మన దేశ నేవీని చూసి ఇతర దేశాలు భయపడుతున్నాయని పేర్కొన్నారు.

రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి నేవీ ముందుకు రావాలి

దేశానికి రక్షణతోపాటు విపత్తుల సమయంలో కూడా నావికాదళం అద్భుతంగా పనిచేసిందని చంద్రబాబు కితాబిచ్చారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కూడా నేవీ ముందుకు రావాలని కోరారు. సముద్ర ఆర్థిక కార్యకలాపాల విస్తరణలో నేవీ వెనుకబడి ఉందన్నారు. దేశ రక్షణ ఎంత అవసరమో ఆర్థికంగా ఎదగడం అంతే అవసరమని, ఆర్థిక కార్యకలాపాలను రక్షించేలా తూర్పు నౌకాదళం ఇంకా సమర్థతలను పెంచుకోవాలని చంద్రబాబు సలహా ఇచ్చారు.

నాలెడ్జ్ సిటీగా విశాఖపట్నం

విశాఖను నాలెడ్జ్ సిటీగా తయారు చేసేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చంద్రబాబు తెలిపారు. విశాఖను మేటైన నగరంగా మార్చుతానన్నారు. నేవీ రిక్రూట్‌మెంట్ ఎక్కడ జరిగినా విశాఖ నుంచే ఎక్కువమంది ఎంపికవుతున్నారని తెలిపారు. విశాఖను ఫైనాన్స్, టెక్నాలజీ, ఫార్మా, మెడికల్, మానుఫ్యాక్చరింగ్ హబ్‌గా మార్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఎఐ, డ్రోన్, డీప్ టెక్నాలజీని విస్తరించుకోడానికి నావికాదళం కృషి చేయాలని సూచించారు.

లోయలో పడిన సైనిక వాహనం

- ముగ్గురు జవాన్లు మృతి
- ఇద్దరికి తీవ్ర గాయాలు

న్యూఢిల్లీ : జమ్ముకాశ్మీర్‌లో ఒక సైనిక వాహనం లోయలో పడిపోవడంతో ముగ్గురు జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఉత్తర కాశ్మీర్‌లోని బందిపోర జిల్లా ఎస్‌కె పయెన్‌కు సమీపంలో శనివారం మధ్యాహ్నం 2:30 గంటలకు ఈ ప్రమాదం జరిగిందని ఆర్మీ అధికార ప్రతినిధి మీడియాకు వెల్లడించారు. ప్రతికూల వాతావరణం, క్షీణించిన దృశ్యమానత కారణంగా ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. స్థానిక కాశ్మీరీల సహాయంతో గాయపడిన సైనికులను చికిత్స కోసం ఆసుపత్రులకు తరలించినట్లు చెప్పారు. ప్రమాద విషయం తెలిసిన వెంటనే స్పందించి, సహాయం అందించిన పౌరులకు కృతజ్ఞతలు తెలిపారు. మరణించిన ముగ్గురు ఆర్మీ వైట్‌నైట్ కార్ప్స్ సిబ్బంది అని, వారి మృతికి సంతాపం తెలియజేస్తున్నామని చెప్పారు. ఈ కుటుంబాలకు ఆర్మీ తోడుగా ఉంటుందన్నారు.

గత నెలలోనూ భారీ ప్రమాదం

గతనెల 24న కూడా జమ్ముకాశ్మీర్‌లో ఇలాంటి ప్రమాదం జరిగింది. పూంచ్ జిల్లాలో ఒక ఆర్మీ వాహనం 300 అడుగుల లోతైన లోయలో పడిపోవడంతో ఐదుగురు సైనికులు మరణించారు. మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. నవంబర్ 4న రాజౌరి జిల్లాలో వాహనం అదుపుతప్పి లోయలో పడిన ఘటనలో ఆర్మీ సిబ్బంది ఒకరు మరణించారు.

'పెరిగిన' నీటి బిల్లు మాఫీ

- కేజ్రీవాల్ మరో హామీ



న్యూఢిల్లీ : ఆమ్ ఆద్మీ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తే 'పెరిగిన' నీటి బిల్లు మాఫీ చేస్తామని ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ హామీ ఇచ్చారు. త్వరలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో వరుసగా ఆయన పలు హామీలను ఇస్తున్నారు. ఆప్ ప్రధాన కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 'ఢిల్లీ జల్ బోర్డు వేలు, లక్షల రూపాయల బిల్లులు పంపడంతో ప్రజలు ఇబ్బందిపడుతున్నారని చెప్పారు. తాను జైలుకు వెళ్లిన దగ్గర నుంచి భారీగా పెరిగిన బిల్లు రావడం ప్రారంభమైందని, ప్రజలు ఈ బిల్లులు చెల్లించవద్దని విజ్ఞప్తి చేశారు. 'ఢిల్లీ ఎన్నికల తరువాత, ఆప్ మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ 'పెరిగిన' బిల్లు మాఫీ చేస్తాం' అని కేజ్రీవాల్ తెలిపారు. ప్రస్తుతం ఆప్ ప్రభుత్వం నెలకు 20 వేల లీటర్ల వరకూ నీటిని ఉచితంగా అందజేస్తుందని, దీనివలన 12 లక్షలకు పైగా కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని వివరించారు.

29 మందితో బిజెపి తొలి జాబితా

ఢిల్లీ ఎన్నికల కోసం బిజెపి 29 మంది అభ్యర్థులతో శనివారం తొలిజాబితాను విడుదల చేసింది. కేజ్రీవాల్ పోటీ చేస్తున్న న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మని బిజెపి బరిలోకి దింపింది. సిఎం అతిషి పోటీ చేస్తున్న కల్కజీ స్థానం నుంచి రమేష్ బిందూరిని కమలం పార్టీ పోటీలోకి దింపింది. రోహిణి నుంచి విజేందర్ గుప్తా, జనక్‌పురి నుంచి అశిష్ సూద్, బిజ్వాసన్ నుంచి కైలాష్ గెహ్లాట్‌ను అభ్యర్థులుగా ప్రకటించింది. ఆప్‌కు రాజీనామా చేసి బిజెపిలో చేరిన మాజీ మంత్రి కైలాశ్ గెహ్లాట్‌కు తొలి జాబితాలో చోటు దక్కడం విశేషం. జాబితాలో నలుగురు మాజీ ఎంపిలకు, ఎనిమిది మంది మాజీ ఎమ్మెల్యేలకు, నలుగురు సిట్టింగ్ ఎమ్మెల్యేలకు చోటు దక్కింది.

ఆ కథనం వాస్తవం కాదు

- ఎపి ఇపిడిసిఎల్ ఎస్ఇ శ్యాంబాబు

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

'అదానికి విద్యుత్ శాఖ భవన్!' శీర్షికన ప్రజాశక్తి దినపత్రికలో శనివారం (04.01.2025) ప్రచురితమైన కథనాన్ని ఎపి ఇపిడిసిఎల్ విశాఖపట్నం సర్కిల్ ఎస్ఇ జి.శ్యాంబాబు ఒక ప్రకటనలో ఖండించారు. విశాఖ నగర నడిబొడ్డునగల ఎపి ఇపిడిసిఎల్ విశాఖపట్నం సర్కిల్ కార్యాలయాన్ని అదాని స్మార్ట్ మీటర్ల వ్యాపారానికి కట్టబెట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్న కథనంలో వాస్తవం లేదని పేర్కొన్నారు. ఎపి ఇపిడిసిఎల్ ఉద్యోగుల శిక్షణ కోసం సాగర్ నగర్‌లో నిర్మితమవుతున్న ట్రైనింగ్ సెంటర్ మరికొద్ది నెలల్లో అందుబాటులోకి రానుందని, అందులోనే ఉద్యోగులకు శిక్షణా కార్యక్రమాలు కూడా త్వరలో ప్రారంభమవుతాయని తెలిపారు. అదానికి భవనాలను అప్పగించేందుకు ఫైళ్లు కదులుతున్నాయనేది పూర్తి అవాస్తవమని తెలిపారు.

ఢిల్లీని వదలని మంచు

- జీరో స్థాయికి దృశ్యమాన్యత
- 300కు పైగా విమానాలు ఆలస్యం

న్యూఢిల్లీ : దేశరాజధాని ప్రాంతం, న్యూఢిల్లీని దట్టమైన మంచు వదలడం లేదు. దాదాపు రోజంతా కురుస్తున్న మంచు కారణంగా దృశ్యమాన్యత జీరో స్థాయికి దిగజారింది. శనివారం తెల్లవారు జాము నుంచి మధ్యాహ్నం వరకూ ఇదే పరిస్థితి. ఈ సీజన్‌లో రికార్డు స్థాయిలో తొమ్మిది గంటల పాటు జీరో స్థాయి దృశ్యమాన్యత పరిస్థితులు నెలకొన్నాయి. పొగ మంచు, దృశ్యమాన్యత సరిగ్గా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా రవాణా రంగానికి అడ్డంగా మారింది. ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో దాదాపు 300 విమానాలు ఆలస్యమయ్యాయి. 41 విమానాలను రద్దు చేశారు. మరో 19 విమానాలను దారి మళ్లించారు. ఢిల్లీతో పాటు పంజాబ్, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, బీహార్, జార్ఖండ్, త్రిపుర, అస్సాం, మేఘాలయ, మిజోరంల్లో కూడా తీవ్రమైన పొగమంచు పరిస్థితులు నెలకొన్నాయి. చండీగఢ్, శ్రీనగర్, గౌహతి, పాట్నాల్లోని విమానాశ్రయాల్లో కూడా ల్యాండింగ్, టెకాఫ్‌లకు అంతరాయం కలిగింది.

सत्यमेव जयते
Government of India

1000 కి.మీ.లు

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఇండియన్ మెట్రో నెట్‌వర్క్ 1000 కిలోమీటర్ల చారిత్రాత్మక మైలురాయిని సాధించింది.

ఢిల్లీ ప్రజలకు కొత్త మెట్రో ప్రాజెక్టులు మరియు నమో భారత్ బహుమతిని అందించిన ప్రధాని మోదీ

2002లో వాజ్‌పేయి ఢిల్లీలో ఆధునిక మెట్రోకు శ్రీకారం చుట్టడంతో ప్రారంభమైన ప్రయాణం మోదీ జీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా 1000 కిలోమీటర్ల మైలురాయిని చేరుకుంది.

మేము ఇప్పుడు ప్రపంచంలోని 3వ అతిపెద్ద మెట్రో నెట్‌వర్క్‌ని కలిగి ఉన్నాము

కిలోమీటర్లు జోడించబడ్డాయి

3X పెరుగుదల

ఇప్పుడు 1000 కి.మీ.లు

248 కి.మీ.లు 2014లో

కవర్‌చేయబడిన రాష్ట్రాలు

ఇప్పుడు 11 రాష్ట్రాలు-23 నగరాలు

5 రాష్ట్రాలు-5 నగరాలు 2014లో

రోజువారీ ప్రయాణీకులు ప్రయాణిస్తున్నారు

పైగా 2.5X పెరుగుదల

ఇప్పుడు 1 కోటి +

28 లక్షలు 2014లో

ప్రతిరోజూ మెట్రో రైళ్ల ద్వారా మొత్తం దూరం

3X

ఇప్పుడు 2.75 లక్షల కి.మీ.లు

86,000 కి.మీ.లు 2014లో

cbc 44101/13/0011/2425

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68